


# వుదయం





ఖమ్మం | 20-01-2026 మంగళవారం | సంపుటి : 13 | సంచిక : 112 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily


Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on


### కాళేశ్వరంపై ఫిబ్రవరి 20 లోపున నివేదికకు

## హైకోర్టు ఆదేశం

**విచారణ వచ్చేనెల 25 కు వాయిదా**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు



చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై విచారణను హైకోర్టు ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసువద్దని ప్రభుత్వానికి సూచించింది. అదే నెల 20 లోపు లిఖితపూర్వక సబ్మిషన్ చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు సోమవారం విచారించింది. కేసీఆర్, హరీశ్‌రావు తరపున

మిగతా 2లో




## పెంగ్విన్లకు పెనుముప్పు?

**బ్లాక్ అండ్ వైట్ నీటిపక్షులకు చేటు కాలం దాపురించే ప్రమాదం**

చూపులకు అందంగా, నలుపు తెలుపుల సమ్మిళిత వర్ణాలతో బొద్దుగా, ముద్దుగా కనిపించే ఎగురలేని అమాయక పెంగ్విన్ జల పక్షుల సంఖ్య రోజు రోజుకు తరుగుతూ అంతరించే అంచున ఉన్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించడం ఒక జీవవైవిధ్య విఘాత హెచ్చరికగా భావించాలి. అన్ని రకాల జీవ జాతుల మనుగడతోనే మానవాళి పర్యావరణ హిత ఉజ్వల భవిత ఆధారపడి ఉందని మనకు తెలుసు. పెంగ్విన్ అనబడే నీటిలో నివసించే పక్షులు అధికంగా దక్షిణ అర్ధగోళం(సదరన్ హెమిస్పియర్) లో సహజంగా కన్పిస్తాయి. పెంగ్విన్‌లలో దాదాపు 20 రకాల జాతులు ఉన్నాయి. వీటిలో అతి పెద్ద రకాలను 'ఎంపెరర్ పెంగ్విన్'లుగా, అతి చిన్న జాతి పెంగ్విన్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తీరప్రాంతాల్లో కనిపిస్తాయి. వీటి సహజ నలుపు తెలుపు వర్ణాలు సముద్ర జలాల్లో వీటిని వేటాడే జీవుల నుంచి కనిపించకుండా (క్యామోఫ్లాజ్) ఉండడానికి దోహదపడతాయి.

*పెంగ్విన్ పక్షుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందా !*

పక్షుల వర్గంలో ఉన్న పెంగ్విన్‌లు ఎగురలేనప్పటికీ అద్భుతంగా ఏకధాటిగా 60 మైళ్ల వరకు తమ రెక్కల సహాయంతో ఈదడం, 530 మీటర్ల లోతు వరకు డైవింగ్ చేయగలవు. వేగంగా ఈదగల 'జెండా పెంగ్విన్'లు గంటకు 35 కిమీ దూరం ప్రయాణం చేయగలవు. పెంగ్విన్ పక్షి జాతులను



కాపాడుకోవడానికి సామాన్య జనాల్లో అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 20 జనవరిన "పెంగ్విన్ అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. మానవ కదలికలు లేని ప్రదేశాల్లో స్వేచ్ఛగా జీవించగల పెంగ్విన్ పక్షుల మనుగడ కాలక్రమంలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. పర్యావరణ కాలుష్యం, భూతాపం, ప్రతికూల వాతావరణ మార్పులు, అతిగా చేపలు పట్టడం, అవి నివసించే ప్రాంతాల్లో మానవ కదలికలు పెరగడం, మానవ అనవసర కదలికలతో పెంగ్విన్ పక్షుల ఉనికి ప్రమాదంలో పడుతున్నది. పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించడానికి పెంగ్విన్ పక్షుల విచిత్ర ప్రవర్తనలు గమనించడం జరుగుతుంది.

బిఎంఆర్

### స్పీకర్ నుంచి వివరణ కోరిన

## సుప్రీం ధర్మాసనం



**ఆ ఏడుగురు ఎమ్మెల్యేలు ఫిరాయించారా లేదా?**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం అధికార పార్టీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ పది మంది ఎమ్మెల్యేలను కాపాడుకోవడం హస్తానికి సవాలుగా మారింది. ఓ వైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ చేపట్టిన న్యాయపోరాటాన్ని ముమ్మరం చేయగా.. ఇటు బీజేపీ సైతం ఈ విషయంలో పట్టువదలకుండా పోరాటం చేస్తున్నది. బీఆర్ఎస్ నేతల ఫిర్యాదుతో సదరు ఎమ్మెల్యేలపై ఇది వరకే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ కు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన స్పీకర్ ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చారు.

## దావోస్‌లో సీఎం

- రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా నాలుగు రోజుల టూర్
- ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశాల్లో హాజరు
- తెలంగాణ పెవిలియన్ వేదికగా పదికి పైగా ఎంఎన్ సీ ప్రతినిధులతో భేటీ
- అదే వేదికపై రాష్ట్ర 'నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30' ఆవిష్కరణ
- ప్రముఖ కంపెనీల సీఈఓలు, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడిదారులతో చర్చలు
- ఫార్మా, బయోటెక్, మెడికల్ డివైసెస్, రీసెర్చ్ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆకర్శణ



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రానికి భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్ కు వెళ్లింది. సోమవారం నుంచి ఈ నెల 23 వరకు దావోస్‌లో పర్యటించనున్న ఈ ప్రతినిధి బృందం 'ఏ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' అనే థీమ్‌తో అక్కడ జరుగుతోన్న సదస్సులో పాల్గొననుంది. ఇందులో తెలంగాణకు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సమావేశాలు నిర్వహించనున్నారు. తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మౌలిక సదుపాయాలు, నూతన విధానాలను అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, మల్టీనేషనల్ కంపెనీల అధినేతలు, గ్లోబల్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో ఆయన భేటీలు జరపనున్నారు. తెలంగాణ పెవిలియన్ వేదికగా గూగుల్, సేల్స్‌ఫోర్స్, యూనిలీవర్, హనీవెల్, ఎల్‌ఓరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపి వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి ప్రముఖ సంస్థల అధినేతలతో సీఎం విడివిడిగా భేటీ అవుతారు.

మిగతా 2లో

## కలుద్దాం.. గెలుద్దాం

**కాంగ్రెస్ ఆపరేషన్ మున్సిపల్ ముమ్మరం, హస్తాన్ని భయపెడుతున్న అంతర్గత విభేదాలు**

- 'పుర' పీఠాలు దక్కాల్సిందే
- మంత్రులకు సీఎం కీలక బాధ్యతలు
- మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌ల నియామకం
- పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బాధ్యతలు
- స్థానిక నేతల సమన్వయంపై అధిష్టానం దృష్టి

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** త్వరలోనే జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు పన్నద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీలతో పాటు పురపీఠాలన్నీ కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకువెళ్లతున్నది. ఇప్పటికే ఆపరేషన్ మున్సినల్ పేరిట మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లతో పాటు పార్టీ క్యాడర్ ను రంగంలో దింపిన అధికార పార్టీ... తాజాగా లోక్ సభ నియోజకవర్గాల వారీగా ఇన్ ఛార్జీలను నియమించింది. మంత్రులకు ఆ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ నెల 18న మేడారం వేదికగా జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులకు ఎన్నికల వ్యూహకర్తలుగా నియమించారు. రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గెలుపే లక్ష్యంగా వారికి దిశానిర్దేశం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో ప్రచారం వరకు వీరు పర్యవేక్షించనున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మల్కాజ్‌గిరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్లకు శ్రీధర్‌బాబులను ఇన్‌చార్జ్‌లుగా ప్రకటించారు. కరీంనగర్ బాధ్యతలను తుమ్మల నాగేశ్వరరావుకు, వరంగల్‌ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఖమ్మం బాధ్యతలను కొండా సురేఖకు అప్పగించారు. ఈ భారీ కసరత్తుతో




మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటి, పట్టణ ప్రాంతాల్లో పట్టు సాధించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. కాగా మరో మూడు రోజుల్లో ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

**నేతల విభేదాలకు చెక్**

రాష్ట్రంలో పలు చోట్ల కీలక తల మధ్య నెలకొన్న విభేదాలు 'పుర' ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడకుండా అధికార పార్టీ చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నేతల మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, వారి ముఖ్య అనుచరులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు సైతం పార్టీలో చేరారు. దీంతో అప్పటి వరకు పార్టీలో ఉన్న, ఏళ్ల నుంచి పార్టీనే నమ్ము కున్న క్యాడర్... తమకు పార్టీలో సరైన ఆదరణ లభించడం లేదనే అసంతృప్తితో ఉంది. ఈ సమస్యలు ఎన్నికల ఫలితాలపై పడకుండా జాగ్రత్త పడుతున్న అధికార పార్టీ... ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సయోధ్య బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే రంగంలో దిగిన ఆయా నేతలు క్షేత్రస్థాయిలో కీలక నేతల మధ్య నెలకొన్న విభేదాలపై ఫోకస్ చేశారు. వారిని తమ వద్దకు పిలిపించుకుంటూ పార్టీ విధానం, భవిష్యత్తులో కల్పించే అవకాశాల గురించి వివరిస్తున్నారు.

## ఊరికొక నర్సింగ్ విద్యార్థి ఉండాలి

**విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నాం**
**విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలి**
**మంత్రి దామోదర రాజనర్సింహ**



**వుదయం, నాగర్ కర్నూల్ :** చదువే అందరి తలరాత మారుస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఆయా రంగాల్లో సేవలందించాలన్నారు.

మిగతా 2లో



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**త్వరలోనే రైస్ మిల్లుల మంజూరు ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**వుదయం, నల్గొండ :** మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసి తీరుతామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తున్నామన్న మంత్రి ప్రభుత్వమే స్థలం, రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు. ఆడపిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దన్నారు. ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు

మిగతా 2లో

## పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయండి

**రెండేళ్లలో తెలంగాణకు ఏం తెచ్చారో చెప్పండి**

**సీఎం దావోస్ పర్యటనపై కవిత ట్వీట్**



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ప్రజా సంక్షేమం, అభివృద్ధిని విస్మరిస్తూ... విదేశీ పర్యటనకే మొగ్గు చూపుతోన్న సీఎం రేవంత్ రెడ్డి గడిచిన రెండేళ్లలో తెలంగాణకు తెచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సీఎం చేపడుతోన్న దావోస్ పర్యటన 'ఎక్కే విమానం – దిగే విమానం' అన్నట్లుగా ఉందని విమర్శించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ప్రచారం తప్ప రెండేళ్లలో తెలంగాణకు మీరు తెచ్చిందేమిటి అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.

మిగతా 2లో

### లక్షా 90 వేల ఎకరాల

## అదనపు ఆయకట్టు

**ఖమ్మం జిల్లాలో కల్పనకు ప్రణాళికలు**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**వుదయం, చింతకాని / ఖమ్మం బ్యూరో :** ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్

మిగతా 2లో



**బిజెపి అధ్యక్షుడుగా**

## నితిన్ నబీన్ సిన్హా

**ఏకగ్రీవ ఎన్నిక**

**ఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్‌ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

## చూపులేని పల్లెలు — చదువుకోలేని పిల్లలు

**కరెంటు లేక తెలుగు రాష్ట్రాల్లో అడవి పూల కష్టాలు**

✍ మోహన

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సౌకర్యం లేని పల్లెల సంఖ్య ఆధికారిక డేటా ప్రకారం 2018 ఏప్రిల్ 28 నాటికి రాష్ట్రంలోని అన్ని సెన్సస్ పల్లెలు విద్యుదీకరణ అయ్యాయి. అంటే, ప్రధాన పల్లెల్లో 100% విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉంది అని ప్రభుత్వ లెక్కల అంచనా. అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రాంతాల్లోని చిన్న హమ్లెట్లు లేదా గుడెంలు ( tribal habitations) ఇంకా పూర్తిగా విద్యుదీకరణ కాలేదు. 2025 రిపోర్టులు, వార్తల ప్రకారం, ఇలాంటి హమ్లెట్లు సుమారు 80 నుండి 112 వరకు ఉన్నట్లు తెలుస్తోంది ( Pderu ITDA రిపోర్ట్ 2022-23, ఎనర్జీ డిపార్ట్‌మెంట్ 2024-25 ప్లాన్ ప్రకారం రిపోర్ట్ 2022-23). ఎఎస్ఆర్ జిల్లాలో మాత్రమే 6,700కి పైగా గృహాలు ఇంకా చీకట్లలోనే ఉన్నాయి .. ఈ సమస్య పై ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలో కొన్ని మారుమూర పల్లెల నుండి తెలంగాణలోని, ఆసిఫాబాద్ జిల్లా తీర్యాని మండలములోని కుర్సిగూడ, బురద మడుగు, పూసిగోమ్ము, గొయన నాయకపు గూడా, ఖమ్మం జిల్లా లోని వుటావాగు, కొత్త మేడిపల్లి, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కొమరం భీమ్ నగర్,



ములకలపల్లి మండలము కొర్రాజుల గుట్ట, సోయం గంగులు నగర్ లో ఇప్పటికీ విద్యుత్ వెలుగులు లేవు. ఈ పల్లెలన్నీ అటవీ ప్రాంతంలో గుట్ట ల మధ్య ఉంటాయి. రహదార సౌకర్యం లేకపోవడం ఒక కారణం అయితే అటవీ చట్టం మరోకారణం. ఈ సమస్యలను అలాగే వదిలేకుండా ఖమ్మం జిల్లా వైరాలో పోలీసు శాఖలో ఎస్.ఐగా పనిచేస్తున్న పుష్పాల రామారావు తనదైన పరిష్కారం కనుగొన్నారు. దాదాపు 30 ఆదివాసీ తండాలు, గూడేల్లలో వందల కుటుంబాలకు సోలారు లైట్లు సమకూర్చారు. చీకటి పల్లెల్లో కాంతి రేఖలు రావడంతో చిన్నారులు ఆ వెలుగులో హోం వర్క్ చేసుకుంటున్నారు. తల్లులు వంటలు వండుకుంటున్నారు. రైతులు అవసరం ఉన్నపుడు సోలారు లైట్లతో పొలాలకు వెళ్తున్నారు. ' ఆదివాసీ గూడేల్లో విద్యుత్ లేక పడుతున్న కష్టాలను చూశాను. చిన్న పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. రైతులు పాము కాట్లకు గురవుతున్నారు. దీనికి పరిష్కారంగా నా జీతం నుండి కొంత కేటాయించి, కొన్ని సంస్థల సహాయంతో లైట్లు సమకూర్చాం. మరి కొన్నిగ్రామాలను గుర్తించే పనిలో ఉన్నాం. వారికి విడతల వారీగా సోలారు లైట్లు అందచేస్తాం.' అన్నారు రామారావు. కోవిడ్ సమయంలో కూడా ఆదివాసీలకు సాయం అందించ దానికి కృషి చేశారు రామారావు.

**'చిరుత పులి, ఏనుగుల మధ్య చీకట్లో బతుకుతున్నాం'**

అసలు కరెంట్ తీగ ఎలా ఉంటుందో కూడా తెలియని గ్రామం మాధవరం కుయ్యవంక (తవణం పల్లి మండలం,చిత్తూరు జిల్లా).

మిగతా 2లో

# లక్షా 90 వేల ఎకరాల అదనపు ఆయకట్టు

**మొదటి పేజీ తరువాయి..**



దురిశెట్టి, సీపీ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు రూ.3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొదుమూరు – వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.

కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు.

నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ నుంచి వివరణ కోరిన సుప్రీం ధర్మాసనం

**మొదటి పేజీ తరువాయి..**



స్పీకర్ తీరును తప్పుబట్టిన బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విషయంలో స్పీకర్ కోర్టు ఆదేశాలను ధిక్కరించారని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో ఏడుగురికి ఇటీవల స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని ఆయన సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ అంశంలో సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. ఏలేటి దాఖలు చేసిన పిటీషన్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌తో జతచేస్తూ తదుపరి విచారణ వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

రూ.11.38 కోట్ల వడ్డీ లేని రుణాలు చెక్కులను పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం, రెండొందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామన్నారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూడి రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై నివేదికకు హైకోర్టు ఆదేశం

**మొదటి పేజీ తరువాయి..**



సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సి. ఆర్యమ సుందరం వాదనలు వినిపించారు. ఈ పిటిషన్లపై ఇప్పటికే ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేయగా ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లయ్ దాఖలు చేశారు. అయితే పిటిషనర్ల రిప్లయ్‌పై ప్రభుత్వం తరపున లిఖితపూర్వక సబ్మిషన్లు దాఖలు చేసేందుకు సమయం కావాలని అడ్వకేట్ జనరల్ హైకోర్టును కోరారు. దీంతో హైకోర్టు ఈ విచారణను వాయిదా వేసింది.

# పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

సీఎం దావోస్ పర్యటనపై సోమవారం ఆమె ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 2024లో రూ.40,232 కోట్లు, 2025లో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్‌లో వచ్చినట్టు సీఎంతో పాటు ప్రభుత్వ పెద్దలందరూ ప్రచారం చేసుకున్నారన్నారు. మొన్నటికి మొన్న రూ. కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు ఊదరగొట్టారని చెప్పారు. దావోస్ సమ్మిట్‌లు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో చేసుకున్న ఎంవోయూలలో ఎన్ని పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదీలావుంటే తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం సోమవారం స్విట్జర్లాండ్ లోని దావోస్ పర్యటనకు వెళ్లింది. ఈనెల 23 వరకు జరగబోయే వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)-2026 సదస్సులో సీఎం బృందం పాల్గొననున్న విషయం తెలిసిందే.

# చదువుకోలేని పిల్లలు

**మొదటి పేజీ తరువాయి..**



చుట్టూ అడవి, మధ్యలో చిన్న పూరిళ్లలో యానాది గిరిజన తెగకు చెందిన 25 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అందరికీ రేషన్, ఆధార్ ,ఓటర్ కార్డులున్నాయి. కానీ విద్యుత్ లేదు. కిరోసిన్ గుడ్డిదీపాలతో రాత్రులు గడుపుతున్నారు. పిల్లలను బడికి పంపాలన్నా, రేషన్ సరుకులు,కిరోసిన్ తెచ్చుకోవాలన్నా 3కిలో మీటర్ల దూరంలోని మాధవరం వెళ్లాలి. "కరెంట్ బల్బ్ ఎలా ఉంటుందో ఇప్పటికీ మాకు తెలియదు. పిల్లలు హోం వర్క్ చేయడానికి వెలుగు లేదు. కనీసం బడికి వెళ్లాలన్నా రహదారి సరిగా లేక, ఆటో కూడా రావడం లేదు. దీనివల్ల ఇరవై మంది పిల్లలు డ్రాపౌట్స్‌గా మిగిలిపోయారు'' అంటారు గ్రామస్థులు. ఇక్కడి ప్రజలు పశువులు,గొర్రెలను మేపుకొంటు, చిన్న కమతాల్లో కూరగాయలు పండిస్తున్నారు. గొర్రెల పై దాడి చేయడానికి తరచూ అడవి జంతువులు వీరి ఇళ్ల మధ్యకు రావడంతో అదొక జీవన్మరణ సమస్యగా మారింది. టెన్త్ వరకు చదివిన గంగులమ్మ ఈ గ్రామంలో చదువుకున్న ఏకైక వ్యక్తి. పొలం పనులు చేసుకుంటూ సాయంత్రం పిల్లలకు చదువు చెబుతుంది.

"కరెంట్ కోసం ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. తరచూ నక్కలు, ఏనుగులు మా గూడెం వైపు వస్తుంటాయి. సమీపంలో ఉన్న తుమ్మపాలెం అడవిలో చిరుత పులి సంచరిస్తుంది. వీటి నుండి కాపాడుకోవడానికి కట్టెలతో రాత్రుళ్లు మంటలు వేసుకొని కొందరు వంతుల వారీగా కాపలా కాయాల్సి వస్తోంది. సెల్ ఫోన్ ఛార్జింగ్‌కి కొండ దిగి 3 కిలో మీటర్లు దూరం పోవాలి. మాకు కనీసం వీధి లైట్లు వేసినా బాగుండేది.'' అని మాతో దీనంగా చెప్పింది గంగులమ్మ.

## ఈ సమస్యకు ప్రధాన కారణాలు

- అడవుల మధ్య కొండల్లో,లోయల్లో ఉన్న హమ్లెట్లకు విద్యుత్ లైన్లు విస్తరించడం కష్టం. రోడ్లు లేకపోవడం వల్ల పనులు ఆలస్యమవుతాయి. కొన్ని ఆవాసాలు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉంటాయి కాబట్టి అక్కడ విద్యుత్ ఇవ్వడానికి ఫారెస్ట్ అధికారులు సుముఖంగా ఉండరు అని పుష్పాల రామారావు చెప్పారు.
- గుట్టల మీద విసిరేసినట్టు అక్కడక్కడా చాలా చిన్న గుడెంలలో 10-20 గృహాలు మాత్రమే ఉంటాయి, కాబట్టి విస్తరణ ఖర్చు ఎక్కువగా ఉంటుందని కొందరు విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.
- ఉదాహరణకు, బురుగా (Buruga), చిన్న కోనెల (Chinna Konela) హమ్లెట్లు అల్లూరి సీతారామరాజు (Alluri Sitharama Raju – ASR ) జిల్లాలో ఉన్నాయి. ఇవి అనంతగిరి మండలం, రొంపల్లి (Rompalle) పంచాయతీ పరిధిలోని దూరపు గిరిజన హమ్లెట్లు. ఈ ప్రాంతం గిరిజనులు ముఖ్యంగా కొండ దొర తెగలు నివసించే పర్వత ప్రాంతం. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల తర్వాత ఇక్కడ విద్యుత్ సౌకర్యం ఇటీవలే (2025 ఫిబ్రవరి నాటికి) అందింది.
- పరిపాలన, ఆర్థిక సమస్యలు: ప్రభుత్వ పథకాలు (DDUGJY, SAUBHAGYA, RDSS) ప్రధాన పల్లెలపై దృష్టి పెట్టాయి, చిన్న హమ్లెట్లకు ఆలస్యం. గ్రిడ్ సరఫరా లేకపోవడం, డాక్యుమెంట్ల సమస్యలు కూడా కారణాలు. ప్రస్తుతం PM-JANMAN, RDSS వంటి పథకాల ద్వారా ఈ హమ్లెట్లకు ఆఫ్-గ్రిడ్ సోలార్, గ్రిడ్ విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయని అని అధికారులు అంటున్నారు కానీ ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేక పోతున్నారు.

## మా చుట్టూ, అడవి జంతువులు..

"కరెంట్ లేక పోవడం వల్ల చీకటి పడితే బయటకు రాలేం, పొలాలకు వెళ్లలేం.చుట్టూ కొండలు మధ్యలో మా గ్రామం. అడవి జంతువులు మా చుట్టూ తిరుగుతుంటాయి. వీటి నుంచి కాపాడుకోవడానికి మాకు కనీసం సోలారు లైట్లయినా కావాలి మూడేళ్ల క్రితం ఇంటికో సోలారు లైట్‌ను రామకృష్ణమిషన్ వారు పంచారు. కానీ అవికూడా రిపేర్లు వచ్చి మూలన పడ్డాయి. '' అంటారు గత్తుం గ్రామస్థులు. ఇక్కడ ఒక అంగన్ వాడీ కేంద్రం ఉంది కానీ దానికీ కరెంట్ లేదు. ఇరవై మంది చిన్నారులు, కొందరు గర్భిణీ స్త్రీలు రోజూ ఇక్కడికి వస్తారు.

సుమారు ఏడు వందల మంది ఈ మూడు గ్రామాల్లో జీవిస్తున్నారు. అక్కడక్కడా కొన్ని విద్యుత్ పోల్స్ వేశారు. ఒక్క వీధి లైట్ కూడాలేదు. ఒక్కో పోల్ మధ్య దూరం 300 నుండి 400 మీటర్లు వరకు ఉంటుంది. దాని వల్ల గాలులకు తెగి పడుతుంటాయి. కొన్ని చోట్ల గ్రామస్థులే అనధికారికంగా పోల్స్ వేసుకోవడం మా దృష్టికి వచ్చింది.

### తూరుపు కనుమల్లో చీకటి పల్లెలు..

విశాఖ ఏజన్సీలో విసిరేసినట్టున్న గ్రామాలు గత్తుం, జంగం పుట్టు, గున్నమామిడి.ఇవన్నీ పాడేరు ఐటీడీఏ గ్రామాలు. అరకు వ్యాలీ నుండి పాడేరు వెళ్లే దారిలో ఈ గ్రామాలుంటాయి. 'గత్తుం' వరకు మాత్రమే రహదారి ఉంది.మిగిలిన గ్రామాలకు కాలిబాటలో అటవీ మార్గంలో 4 కిలో మీటర్లు నడిచి వెళ్లాలి. ఇక్కడి జనం కిరోసిన్ గుడ్డి దీపాల్లో బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారు. గున్నమామిడిలో విద్యుత్ లేదు. మిగతా గ్రామాలకు కరెంట్ పోల్స్ వేసినా వారానికో సారి విద్యుత్ వస్తే గొప్ప అంటారు ప్రజలు. ఈ కొండ ప్రాంతంలో గాలులు విపరీతంగా వీయడం వల్ల కరెంట్ తీగెలు తెగి పడుతుంటాయి. లైన్ మేన్ కోసం కబురు చేయాలన్నా సెల్ ఫోన్ ఛార్జింగ్ ఉండదు. సిగ్నల్స్ పనిచేయవు.

### చీకట్లో 172 గ్రామాలు..

"విజయ నగరం, విశాఖ,శ్రీకాకుళం జిల్లాల్లో రెండేళ్ల క్రితం విద్యుత్ లేని 172 గ్రామాలను గుర్తించి సోలారు లైట్లు ఇచ్చాం. కానీ అవి తాత్కాలికమే,వారికి విద్యుత్ సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తే గ్రామాలు మెరుగవుతాయి. ఆ గ్రామాలకు ఇప్పటికైనా కరెంట్ వచ్చిందో లేదో తెలుసుకోవడానికి త్వరలో క్షేత్ర పర్యటన చేయబోతున్నాం.'' అని రామకృష్ణా మిషన్ ఆశ్రమ కార్యదర్శి ఆత్మవిదానంద అన్నారు.

### తర తరాలుగా చీకటి..

"విద్యుత్ లేక పోవడం వల్ల ఈ గ్రామం అభివృద్ధి చెందడం లేదు.పిల్లల చదువుకు దూరమవుతున్నారు. దోమల వల్ల వ్యాధులకు లోనవుతున్నారు. మాధవరం పంచాయితీకి కరెంట్ ఉన్నప్పటికీ దానిలో భాగమైన ఈ కుగ్రామానికి కరెంట్ లైన్ ఇవ్వడం లేదు. అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల అటవీ శాఖ అనుమతి కావాలని విద్యుత్ శాఖ అంటోంది. తరతరాలుగా వీరు చీకట్లోనే మగ్గుతున్నారు. వారు సాగు చేసుకోవడానికి మా సంస్థ తరపున పండ్ల మొక్కలు,కూరగాయల విత్తనాలు ఇచ్చాం. దాంతో జీవనోపాధిని పొందుతున్నారు. '' అంటున్నారు వీరి తరపున విద్యుత్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ కృషి చేస్తున్న మాస్ ఎన్జీఓ సంస్థ డైరెక్టర్ సునంద.

### విద్యుత్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాం..

"కొన్ని గ్రామాలకు విద్యుత్ లేని మాట నిజమే. అవి కొండల మీద ఉండటం వల్ల వైర్లు వెళ్లవు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్‌లు ఉన్నా కరెంట్ లేక పోవడానికి కారణం తరచూ విద్యుత్‌తీగలు చోరీకి గురవుతుంటాయి. గ్రామస్తులు పోలీసు కంప్లైంట్ ఇస్తేనే మేం ఆ సమస్యను పరిష్కరిస్తాం. కానీ గ్రామస్తులు ముందుకు రారు. ఈ ప్రాంతమంతా ఒరిస్సా సరిహద్దుల్లో ఉండటం వల్ల అక్కడి నుండి వలస వచ్చిన కొన్ని కుటుంబాలు చిన్న ఆవాసాలుగా ఏర్పడతాయి. వారు స్థిరంగా ఉండక తరచూ మారుతుంటారు. అలాంటి వారికి విద్యుత్ ఇవ్వడం కష్టం. అయినప్పటికీ ప్రతీ ఇంటికీ విద్యుత్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాం. పోల్స్ వేయడానికి వీలు కాని చోట సోలార్ విద్యుత్ ఇస్తున్నాం.' అని పాడేరు ఏజెన్సీ విద్యుత్ శాఖ ఉద్యోగి ఒకరు చెప్పారు.

# పెట్టుబడుల గమ్యం ఏపీ

**మొదటి పేజీ తరువాయి..**

ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమైయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచలను అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు.

# దావోస్‌లో సీఎం

**మొదటి పేజీ తరువాయి..**



పలు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో పెట్టుబడులపై ప్రధానంగా చర్చలు జరుపుతారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ను, రాష్ట్రం లో వివిధ రంగాల అభివృద్ధి కి ఉన్న అనుకూలతలను దావోస్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ పర్యటన ద్వారా తెలంగాణను ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – 2025లో వచ్చిన దాదాపు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు, గత దావోస్ పర్యటనల్లో కుదిరిన ఒప్పందాల పురోగతిపై ఇప్పటికే సమీక్ష నిర్వహించిన సీఎం... పెండింగ్ సమస్యలను పరిష్కరించి, పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత పర్యటనలో అమలు కాని ఒప్పందాలు, సమస్య పరిష్కారంపై చర్చలు జరపనున్నారు. కాగా ఈసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమికండక్టర్లు, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఐటీ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈసారి దావోస్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన '"నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026–30''ను ఆవిష్కరించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఈ కొత్త విధానాన్ని ప్రకటించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది.. కాగా ఇప్పటికే 2024లో తొలిసారిగా దావోస్ కు వెళ్లిన సీఎం రేవంత్ బృందం అప్పటి పర్యటనలో కంపెనీలతో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులతో కూడిన ఒప్పందాలు కుదుర్చుకున్నది. గతేడాది జనవరిలో జరిగిన మరో సదస్సులోనూ పాల్గొన్న రాష్ట్ర బృందం.. రూ.1.78,950 కోట్ల పెట్టుబడులు సాధించింది. సీఎం బృందంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు జయేష్ రంజన్ , సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఉన్నారు.

# పెంగ్విన్లకు పెనుముప్పు?

**మొదటి పేజీ తరువాయి..**

పెంగ్విన్ అవగాహన దినం కార్యక్రమాలు : పెంగ్విన్ అవగాహన దినం-2025 వేదికగా పెంగ్విన్ పక్షుల గూర్చి వివరాలను తెలుసుకోవడం, వాటికి సంబంధించిన వీడియోలను చూడడం, విద్యాలయాల్లో ఈ అరుదైన, అందమైన పక్షుల గూర్చి పోటీలు నిర్వహించడం, సమీప జంతు ప్రదర్శనశాలలకు వెళ్లి పెంగ్విన్ పక్షులను చూసి అబ్బురపడడం, వాతావరణ ప్రతికూల మార్పుల దుష్ప్రభావాలను వివరించడంతో కొనసాగాలి. దశాబ్దాలుగా మానవ తప్పిదాలతో పెంగ్విన్‌ల సంఖ్య గణనీయంగా పడిపోతున్నది. ఈ విపరీత ప్రవర్తనలు ఇలాగే కొనసాగితే పెంగ్విన్‌లను ప్రత్యక్షంగా చూడడం మరిచి వీడియోలు, ఫోటోల్లో మాత్రమే చూసి తృప్తిపడే రోజులు రావద్దని, జీవ వైవిధ్య వ్యవస్థలను కాపాడడమే సురక్షిత మానవ మనుగడకు పునాది అని తెలుసుకుందాం, సౌందర్యరాశి అయిన పెంగ్విన్ పక్షులను అక్కున చేర్చుకుందాం.

# సీఎంపై చర్యలు తీసుకోండి

## రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ దాసోజు డీజీపీకి ఫిర్యాదు

## ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారని మండిపాటు



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్.. శాంతిభద్రతల విభాగం అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. త్వరలోనే రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నెల 18న.. ఖమ్మంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య గొడవలు పెట్టేలా ఉన్నాయన్నారు. ఒకవేళ అది జరిగితే దానికి కారణం రేవంత్ రెడ్డే అన్నారు. బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలని దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు అభిమానులకు రేవంత్ పిలుపునిచ్చారన్నారు. ఖమ్మంలో ఎన్టీఆర్‌కు అశేషమైన అభిమాన గణం ఉందని, అలాగే చంద్రబాబు నాయుడుకి అనేకమంది సహచరులు, అనుచరులు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారని చెప్పారు. తెలంగాణ గడ్డపై తెలుగుదేశం పార్టీ ఉనికి లేకుండా చేయాలని గతంలో బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నించిందని.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని గొయ్యి తీసి పాతిపెట్టినప్పుడే దివంగత ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించినట్లు సీఎం టీడీపీ అభిమానులకు పిలుపు ఇవ్వడం బాధ్యతరాహిత్యమన్నారు.

# ఊరికొక నర్సింగ్ విద్యార్థి ఉండాలి

**మొదటి పేజీ తరువాయి..**



నర్సింగ్ సిబ్బందికి జపాన్ లాంటి దేశంలో మంచి ఆదరణ ఉందనీ.. ప్రతి ఊరికో నర్స్ విద్యనభ్యసించిన వారు ఊరికి ఒకరు కచ్చితంగా ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన మంత్రి.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని చెప్పారు. విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి సామాజిక–ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా విద్యా ప్రమాణాలు పెంపొందుతోందన్నారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, ఆధునిక పరికరాలు, వైద్య సిబ్బంది నియామకంతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 109 ట్రామా కేంద్రాలు, వృద్ధుల కోసం 37 ప్రణామ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, రూ.200 కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు కట్టకు ఎండబెట్ల వద్ద రూ.10 కోట్ల నిధులతో మంజూరైన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు రూ.9 కోట్లతో శంకుస్థాపన చేశారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, రూ.10 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ, రూ.3.14 కోట్లతో కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1.05 కోట్లతో పట్టణంలో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులకు ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. జీవిత లక్ష్యాలు, ఆశయాలపై ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఐఏఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, ఆర్మీ, నేవీ వంటి రంగాల్లో రాణించాలనే లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్రమశిక్షణ, నిరంతర శ్రమతో విజయం సాధ్యమని మంత్రి వారికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## నీటి కష్టాలు తీర్చిన వార్డ్ మెంబర్



వుదయం ప్రతినిధి : నాగర్ ...ల్లా ఉరుకొండ మండలం ... పేట గ్రామంలో కొన్ని ...మిషన్ భగీరథ వాటర్ రాక ఐదో అవార్డు ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. గమనించి 5వ వార్డు మెంబర్ షబ్బీర్ తన వార్డు ప్రజలందరికీ నీటిని వాటర్ ట్యాంక్ ద్వారా అందించడం జరిగింది. వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## వైద్య శిబిరం విజయవంతం



...దయం ప్రతినిధి : మండల ... బర్కత్ పల్లి గ్రామం లో ... ఉచిత పాడిపశువుల గర్భ ... చికిత్స శిబిరం నిర్వహిం...ర్ కర్నూల్ జిల్లా పశుసం... మరియు పశుగణాభివృద్ధి ...బూబ్ నగర్ సంయుక్తం ...చిన వైద్య శిబిరాన్ని గ్రామ ...మతి మల్లికేడి నవ్య రాజు ...చారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశమొళ్ళ నర్సింహా . పశు వైద్యులు డా.శ్యామ్ సుందర్ డా డి రాజేష్ మరియు పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి జెవిఒ నర్సింహా.వి.ఎ గోపాలమిత్రులు బాలయ్య సాయిబాబు విజెంధర్ మైత్రి మరియు కె తిర్పతయ్య గ్రామ మిల్కు సెంటర్ అధ్యక్షులు గోపాలమిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి పాడి రైతులు తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు

## ...తన కార్యవర్గానికి అభినందన



...దయం ప్రతినిధి: మండల ... బైరాపూర్ గ్రామ నవ ...బేద్కర్ సంఘం, నూతన ...ర్చుకున్నారు ఈ సందర్భంగా ...ర్యవర్గం సోమవారం హై...లోని ఎమ్మెల్యే నివాసంలో ...సి రెడ్డి నారాయణ రెడ్డి ని...ర్వకంగా కలసి శాలువ తో ... సంఘం యొక్క నూతన కమిటీ సింబల్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తలారి నరసింహ, ఉపాధ్యక్షులు కృష్ణ, సత్యం, సురేష్, కార్యదర్శి సైదులు, కోశాధికారి రాములు, సహాయ కార్యదర్శులు విష్ణు, వెంకటేష్, సైదులు నిర్వహణ కార్యదర్శులు సైదులు, మల్లేష్,మహేష్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ...న్నం రుక్మాంగద రెడ్డి కన్నుమూత

### ...ు ప్రజా ప్రతినిధులు ఘన నివాళులు

...దయం ప్రతినిధి: ప్రముఖ ...త, విమర్శకులు, ఉపన్యాస...ంత అధ్యాపకుడు యెన్నం ... రెడ్డి ఆరోగ్యంతో సోమవారం ...రు. వెల్దండ మండల కేం... దిన రుక్మాంగద రెడ్డి మృతి ...యోజకవర్గంలో సాహితీ ...చివేసింది. రుక్మాంగద రెడ్డి ...లో అవార్డులు పొందారు. ... తెలంగాణ ప్రభుత్వం ద్వారా ...ర్తి పురస్కారాన్ని అందుకు... ఒక్కడు శ్రీశ్రీ. రుక్మాంగద ..., శివతత్వం, ఉరుములు ...వివేకానందీయం తదితర పుస్త...కరచించారు. దశాబ్ద కాలం ...మోలలో పురాణ కాలక్షేపం ...లను నిర్వహించారు. మృత ...ష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి ...కి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ...రెడ్డి, మాజీ ఎమెమ్మెల్యే గుర్కా ...దవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ...రి లు సందర్శించి నివాళు... రుక్మాంగద రెడ్డి వ మృతి ...కానికి, కల్వకుర్తి ప్రాంతానికి ... వారు పేర్కొన్నారు. ఆయన




సేవలను పలువురు నాయకులు. కవులు, కళాకారులు కొనియాడారు. ఆయన కుమారులు యొన్నం పురుషోత్తం రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రజా ప్రతినిదులు. నాయకులు యెన్నం భూపతి రెడ్డి, విజితా రెడ్డి, బచ్చు రామకృష్ణ, పాపిశెట్టి రాము, సంజీవ్ కుమార్, శేఖర్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, సదానందం గౌడ్, జంగయ్య, పుట్ట రాంరెడ్డి, నాగులు, విజేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి, శశిపాల్ రెడ్డి, హరికాంత్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీను, దామోదర్ రెడ్డి, పలువురు కవులు, కళాకారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధికి

# ఊతమిస్తున్న డ్రోన్లు

### ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభోత్సవంలో సీ-డాక్ హైదరాబాద్ నిపుణుడు ప్రణయ్



**సంగారెడ్డి , రుద్రారం :** మన దేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధిలో డ్రోన్ల ప్రాముఖ్యత పెరుగుతోందని, రక్షణ రంగంతో పాటు వ్యవసాయం, బట్వాడా (డెలివరీ), ఆరోగ్య సంరక్షణ, సర్వేలలో కూడా అవి కీలక భూమిక పోషిస్తున్నాయని సీడాక్ హైదరాబాదు ప్రాజెక్టు లీడర్ ఎం. ప్రణయ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'అటానమస్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ & డ్రోన్ టెక్నాలజీస్'పై నిర్వహిస్తున్న ఐదు రోజుల (19 నుంచి 23వ తేదీ వరకు) బూట్ క్యాంపు ప్రారంభోత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు.

మానవ రహిత ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ (యూఏఎస్) లేదా డ్రోన్, అనుబంధ సాంకేతికతలలో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో MeitY's స్వాయాన్ కార్యక్రమంలో భాగంగా ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా, అభివృద్ధి చెందుతున్న యూఏవీ సాంకేతికతలపై దృష్టి సారించిన సీడాక్ హైదరాబాదు, ఒక విస్తృతమైన ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమాన్ని గీతంలో ఏర్పాటు చేసిందన్నారు.

ఈ ఐదు రోజుల కార్యక్రమ లక్ష్యాలు, డ్రోన్ల వర్గీకరణ, అందులోని భాగాలు, చేయదగిన, చేయకూడని పనులు, వాడే విధానాలు, వినియోగించే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డ్రోన్ టెక్నాలజీ యొక్క ఔచిత్యాన్ని విద్యార్థులకు ప్రణయ్ వివరించారు. స్వాయాన్ జాతీయ డ్రోన్ కార్యక్రమం, దాని కీలక ప్రయోజనాలు, కార్యకలాపాలు, అభ్యాస విధానం, శిక్షణ కార్యక్రమ వివరాలు, ఆశిస్తున్న ఫలితాలను ప్రణయ్ వివరించారు. ఆయనకు సీడాక్ ప్రాజెక్టు ఇంజనీరు టీ.ఏ.అశ్విన్, ప్రాజెక్టు అసోసియేట్ సి.మనీజలకు సహకరించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో డ్రోన్ సాంకేతికత, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనలు, డ్రోన్ డైనమిక్స్, సెన్సార్లు, విడిభాగాలు, నియంత్రణ, ఆచరణాత్మక వినియోగం, భద్రత, ప్రతిఘటనలు, డ్రోన్ అసెంబ్లింగ్, ఫ్లయింగ్, డ్రోన్ సిమ్యులేషన్ సాధనాల యొక్క ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తారు.ఈ శిక్షణ ముగిసే సమయానికి, విద్యార్థులు డ్రోన్లపై ప్రధాన భావనాత్మక అవగాహన, ఆచరణాత్మక సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమలో వినియోగం, నియంత్రణలపై లోతైన అవగాహన, ఇతరులతో పరిచయాలు, మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు తోడ్పడడంతో పాటు ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు దారితీసేలా ప్రేరేపిస్తున్నారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి వక్తలను స్వాగతించగా, నిర్వాహకురాలు డాక్టర్ డి. అనిత వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. సహనిర్వాహకుడు డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ ఈ క్యాంపును సమన్వయం చేస్తున్నారు.

## గణతంత్ర వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



**కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల , వుదయం ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గద్వాల పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పీ శంకర్ నాయక్, ఆర్డీవో అలివేలు, కలెక్టరేట్ ఏ ఓ భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలపాలి

### తహశీల్దార్ మల్లయ్య వినతి పత్రం



**అందోల్, వుదయం ప్రతినిధి:** మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని సోమవారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో స్థానిక తహశీల్దార్ మల్లయ్య వినతి పత్రం ద్వారా ఉద్యోగులు డిమాండ్ చేశారు. సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు పేర్కొన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా మెదక్ జిల్లాను వెంటనే చార్మినార్ జోన్‌లో కలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు టీ జి ఆర్ యస్ ఏ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ కే.మహేష్ కుమార్ ,టీ జి ఆర్ యస్ ఏ మెదక్ జిల్లా ట్రీసూరేర్ వరలక్ష్మి విభూతి రికార్డ్ అసిస్టెంట్ , జూనియర్ అసిస్టెంట్ ,తహశీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం సర్పంచులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్
- ఎమ్మెల్యేలు విజయుడు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**అలంపూర్ జనవరి 19 (వుదయం ప్రతినిధి) :** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్‌లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణలో భగంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని, ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ రోజు నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను, విధులు, బడ్జెట్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు, ప్రభుత్వ పథకాల వినియోగం, అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని, డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. సర్పంచ్‌ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి, ఆరోగ్యం,పోషకాహారం, ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు. నీతి ఆయోగ్‌లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకున్నప్పటికీ, చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి, ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు. గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి అభివృద్ధికి నిరంతర కృషి , స్థిరమైన పని అవసరమని తెలిపారు. గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో జనన సర్టిఫికెట్లు, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. గతంలో గ్రామాల్లో డంప్ యార్డులు, ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు, చెట్లు నాటడం, క్రీడా మైదానాలు, శ్మశాన వాటికలు వంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో విద్య, వైద్యం, మహిళల సాధికారత, రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు తదితర పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, బెటాలియన్ కమాండెంట్ జయరాజు, సర్పంచులు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

## డంపింగ్, గ్రేవ్ యార్డ్ స్థలాన్ని కాపాడండి



**కుత్బుల్లాపూర్, వుదయం ప్రతినిధి:** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 304,305 కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి గత 20 సంవత్సరాలుగా ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ కోట్లాది రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్, వైకుంఠధామంగా తీర్చిదిద్దడం జరిగింది. 2020 లో నిజాంపేట్ కార్పొరేషన్ ఆవిర్భవించిన తర్వాత నిజాంపేట్ కార్పొరేషన్ దాదాపు కోటి రూపాయల పైచిలుకు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో మాజీ మంత్రి కేటీఆర్ అండతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల సహకారంతో సర్వే నెంబర్ 57, శంశి గూడ కు చెందిన దేశ్ పాండే భూమి నాది అంటూ సుప్రీం కోర్టులో కేసు గెలిచామని ఆగ మేఘాల మీద టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారులు దేశ్ పాండే కి మరియు ఎక్సెల్ ల ప్రాపర్టీ కంపెనీకి రిజిస్ట్రేషన్ పాస్బుక్ మెడిటేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం నిరంతరం కృషి



**సర్పంచ్ మెగవత్ శ్రీను నాయక్**

**వెల్దండ , వు దయం ప్రతినిధి:** మండల పరిధిలోని కేస్లీ తండాలో సోమవారం గ్రామ సర్పంచ్ మెగావ శ్రీను నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిం చారు. గ్రామ సభలో ప్రజలు గ్రామపంచాయతీ భవనం , అండర్ డ్రైనేజ్ , సిసి రోడ్లు నిర్మాణం చేయా లని సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లారు.ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి విడతల వారీగా గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సర్పంచ్ శ్రీని నాయక అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విష్ణు ఉప సర్పంచ్ ఉమా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ వార్డు సభ్యులు అమర్ సింగ్ శాంతి భీమ్లా బిచ్చాని శ్వేత సంతోష లక్ష్మి గ్రామస్తులు గోపాల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 33 ఫిర్యాదులు



**రంగారెడ్డి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (33) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-14, ఇతర శాఖలు 19, మొత్తం (33) దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవం వేడులకల ఏర్పాట్లపై మాట్లాడుతూ వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ...ద్యతోనే సమాజంలో మార్పు

**...మోదర్ రాజనర్సింహ**

**...ర్నూల్, వుదయం ప్రతినిధి:** ని...ర్గంలోని మున్సిపాలిటీలలో ...ం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ... సంక్షేమ, శాస్త్ర సాంకేతిక ...మంత్రి దామోదర్ రాజన... నాగర్ కర్నూల్ పార్లమెంట్ ... డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ ...క్య దామోదర్ రెడ్డి, అచ్చం...మ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ...డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్ట...ర్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ ... సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజా...లు అధికారులతో కలిసి తో...వృద్ధి కార్యక్రమాల ప్రారంభో... కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 1 కోటి ఐదు లక్షల 50 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కళాశాల భవనానికి శంకుస్థాపన, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 10, కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు పనులకు శంకుస్థాపన, పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థకు 10, కోట్ల రూపాయలతో శంకుస్థాపన, 3 కోట్ల, 14 లక్షల 60 వేల రూపాయల, వ్యయంతో పట్టణ పరిధిలోని కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ అధు... తూ చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, సామాజికఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యాతో భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయగలమని, అదే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 109 ట్రామా కేంద్రాల నిర్మాణం చేశామని, వృద్ధ తల్లిదండ్రుల కోసం 37 ప్రణామ్ కేంద్రాలు స్థాపించామని, అన్నారు. రాష్ట్రంలో 200 కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ ... వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని, చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్, డాక్టర్లు, ఇంజనీరింగ్ రంగం, ఆర్మీ, నేవీ వంటి ఉన్నత స్థానాల్లో రాణించేందుకు పోటీపడుతున్నామని ...



నాలుగు కోట్ల మంది ప్రజలే నడిపిస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పాలన ముందుకు సాగుతుందని, సంక్షేమం అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని ... 93 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించిందని, అదేవిధంగా మూడు కోట్ల 36 లక్షల రూపాయలను పదివేల మంది ప్రజలు వినియోగించుకున్న 500 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. జిల్లాలో 7119 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్లు 55 లక్షల రూపాయల వడ్డీని చెల్లించిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు విద్యకు అధిక ప్రా... ల్పుతున్నట్లు అదే విధంగా వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాను విద్యా హబ్బుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ పట్టణంలో విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల విద్యకు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ... గారు చూపెడుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని మా ప్రభుత్వం ఆశిస్తుంది. భారత దేశ నిర్మాణం అంతా తరగతి గదిలో ఉంది అని అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని , మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. మా ప్రభుత్వం విద్య , వైద్య , వ్యవసాయ , మహిళ సంక్షేమ పథకాలకు అన్నింటికీ మా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని 245 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్ల 80 లక్షల 324 వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మంత్రి, ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు కళాశాల ప్రిన్సిపల్ ...




" గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలన్న తన పథకాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై టారిఫ్‌లు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ చేసిన హెచ్చరిక ఒక పొరపాటు, ప్రస్తుతం కొత్త ఆంక్షలు విధించడం మంచి పద్ధతికాదు. నా ఆలోచనను ట్రంప్‌కు చెప్పాను. నేను ఆయనతో ఇంతకు ముందే మాట్లాడాను. అలాగే నాతో ప్రధాన కార్యదర్శితోనూ చర్చించా ను. ఈ విషయంలో చర్యలు ప్రారంభించామని నాటో సారధి చెప్పారు. "

- ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ

## వే'మన'పద్యం

అనువుగాని చోట నధికుల మనరాదు
కొంచమైన నదియు గొదువగాదు
కొండ యద్దమందు గొంచమైయుండదా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# అమెరికా – యూరపు లడాయి

ముదిరి ముదిరి తొండ ఊసరవిల్లి అయినట్టుంది ఆమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వాలకం. అత్యాశ అవధులు మీరిన వారు స్వజ నాన్ని కూడా సుఖంగా ఉండనివ్వరు. అపారమైన అపురూప ఖనిజాల వేటలో భాగంగా భద్రతా భయం చూపి మిత్ర దేశాలను సైతం ట్రంప్ కాల్చుకు తింటున్నారు.ఏ కారణం పైన గానీ గ్రీన్ లాండ్, డెన్మా ర్క్ ల ను ఎవరూ కబంళిచకుండా చూసుకోవడమే లక్ష్యంగా యూరపు దేశాలు తమ సంఘీభావాన్ని చాటుకోదలచాయి. ఇది ట్రంప్‌కి కంటగింపు అయింది, గ్రీన్ లాండ్ విషయంలో అడ్డు తగిలే యూ రపు దేశాల మీద 25 శాతం టారిఫ్ ను విధిస్తానని బెదిరించిన ట్రంప్ ముందుగా డెన్మార్క్, నార్వే,స్వీడెన్, ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, నెదర్లాండ్. ఫిన్లాండ్ ల మీద 10 శాతం టారిఫ్ ను తక్షణమే ప్రకటించారు. నాటో కూటమిలో సభత్వం గల దేశాలకు సైతం ఈ టారిఫ్ లు వర్తిస్తాయి. మూర్ఖుడి గుండుకి తన పర తేడాలేదని ట్రంప్ చాటాడు.ట్రంప్ నుంచి లాండ్ ను కాపాడబోతున్నామని సంకేతాలిస్తూ ఇటీవల అక్కడికి సేనలను పంపిన దేశాలపై కక్షతో ఈ 10 శాతం సుంకాలను అమెరికా విధించింది. రష్యా, చైనాల దాడుల నుంచి గ్రీన్ లాండ్ ను ఆ ప్రాంతాన్ని కాపాడటమే తన లక్ష్యమని ట్రంప్ ఇంటున్నాడు. ఇందులో డెన్మార్క్ విఫలమౌతున్నదని ఆరోపించారు.ట్రంప్ చూపుతున్న కారణాన్ని అమెరికా ప్రియ మిత్రం బ్రిటన్ సైతం అంగీకరించడం లేదు. స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, విమనాలు వంటి పలురకాల అత్యాధునిక పరికరాల తయారీలో కీలక పాత్ర పోషించే బంగారం, జింక్ వంటి 36 మిలియన్ల విశేష, అపురూప ఖనిజ నిక్షేపాలు గ్రీన్ లాండ్ లో ఉన్నాయి. .ఇందులో చైనాను కింద చేయి చేయడానికి ఆ ఖనిజాలున్న ప్రాంతాల మీద ట్రంప్ సైనిక కన్ను పడింది. ప్రస్తుతం ఈ ఖనిజ సంపదలో 60 శాతం చైనా వద్ద ఉన్నాయి. గ్రీన్ లాండ్ ను కబళించాలన్న అమెరికా దూకుడు నిర్ణయంలో తమ రక్షణకు, భద్రతకు ముప్పును యూరపు దేశాలు చూస్తున్నాయి. దాయాదులు, అమెరికా, యూరపుల మధ్య తలెత్తిన ఈ ఘర్షణ తాత్కాలికమైనదే కావాలని ఆశిద్దాం. టారిఫ్‌ల అగ్గిపుల్లతో ప్రపంచాన్ని అగ్ని గుండం చేయాలని చూస్తున్న ట్రంప్ దుర్ వ్యూహం విఫలమై లోక కళ్యాణం సిద్ధించాలని, 44 యూరపు దేశాల కూటమి నుంచి ఎదురైన తాజా ప్రతిఘటన అమెరికా లో ఆత్మ విమర్శకు దారితీయాలని కోరుకొందాం.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020



# వివక్షను బొంద పెట్టాలి కలుపుకొని పోవాలి

మానవ జాతికే ప్రత్యేకం మానవీయ విలువల ఆస్తులు. విలువల పునాదులపై నిర్మితమైన సమాజం సుఖశాంతుల మయం. అసమానతల నడుమ విభిన్న వర్గాల ప్రజల సహజీవనం చేస్తున్నారు. అన్నీ సానుకూలంగా ఉన్న అదృష్టవంతులు అభాగ్యుల అభ్యున్నతి, చేయూతతో చేతులు కలపడం, దురదృష్టవంతుల ముఖాల్లో నవ్వుల పువ్వులు చూడగలగడం ఓ అద్భుత అవకాశమని నమ్మాలి. ఏ తప్పు చేయకుండా జీవితాంతం అంగవైకల్యంతో బతుకులను బలవంతంగా ఈడ్చుతున్న దివ్యాంగుల హృదయాలను అర్థం చేసు కొని, వారిని పౌర సమాజంలో సమ్మిళితం చేస్తూ, సమాన అవకాశాలు, హక్కులను గొడుగులు పడుతూ, వారి సామర్థ్యాన్ని గుర్తిస్తూ, సామాజిక ఏకీకరణ చేస్తూ హృదయపూర్వకంగా 'అంగీకారం' తెలుపడం కనీస కర్తవ్యం. దివ్యాంగుల శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ అద్భుత మహిళ "అన్నీ హాప్‌కిన్స్" చొరవతో వీల్ చేర్‌తో గుండె సింబల్ చేర్చి కూర్చిన 'అంతర్జాతీయ అంగీకార సంకేతం (ఇంటర్నేషనల్ సింబళ ఆఫ్ ఆక్సెప్టెన్స్)" రూపొందించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 20 జనవరి రోజున "అంతర్జాతీయ అంగీకార దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్సెప్టెన్స్)" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది.

***దివ్యాంగులపై ప్రేమ వర్షం కురిపించలేమా!***

మానవాళి అందరికీ జీవించే సమాన హక్కులు ఉన్నాయి. మానవ హక్కులు అందరికీ సమానంగా గౌరవం, ఆదరణ, అవకాశాలు అందాలి. వివక్షను బొంద పెట్టాలి. వికలాంగులతో పాటు పలు సమస్యలతో సతమతం అవుతున్న బడుగులను మనస్ఫూర్తిగా అంగీకరించి వైవిధ్యాలను గౌరవించి, వారి సవాళ్లను అవగాహన చేసుకోవడం, సమగ్రతలను కాపాడుతూ పౌర సమాజంలో సమ్మిళితం చేయడానికి కృషి జరగాలని అంతర్జాతీయ అంగీకార దినోత్సవ వేదికలు ఉపకరిస్తున్నాయి. విభిన్నత సమ్మిళిత సమాజంలో అభాగ్యులను ప్రత్యేకంగా చూసుకోవడం మరువరాదు. అవసరమైన వారికి ప్రేమను పంచడం మానవీయత అనిపించుకుంటుంది. అనేక సంస్థలు, కంపెనీలు, వ్యక్తులు ఈ రోజు పలు కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలను కొనసాగిస్తారు. ఈ రోజున '3ఈ' సూత్రాన్ని పాటిస్తూ వైవిధ్యాలను స్వీకరించడం, అవగాహన పెంచడం, ప్రేమ శక్తిని పరిచయం చేస్తూ అంగీకారం తెలుపడం జరుగుతుంది. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని గమనించి వారికి ప్రేరణగా నిలవాలి. డిజిటల్ ప్రపంచాన్ని మెరుగైన నివాసస్థలంగా మార్చాలి. దాతృత్వం మన రక్తంలోకి చేర్చాలి. దివ్యాంగుల సుందర కలలను సాకారం చేయడానికి పునాదిగా నిలువడం కొనసాగాలి. దివ్యాంగుల హక్కులను కాపాడడం, వారికి సముచిత గౌరవం ఇవ్వడం, అక్కున చేర్చుకోవడం నిరంతరం కొనసాగాలని ఐరాస సూచిస్తున్నది. ప్రపంచంలో ఉన్న అనంత ప్రేమను మరోసారి పరిచయం చేద్దాం. ఆనందం విలువను దివ్యాంగుల అనుభవంలోకి తేవడం జరగాలి. అభాగ్య దివ్యాంగులకు సమాన అవకాశాలు, విద్య, అభివృద్ధి, అవగాహన, సమ్మిళిత సమాజం మన నిత్య మంత్రం కావాలి. హద్దులు లేని అనంత ప్రేమలతో ప్రపంచాన్ని సుందర ప్రదేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ట్రంప్ మరో ఉక్కుపాదం ఐస్

చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి ప్రవేశించిన వారిని గుర్తించి, వెనక్కి పంపాలన్న ఆలోచనతో ట్రంప్ ప్రభుత్వం ఇ మ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (ఐసిఇ- ఐస్)కు ప్రాధాన్యతను ఇవ్వడంతోనే ప్రపంచంలో చాలామందికి అమెరికాలో అటువంటి సంస్థ ఒకటి ఉందని తెలిసింది. ముఖ్యంగా, ఇటీవలి కాలంలో మిన్నియాపోలిస్‌కు చెందిన రెనీ నికొలె గుడ్ అనే 37 ఏళ్ల మహిళను కాల్చివేయడంతో యుఎస్ వ్యాప్తంగా ఆ సంస్థకు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ట్రంప్ 2025 జనవరిలో అధికారం చేపట్టినప్పటి నుంచీ ఐస్ వేలాది మందిని అరెస్టు చేసింది. ఈ అరెస్టులు ఎప్పుడూ గుప్తంగా ఉండటం లేదు, బహిరంగంగా కూడా జరుగుతున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక నిరసనలు పెరిగిపోతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఐస్‌ను విస్తరింపచేయడమే కాక, తాను వైట్‌హౌజ్‌కు తిరిగి వచ్చిన తర్వాత దాని బడ్జెట్‌ను కూడా పెంచివేశారు. ఈ సంస్థ వలస చట్టాలను అమలు చేస్తూ, నమోదు కాని వలసలపై దర్యాప్తు నిర్వహిస్తుంది. అలాగే, యుఎస్ నుంచి నమోదుకాని వలసదారులను తిరిగి పంపడంలో పాత్ర పోషిస్తుంది.

### ఐస్ ఎప్పుడు ఏర్పడింది?

అమెరికాలో సెప్టెంబర్ 11, 2001లో తీవ్రవాద దాడులు జరిగిన నేపథ్యంలో హోమ్‌లాండ్ సెక్యూరిటీ యాక్ట్ 2002 కింద ఐస్ ను ఏర్పాటు చేశారు. చట్టం ద్వారా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంలాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్)ను ఏర్పాటు చేస్తూ, దాని అనుబంధ సంస్థలలో ఒకటిగా ఐస్‌ను సృష్టించారు.

### వ్యక్తులను అరెస్టు చేసేందుకు ఐస్ ఏజెంట్లకు ఎటువంటి అధికారాలున్నాయి?

ప్రజా భద్రత, జాతీయ భద్రత రెండింటినీ ఆవరించి తన మిషన్ లక్ష్యమని ఐస్ భావిస్తుంది. అయితే, దానికుండే అధికారాలు అమెరికాలోని సాధారణ స్థానిక పోలీసు విభాగానికి ఉన్న అధికారాల కంటే భిన్నమైనవి. యుఎస్‌లోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించారనే అనుమానం ఎవరిపైన అయినా ఉంటే, వారిని ఆపి, నిర్బంధంలోకి తీసుకుని అరెస్టు చేసే అధికారం దాని ఏజెంట్లకు ఉంటుంది. అయితే, ఒక ఇంట్లోకి లేదా ప్రైవేటు పరిసరాలలోకి వెళ్లేందుకు దానికి, చట్టపరమైన అనుమతి, సంతకం చేసిన జ్యుడిషయల్ వారెంట్ అవసరం అవుతాయి.
పరిమిత పరిస్థితుల్లో మాత్రం ఏజెంట్లు అమెరికా పౌరులను నిర్బంధంలోకి తీసుకోవచ్చు. వ్యక్తి ఎవరినైనా అరెస్టు చేస్తున్నప్పుడు జోక్యం చేసుకున్నా, అధికారిపై దాడి చేసినా లేదా ఒక వ్యక్తి యుఎస్‌లో చట్టవిరుద్ధంగా ఉంటున్నాడని ఐస్ అనుమానించినప్పుడు మాత్రమే వారికి పౌరులను అదుపులో కి తీసుకునే అవకాశం ఉంటుంది.
అయినప్పటికీ, కొన్ని వార్తా సంస్థల ప్రకారం ట్రంప్ అధికారంలోకి వచ్చిన తొలి తొమ్మిది నెలల్లో అమెరికా పౌరులను వారి అనుమతిలేకుండానే నిర్బంధించిన సంఘటనలు 170 ఉన్నాయి. చట్టవిరుద్ధంగా వచ్చిన వలసదారులను ఐస్ అనుమానించిన కేసులలో

U.S. Immigration and Customs Enforcement

అమెరికన్లు కూడా ఉన్నారు. ఐస్ బలప్రయోగ చర్యలు అమెరికా రాజ్యాంగ, చట్టం, హోంలాండ్ సెక్యూరిటీ విభాగ సొంత విధాన మార్గదర్శకాల సమ్మేళనం నియంత్రిస్తుంది. అమెరికా రాజ్యాంగం కింద, ఒక వ్యక్తి తమకు కానీ ఇతర వ్యక్తులకు కానీ తీవ్రమైన ప్రమాదం కలిగించినప్పుడు, లేదా ఆ వ్యక్తి ఒక హింసాత్మక నేరానికి పాల్పడినప్పుడు మాత్రమే ప్రాణాంతక బలాన్ని చట్టాన్ని అమలు చేసే అధికారులు ఉపయోగించవచ్చని, న్యాయ నిపుణులు చెబుతున్నారు. అయితే, అమెరికా సుప్రీం కోర్టు చారిత్రాత్మకంగా, ఆ క్షణంలో నిర్ణయాలు తీసుకునే అధికారులకు విస్తృతమైన మినహాయింపును ఇచ్చింది. ఫెడరల్ అధికారులు తీవ్రమైన శక్తిని అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలని డిహెచ్‌ఎస్ విధానపరమైన మెమో 2023లో పేర్కొంది. ఆ బలప్రయోగానికి గురయ్యే వ్యక్తి తమకు లేదా మరొక వ్యక్తికి మరణం లేదా తీవ్రమైన శారీరక గాయం కలిగించే తక్షణ ముప్పును కలిగిస్తున్నాడని వారికి సమంజసమైన నమ్మకం ఉన్నప్పుడు మాత్రమే ఆ శక్తిని ప్రయోగించాలని పేర్కొంది. మిన్నియాపోలిస్‌లో అమెరికా పౌరురాలు గుడ్ అనే మహిళను కారులోనే ఐస్ ఏజెంట్లు కాల్చి చంపారు. కాగా, ఆత్మ రక్షణ కోసమే ఏజెంట్ ఆ చర్య తీసుకున్నాడని ట్రంప్ ప్రభుత్వం చెప్తుండగా, స్థానిక అధికారులు మాత్రం ఆమె ప్రమాదకరం కాదని అంటున్నారు. గుడ్ మరణానంతరం ఏర్పడిన రాజకీయ వివాదంలో, మిన్నెసొటా అధికారులు తమ రాష్ట్రంలో ఐస్ ఏజెంట్ల మోహరింపును అడ్డగించడంలో భాగంగా ప్రభుత్వంపై దావా వేశారు.

### ఐస్ ఎక్కడ కార్యకలాపాలు సాగిస్తుంది?

సాధారణంగా ఐస్ యుఎస్‌లోపల పనిచేస్తుంది కానీ, విదేశాలలో కూడా కొంత సిబ్బంది ఉంటుంది. దాని సోదర ఏజెన్సీ అయిన యుఎస్ కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ యుఎస్ సరిహద్దులపై పహారాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ పాత్రలు అన్నీ గజిబిజి అవుతున్నాయి. ఎందుకంటే, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పని చేసేందుకు అనేక ఫెడరల్ లా ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుంచి ట్రంప్ ప్రభుత్వం అధికారులను తీసుకువచ్చింది. సరిహద్దు గస్తీ అధికారులు ప్రస్తుతం యుఎస్ లోపల కార్యకలాపాలు సాగిస్తూ, ఐఎస్ దాడులలో భాగం పంచుకుంటారు. ఐస్, ఇతర ఏజెన్సీలూ కూడా లాస్ ఏంజెలీస్, చికాగో, ఇప్పుడు మిన్నియాపోలిస్‌లో ఇతర ఫెడరల్ చట్ట అమలు ఏజెన్సీల భాగస్వామ్యంతో వం దలాది మంది అధికారులను మోహరించారు.
జనవరి 14 నాటికి మిన్నియాపోలిస్‌లో ఐస్, ఇతర ఫెడరల్ ఏజెన్సీల నుంచి 2,000 మంది ఏజెంట్లను మోహరించినట్టు కొన్ని వార్తా సంస్థలకు అధికారులు వెల్లడించారు. ఇందుకు అదనంగా యుఎస్ కస్టమ్స్, బార్డర్ ప్రొటెక్షన్ ఏజెంట్లు 800మందిని మోహరించారుట.

### ఐస్ నిర్బంధంలో తీసుకున్న వ్యక్తులకు ఏం జరుగుతుంది?

ట్రంప్ కాలంలో జరిగినన్ని దేశ బహిష్కరణలు చెప్పుకోదగ్గవి. తాము 605,000 మంది వ్యక్తులను గత ఏడాది 20 జనవరి నుంచి 10 డిసెంబర్ వరకూ డిపోర్ట్ చేశామని చెప్తోంది. దాదాపు 1.9 మిలియన్ల మంది వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వదిలివెళ్లారని తెలిపింది. అరెస్టును లేదా నిర్బంధాన్ని నివారించేందుకు తమంత తాముగా దేశాన్ని వదిలివెళ్లిపోవడాన్ని ప్రోత్సహిస్తూ ప్రజా అవగాహన ప్రచారం జరిగిన క్రమంలో అంతమంది వె ళ్లారని ప్రభుత్వం పేర్కొంటోంది.

### ఐస్‌ను ఎదుర్కొన్న వలసదారులు అనేక ఫలితాలను ఎదుర్కోవచ్చు

కొన్ని సార్లు వ్యక్తిని తాత్కాలికంగా అదుపులోకి తీసుకుని, ప్రశ్నించిన తర్వాత వదిలేస్తారు. ఇతర పరిస్థితుల్లో ఒక వ్యక్తిని ఐస్ అదుపులోకి తీసుకుని, వారిని పెద్ద నిర్బంధ కేంద్రానికి బదిలీ చేస్తారు. అటువంటి కేంద్రాలు యుఎస్‌లో అనేకం ఉన్నాయి.
అనేకమంది వలసదారులు నిర్బంధించిన అనంతరం తమ చట్టపరమైన హోదా కోసం పోరాటం ఆపరు. వారు విఫలమైతే, అంతిమంగా వారిని డిపోర్ట్ చేస్తారు.
గత ఏడాది నవంబర్ 30 నాటికి దాదాపు 65వేల మంది వ్యక్తులు ఐఎస్ నిర్బంధంలో ఉన్నట్టు కొన్ని ప్రభుత్వ లెక్కల సంకలనం చెప్తోంది. ఒక వ్యక్తిని ఐస్ నిర్బంధంలోకి తీసుకుంటే, వారి కుటుంబాలకు లేదా న్యాయవాదులకు ఆ విషయం తెలియడానికి కొన్ని రోజులు పట్టవచ్చని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు చెప్తున్నారు. ఐస్ ఏజెంట్లు ఎటువంటి వ్యతిరేకతను ఎదుర్కొన్నారు?
అనేక ప్రాంతాలలో ఐస్ ఏజెంట్లను, వారి భాగస్వామ్య ఏజెన్సీల కార్యకలాపాలు నిర్వహించకుండా వారిని వెనక్కి తోశారు. ఐస్ ఏజెంట్లు అరెస్టు చేస్తున్న సందర్భంలో వారి వీడియో తీయడం స్థానికులు సాధారణమైపోయింది. చికాగో, ఇల్లినాయిస్‌లో ఐస్ కార్యకలాపాల నేపథ్యంలో మీడియా సంస్థల సమూహం బార్డర్ పెట్రోల్‌పై దావా వేసింది., జర్నలిస్టులు, మత పెద్దలు, నిరసనకారులపై అనుచిత శక్తిని ఉపయోగించారని ఆరోపించింది.
ఐఎస్‌కు వ్యతిరేకంగా మిన్నియాపోలీస్ నిరసనలలో డజన్లమంది అరెస్టు అయ్యారు.

### ఐస్, దాని డిపోర్టేషన్లపై అమెరికన్ల వైఖరి ఏమిటి?

ట్రంప్ వలసల నియంత్రణ ప్రణాళికల పట్ల అమెరికన్లకు సంక్లిష్టమైన అభిప్రాయం ఉందని పోల్స్ సూచిస్తున్నాయి. కొంతమందిని దేశం నుండి బహిష్కరించడం అవసరమని సగానికి పైగా ప్రజలు నమ్ముతున్నారని, నిష్పక్షపాత ప్యూ రీసెర్చ్ సెంటర్ అక్టోబర్ 2025లో నిర్వహించిన ఒక సర్వే సూచించింది. గత మార్చిలో ప్యూ కనుగొన్న సంఖ్య దాదాపు ఇంతే ఉంది. అయితే, అదే పోల్ ప్రకారం, ట్రంప్ అనుసరించే పద్ధతులపై అమెరికన్లకు ఆందోళనలు ఉన్నాయి.

డి అరుణ

# ఉద్ధవ్, షిండే, కాంగ్రెస్ కలిస్తే?

తాజాగా ముగిసిన ముంబై మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అతిపెద్ద పార్టీగా బీజేపీనే అవతరించినప్పటికీ, అసలు పోటీ ఇప్పుడే ప్రారంభమవుతోంది. స్వల్ప మెజారిటీ కారణంగా మేయర్ పదవి ఓటింగ్‌కు ముందు ఏమైనా జరుగవచ్చనే భయంతో, మిత్రపక్షం శివసేన తన కార్పొరేటర్లను బాంద్రాలోని ఒక హోటల్‌లో ఉంచి, కాపాడుకుంటోంది. దాదాపు 227మంది సభ్యుల బిఎంసీలో, తమ తమ వార్డులకు ప్రాతినిధ్యం వహించే కార్పొరేటర్లను ఎన్నుకునేందుకు ఐదేళ్లకొకసారి ఎన్నికలు జరుగుతాయి. కాగా, ముంబై మేయర్‌ను ఎన్నుకునేందుకు, మెజారిటీని సాధించేందుకు ఒక పార్టీకి లేదా కూటమికి కనీసం 114 సీట్లు అవసరం. బీజేపీ, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన కలిసి ఆ సంఖ్యను దాటినప్పటికీ, మార్జిన స్వల్పంగా ఉండడంతో ఉత్కంఠ కొనసాగుతోంది. బీజేపీ 89 స్థానాలను సాధించగా, దాని మిత్రపక్షమైన షిండే నేతృత్వంలోని శివసేన 29 స్థానాలను సాధించింది. ఇద్దరూ కలిపి అధికార కూటమి స్థానాల మొత్తం 118 – అంటే కనీస మెజారిటీక కన్నా కేవలం నాలుగు స్థానాలు ఎక్కువ. ఇంత స్వల్ప మార్జిన్ల కారణంగా చిన్న మార్పు కూడా పౌర సంస్థపై నియంత్రణను క్లిష్టతరం చేయగలదు. ఈ స్వల్ప తేడానే మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తక్షణ చర్యకు దిగడానికి ప్రేరేపించింది. ఒక దినపత్రిక కథనం ప్రకారం, శివసేన నూతనంగా ఎన్నికైన తన కార్పొరేటర్లను బాంద్రాలోని ఒక హోటల్‌కు తరలించింది. ఈ చర్య ఫిరాయింపులను లేదా చివరి నిమిషంలో జరిగే పక్షాంతరాలను నివారించడానికి ఉద్దేశించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మెజారిటీ చాలా స్వల్పంగా ఉండడంతో, కొద్దిమంది కార్పొరేటర్లు ఫిరాయించినా సమతుల్యత దెబ్బతింటుంది. ఒక్కసారి మెజారిటీ వస్తే, అధికార పక్షం మేయర్ పదవిని ఎవరు అలంకరించాలనే విషయాన్ని నిర్ణయిస్తుంది. ప్రధానమంత్రిని లేదా ముఖ్యమంత్రులను ఎలా ఎన్నుకుంటారో అదే ప్రక్రియను ఇక్కడ కూడా పాటిస్తారు. తమలో నుంచే ఎన్నికైన ప్రతినిధులు తమ నాయకుడిని ఎన్నుకుంటారు.





***అతిపెద్ద పార్టీ అయినా సంతోషంగా లేని బీజేపీ***

ముంబై ఎన్నికలలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, స్వయంగా మెజారిటీ సంఖ్యను సాధించలేకపోయింది. ఇది పార్టీలో అంతర్గతంగా ఆందోళనలను రేకెత్తించింది, ముఖ్యంగా ఎన్నికలకు ముందు అది నిర్దేశించిన అంచనాల నేపథ్యంలో ఆ పరిస్థితి ఏర్పడింది. సీట్ల పంపిణీ చర్చలకు ముందు బీజేపీ 155 కన్నా ఎక్కువ స్థానాలలో పోటీ చేసి కనీసం 120 నుంచి 125 స్థానాలను సాధించాలని ప్రణాళికలు వేసింది. అయితే, పార్టీ కేంద్ర నాయకత్వ జోక్యం తరువాత, షిండే దూకుడుగా బేరసారాలు సాగించి, తన పార్టీకి 91 స్థానాలను సంపాదించుకుని, బీజేపీని 137కు సరిపెట్టారు. సీట్లు తగ్గడంతో తన లక్ష్యాన్ని సవరించుకుని 110 స్థానాలను సాధించాలని బీజేపీ భావించినప్పటికీ, అది 89 స్థానాలను మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఇతర పార్టీల నుంచి 11 మంది సిట్టింగ్ కార్పొరేటర్లను కలుపుకుని, ఎన్నికలకు ముందు సంఖ్యను 93కు పెంచాలనుకుంది, కానీ ఆ సంఖ్యను కూడా నిలుపుకోలేకపోయామని ఒక బీజేపీ నాయకుడు వ్యాఖ్యానించాడు. ముంబై యూనిట్‌లో సమన్వయరాహిత్యం, అభ్యర్థుల తప్పుడు ఎంపిక, రాజ్, ఉద్ధవ్ థాక్రేల మరాఠీ అస్మిత (ఆత్మగౌరవం) నినాదాన్ని ఎదుర్కోవడంలో విఫలం కావడమే ఈ పరిస్థితికి కారణమని పార్టీ నాయకులు అంటున్నారు. పౌర సంస్థపై పట్టును కోల్పోయినప్పటికీ, ముంబైలో శివసేన (యుబిటి) మేయర్‌ను చూడటమే తన కల అని శివసేన (యుబిటి) అధిపతి ఉద్ధవ్ థాక్రే పునరుద్ఘాటించారు. భగవంతుడి దయ ఉంటే ఆ కల ఇప్పటికీ నెరవేరవచ్చని ఆయన అన్నారు. ఫలితాలు వచ్చిన ఒకరోజు అనంతరం, ముంబైలో తన పార్టీ ఇప్పటికీ మేయర్ ను కలిగి ఉండే అవకాశం ఉందంటూ వ్యాఖ్యానించినప్పటికీ, ఎలా అనే విషయాన్ని ఆయన చెప్పలేదు. ఒకవేళ శివసేన చీలకుండా ఉండి ఉంటే, గణాంకాలు వేరే కథనాన్ని చెప్పేవని ప్రతిపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. శివసేన విభజితమైంది కనుకనే బీజేపీ విజయం సాధ్యమైందని సేన (యుబిటి) నాయకుడు సునీల్ ప్రభు అభిప్రాయపడ్డారు.

మాజీ కాంగ్రెస్ నాయకుడు సంజయ్ ఝా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకవేళ ఎస్ఎస్ ఐక్యంగా ఉండి ఉంటే, బీజేపీకి బీఎంసీ ఎన్నికలలో అవకాశం ఉండదు అని ఆయన అన్నారు. రెండు వర్గాలకూ శివసేన వైభవాన్ని పునరుద్ధరించాలనుకుంటే, వారి మధ్య రాజీ బీజేపీని ప్రతిపక్షంలోకి నెడుతుందని సూచించారు. గణాంకాలు కూడా ఈ వాదనను సమర్ధిస్తున్నాయి. బీజేపీ 89 స్థానాలను గెలవగా, ఉద్ధవ్ థాక్రే సేన 65, షిండే వర్గం 29 స్థానాలను సాధించాయి. రెండు సేన వర్గాలూ కలిపి 94 స్థానాలను సాధించాయన్న మాట. ఇది బీజేపీ సాధించినదానికన్నా ఎక్కువ. ఇందుకు, కాంగ్రెస్‌తో పొత్తు కలిస్తే మెజారిటీ మార్క్‌ను సులభంగా దాటగలరు.

# శాంతి కాముకుడు

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంతమందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించి, జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు సరిహద్దు గాంధీ. ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. 'నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసామార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను' అన్న ప్రతిజ్ఞతతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు సరిహద్దు గాంధీ. బాద్షా ఖాన్ గా సరిహద్దు గాంధీ గా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారత రత్న పురస్కారమును పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారతదేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన పష్టున్ స్వాతంత్ర్య కార్యకర్త. 'బచా ఖాన్' గా ప్రసిద్ధి చెందిన అతను మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు మరియు మిత్రుడు, అయన భారతదేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ



హత్యకు 40 సంవత్సరాల తరువాత అతను జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు'. 'వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయ స్సులో, బెచే ఉట్మాన్జైలోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), మరియు 1927 లో యువ ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత , అతను పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం యొక్క లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే అని నిర్ధారణకు వచ్చాడు.

సంగన భట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం




## బంధాలకు సాక్ష్యం పరుగు పందెం



**చెన్నై:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే, తమిళనాడులో కాస్త వినూత్నంగా భార్యలను చేతులపై ఎత్తుకుని భర్తలు పరిగెత్తే పోటీలు జరిగాయి. అరియలూరు జిల్లా సెందురై సమీపం చిరుకళత్తూరు మేల వీధిలో కనుమ సందర్భంగా శనివారం ఈ పోటీలు నిర్వహించారు. పలువురు భర్తలు తమ భార్యలను ఎత్తుకుని 20 మీటర్ల దూరం పరిగెత్తారు. ముందుగా లక్ష్యాన్ని చేరుకున్న వారికి బహుమతులు అందించారు.

## కరూర్ తొక్కిసలాట కేసు.. సీబీఐ అభియోగపత్రంలో విజయ్ పేరు?



**చెన్నై (ప్యారిస్):** కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ దాఖలు చేయనున్న అభియోగ పత్రంలో టీవీకే అధ్యక్షుడు విజయ్ పేరును చేర్చనున్నట్లు సమాచారం. కరూర్ తొక్కిసలాట కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఈ కేసుతో సంబంధం ఉన్న వారందరినీ ఢిల్లీలో ఉన్న కార్యాలయానికి రప్పించి ప్రశ్నిస్తోన్న విషయం తెలిసిందే. ఈనెల 12న విజయ్‌ని సీబీఐ అధికారులు సుమారు 6 గంటల పాటు ప్రశ్నించారు. సోమవారం (జనవరి 19న) కూడా మరోసారి విజయ్‌ని ఢిల్లీలో ప్రశ్నించారు. కరూర్‌లో ప్రచారంలో భాగంగా వాహనంలో నిలుచొని మాట్లాడేటప్పుడు రద్దీని గమనించలేదా? తొక్కిసలాట సమయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు?తొక్కిసలాటలోనూ వాహనాన్ని ఎందుకు ముందుకు నడిపారు?.. తదితర ప్రశ్నలు విజయ్‌ను అడిగినట్లు తెలుస్తోంది. అందులో పలు ప్రశ్నలకు జవాబు ఇచ్చిన విజయ్.. మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు గడువు కోరినట్లు సమాచారం. విజయ్ ఇచ్చిన కొన్ని సమాధానాలకు సీబీఐ అధికారులు ఆధారాలు సమర్పించాలని కోరినట్లు తెలుస్తోంది.

## మత ప్రమేయం లేని ఘటనలు



గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది. మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ కార్యాలయం వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు చెప్పింది. 71లో 50 ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారని, అంతే సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారని వెల్లడించింది. మరో 21 ఘటనల్లో తగు చర్యలు తీసుకున్నారని తెలిపింది. అన్ని నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్ పేర్కొంది. బంగ్లాదేశ్ గణాంకాలను బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ (బీహెచ్‌బీసీయూసీ) ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్ష పడదనే భావనను కలిగిస్తాయని హెచ్చరించింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో మూడు వారాల వ్యవధిలోనే 10 మందికిపైగా హిందువులు హత్యకు గురయ్యారు. దీంతో అక్కడ హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## స్పెయిన్‌లో రైలు ప్రమాదం

### 39 మంది మృతి



స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఘటనలో సుమారుగా 39 మంది మృతి చెందారు. హై స్పీడ్ రైలు పట్టాలు తప్పడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పట్టాలు తప్పి మరో రైలును హైస్పీడ్ రైలు ఢీకొట్టింది. రైళ్లు ఢీకొన్న ఘటనలో మరో 70 మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.

## 8 గంటలు దాటితే నో రిఫండ్

**ఛార్జీలు ఇలా..**

- ఏసీ ఫస్ట్/ఎగ్జిక్యూటివ్: రూ.240 + జీఎస్టీ
- ఏసీ 2 టైర్: రూ. 200 + జీఎస్టీ
- ఏసీ 3 టైర్/చైర్ కార్: రూ.180 + జీఎస్టీ
- స్లీపర్: రూ.120
- సెకండ్ క్లాస్: రూ.60
- 48 గంటల నుంచి 12 గంటల మధ్య టికెట్ రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత పడుతుంది.
- 12 గంటల నుంచి 4 గంటల మధ్య 50% కోత విధిస్తారు.
- 4 గంటల కంటే తక్కువ ఉంటే డబ్బులు వెనక్కి రావు.



దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు.

**వందేభారత్ స్లీపర్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఇలా..**

72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25% కోత విధిస్తారు. 72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50% కోత ఉంటుంది. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు.సాధారణ రైళ్లలో సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది.ప్రయాణానికి 48 గంటల ముందు వరకు క్యాన్సిలేషన్

**వందేభారత్ స్లీపర్‌లో నో ఆర్‌ఏసీ**

వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫమ్ అయినవారికే ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్ఏసీ కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫమ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే (60 రోజుల ముందు నుంచి) అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 (థర్డ్ ఏసీకి) చెల్లించాల్సి ఉంటుంది.

## ఆ టార్గెట్ రీచ్ అయ్యేవరకు జీతం తీసుకోను



పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. ఓ కలెక్టర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పేదల కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలు వారికి అందే వరకు తాను జీతం తీసుకోనని ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు తనతో పాటు అధికారులు అందరూ ఈ విషయంపై పూర్తి శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో స్థానికంగా ఆయన గురించి చర్చ మొదలయ్యింది. ఆయనే రాజస్థాన్‌లోని రాజ్‌సమండ్ జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ హసిజా .


పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం రూపొందించిన మూడు పథకాలను తన జిల్లాలోని ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని రాజ్‌సమండ్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అరుణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ పథకాల నుంచి జిల్లాలోని ప్రతిఒక్కరూ ప్రయోజనం పొందేవరకు తన జీతం వదులుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ..''మా జీతం 10 రోజులు ఆలస్యమైనా చాలా ఇబ్బందులు పడతాము. అదే పేదరికంలో మగ్గేవారు, వారి పిల్లల చదువులు, పనులు చేసుకోలేని వికలాంగులు, వృద్ధుల పరిస్థితి మరింత బాధాకరంగా ఉంటుంది. పథకాల కోసం నమోదు చేసుకోవడానికి కూడా వాళ్లు అనేక ఇబ్బందులు పడుతుంటారు. అందుకే ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలు వారికి ఎలాగైనా చేర్చాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాను'' అని తెలిపారు.

అధికారిక నివేదికల ప్రకారం.. రాజ్‌సమండ్ జిల్లాలో దాదాపు 30వేల మంది పేద ప్రజలు ఉన్నారు. వీరికోసం రాజస్థాన్ ప్రభుత్వం మూడు పథకాలను అందిస్తోంది. అయితే పలు కారణాల వల్ల చాలామంది ప్రజలు వీటిని పొందలేకపోతున్నారు. ఆ పథకాలు ఏంటంటే..

1. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఉచిత రేషన్ లేదా గోధుమలు అందించడం
2. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల పేర్లను 'పలన్హార్ యోజన' కింద నమోదు చేసి, ప్రయోజనాలు అందించడం
3. ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు

కలెక్టర్ నిర్ణయంతో వెంటనే కదిలిన జిల్లా యంత్రాంగం పింఛన్ల పథకం కింద జిల్లాలోని 1,90,440 మంది లబ్ధిదారుల పేర్లు నమోదు చేసింది. పెండింగ్‌లో ఉన్న వారి ధ్రువీకరణలు కూడా త్వరలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నెలాఖరుకు మూడు పథకాలకు సంబంధించిన పనులు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అయితే అరుణ్‌కుమార్ ఇలా ప్రజా సమస్యల పరిష్కారాల కోసం వినూత్న మార్గాలను ఎన్నుకోవడం ఇదే మొదటిసారి కాదని.. గతంలోనూ రైతులు, ప్రజలకు పథకాల కోసం అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు.

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్



వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామంటూ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లతో పాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్ భద్రతకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని నాటో 20 ఏళ్లుగా చెబుతున్నా డెన్మార్క్ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రష్యాను ఎదుర్కోవడంలో అది విఫలమవడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామన్నారు.

**ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు..**

ఈ నేపథ్యంలో ట్రంప్ నార్వే ప్రధాని జోనాస్ గర్ స్టోర్‌కు లేఖ రాశారు. అందులో తాను 8 యుద్ధాలు ఆపినప్పటికీ తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటి నుంచి అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించే ఆలోచిస్తానన్నారు. నాటో కి పంపిన మరో లేఖలో ట్రంప్ గ్రీన్‌లాండ్ గురించి ప్రస్తావిస్తూ.. ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్ రక్షించలేనప్పుడు గ్రీన్‌లాండ్‌పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నాటోను స్థాపించినప్పటినుంచి అమెరికా దానికోసం చాలా చేసిందని.. ఇప్పుడు తమకోసం నాటో ఏదైనా చేయాలన్నారు. గ్రీన్‌ల్యాండ్‌పై మనకు పూర్తి నియంత్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు.

గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ చేసిన ప్రకటనపై బ్రిటన్‌తోపాటు ఈయూ దేశాలు మండిపడడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. ట్రంప్ బెదిరింపులకు లొంగేది లేదని, గ్రీన్‌లాండ్ ఎప్పటికీ డెన్మార్క్‌లో భాగమేనని స్పష్టం చేశారు. ఐరోపా యూనియన్‌కు చెందిన వాణిజ్య ఆయుధం 'ట్రేడ్ బజూక' ను తొలిసారి వాడాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## డ్రైవర్‌కు ₹10 కోట్ల లాటరీ

### పేదింట వెల్లివిరిసిన ఆనందం



సిర్సా: రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబంలో లాటరీ టికెట్ ఆనందోత్సాహాలు నింపింది. దీంతో ఆ కుటుంబంలో, గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మనలో ఒకడికి అదృష్టలక్ష్మి తలుపు తట్టిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు హరియాణాలోని సిర్సా జిల్లా ముహమ్మద్‌పురియా గ్రామస్థులు.

35 ఏళ్ల పృథ్వీ సింగ్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, తండ్రి, సోదరుడు ఉన్నారు. భార్య సుమన్ రాణి పాఠశాలలో ప్యూన్‌గా పనిచేస్తుండగా.. తండ్రి దేవీలాల్ డ్రైవర్‌గా చేస్తున్నారు. ఇటీవల పృథ్వీ రూ.500తో టికెట్ కొనుగోలు చేస్తే 'పంజాబ్ లోహ్రీ మకర సంక్రాంతి 2026 బంపర్ లాటరీ'లో మొదటి బహుమతిగా ₹10 కోట్లు వచ్చాయి.

మూడో ప్రయత్నంలో ఈ అదృష్టం దక్కడంపై పృథ్వీ సంతోషం వ్యక్తంచేశాడు. లాటరీ రూపంలో వచ్చిన నగదును పిల్లల భవిష్యత్తు కోసం వినియోగిస్తానని చెప్పాడు. వచ్చిన డబ్బులతో లగ్జరీ కారు కొనుగోలు చేయాలని అనుకుంటున్నట్లు తన 'చిరు' కోరికను బయట పెట్టాడు పృథ్వీ ఆరేళ్ల కుమారుడు దక్ష్.

## బిచ్చగాడు కోటీశ్వరుడు

### 3 మేడలు, కారు, వడ్డీ వ్యాపారం




పుణ్యం వస్తుందనో, జాలిపడో మనం ధర్మం చేసే బిచ్చగాడు మనకంటే ధనవంతుడైతే? మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మంగీలాల్ అలాంటి బిచ్చగాడే. ఈయన ఆస్తుల చిట్టా చూసి అధికారుల కళ్లు బైర్లు కమ్మాయి. ఇండోర్‌ను బిచ్చగాళ్లు లేని నగరంగా మార్చడంలో భాగంగా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గుర్తించిన వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకు 6,500 మందిని గుర్తించి కౌన్సెలింగు చేశారు. ఈ క్రమంలో సరాఫ్ బజారు వద్ద చక్రాల బండిపై భిక్షాటన చేస్తున్న మంగీలాల్ అనే దివ్యాంగుడిని గుర్తించారు. అధికారుల విచారణలో దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి. మంగీలాల్‌కు ఇండోర్‌లో మూడు మేడలు ఉన్నాయి. ఇందులో ఒకటి దివ్యాంగుడని రెడ్‌క్రాస్ సొసైటీ నుంచి ఉచితంగా పొందినది. సరాఫ్ బజారులోని కొంతమంది బంగారం వర్తకులకు ఈయన వడ్డీలకు ఇచ్చాడు. ఇండోర్ దాటితే సొంత కారు స్విఫ్ట్ డిజైరు వాడుతాడు. దీనికి డ్రైవరు ఉన్నాడు. మూడు ఆటోలు కొని అద్దెలకు తిప్పుతున్నాడు. మంగీలాల్ గురించి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి దినేష్ మిశ్ర తెలిపారు.

## ఛాతీలోకి తూటా వెళ్లకుండా అడ్డుకున్న ఫోను

మధ్యప్రదేశ్‌లో ఆటోడ్రైవరు విద్యాసాగర్‌తో కొందరు యువకులు గొడవపడి కాల్పులు జరపగా.. పిస్తోలు నుంచి దూసుకొచ్చిన బుల్లెటును అతడి జేబులోని మొబైల్ ఫోను అడ్డుకొని ఓ ప్రాణాన్ని కాపాడింది. సత్నా జిల్లా కోల్‌గవా పోలీస్‌స్టేషను పరిధిలో శనివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. విద్యాసాగర్ ఆటో ఎదురుగా వచ్చిన బైకును స్వల్పంగా ఢీకొట్టింది. బైకుపై ఉన్న నలుగురు యువకులు వాగ్వాదానికి దిగారు. గొడవ ముదిరి ఆగ్రహంతో ఊగిపోయిన యువకులు విద్యాసాగర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి, తమ వద్ద ఉన్న పిస్తోలుతో కాల్పులు జరిపి పరారయ్యారు. ఒక బుల్లెటు విద్యాసాగర్ కాలుకు తగలగా, మరోటి నేరుగా ఛాతీ వైపు దూసుకొచ్చింది. ఈ బుల్లెటు జేబులోని ఫోనుకు తగిలి ఆగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గాయపడిన విద్యాసాగర్‌ను పోలీసులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. తనిష్క్‌సింగ్‌తోపాటు మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

## ల్యాండ్ అవుతుండగా ఊడిన టైరు



అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. వివరాల్లోకి వెళితే.. చికాగోలోని ఓహేర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఓర్లాండోకు సిబ్బందితో సహా 206 మంది ప్రయాణికులతో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ బయల్దేరింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా సాంకేతికలోపం తలెత్తడంతో ముందు టైరు ఊడి.. రన్‌వేపై పడింది. అప్రమత్తమైన పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో విమానానికి పెద్ద ప్రమాదం తప్పింది. అందులో నుంచి ప్రయాణికులను సురక్షితంగా దించేశామని, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు.

## నాలుగో ఏడాదీ తగ్గిన చైనా జనాభా

### 17% పడిపోయిన జననాల రేటు



చైనాలో వరుసగా నాలుగో ఏడాదీ జనాభా తగ్గుదల నమోదైంది. 2025 ఏడాది చివరికి చైనాలో 140.4 కోట్ల జనాభా ఉంది. 2024తో పోలిస్తే 30 లక్షల జనాభా తగ్గింది. ఈ గణాంకాలను చైనా ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. 2025 ఏడాది జననాల సంఖ్య కేవలం 79.2 లక్షలుగా నమోదు కాగా, ఇది 2024 జనాభా సంఖ్యతో పోలిస్తే 17% తక్కువ. ఇది ప్రతికూల అంశమని అక్కడి ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఆసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే చైనాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గుతోందన్నారు. చైనాలో ప్రజల జీవన వ్యయాలు బాగా పెరిగాయి. ముఖ్యంగా పిల్లల పెంపకం వ్యవహారం చాలా ఖరీదుగా మారింది. పిల్లలకు 18 ఏళ్ల వరకు చదువుకు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి సరాసరి 76 వేల డాలర్లు ఖర్చు అవుతున్నట్లు అంచనా. దీంతో చాలామంది యువత పెళ్లి చేసుకునేందుకు వెనకాడుతుండగా, పెళ్లయిన వారు పిల్లల్ని కనేందుకు ఆలోచిస్తున్నారు. యువతలో ఈ వైఖరి మార్చేందుకు చైనా ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. ప్రోత్సాహకాల్లో భాగంగా కండోమ్స్ సహా గర్భనిరోధక సాధనాలు, పలు వస్తువులపై 13 శాతం పన్ను విధిస్తూ విలువ ఆధారిత పన్ను చట్టాన్ని ఇప్పటికే సవరించింది. పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్‌గార్డెన్ వరకు), వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపును జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## కెమెరా ముందు మాట్లాడటానికి పిటిషన్లు వేయొద్దు



న్యాయ సంస్కరణలపై దాఖలైన పిటిషన్‌ను ఉద్దేశించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తంచేశారు. దానిని విచారించేందుకు నిరాకరించారు. న్యాయ సంస్కరణలను పర్యవేక్షించేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని కోరుతూ ఈ వ్యాజ్యం దాఖలైంది . అలాగే ప్రతి కేసు 12 నెలల్లో పరిష్కారం అయ్యేలా చూడాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై సీజేఐ స్పందిస్తూ.. ''న్యాయసంస్కరణల అంశమైతే.. దానికోసం మేం ఎవరినీ కోర్టు వరకు రానివ్వం. మీరు ఈ దేశాన్ని మార్చాలని అనుకుంటున్నారా..? అందుకోసం పిటిషన్ వేయాల్సిన అవసరం లేదు. ఒక లేఖ రాసి నాకు పంపండి. మీ సలహాలు ఏవైనా సరే రాసివ్వండి. అవి సాధ్యమో, కాదో మేం పరిశీలిస్తాం. బయట నిలబడి కెమెరా ముందు మాట్లాడటానికి పిటిషన్లు వేయొద్దు. ఇక, ప్రతి న్యాయస్థానం ఒక కేసులో 12 నెలల్లో తీర్పు చెప్పాలని మీరు కోరుతున్నారా..? మీకు అలాంటి కోర్టులు ఎన్నికావాలి..? అవి ఎక్కడి నుంచి వస్తాయి..?'' అని వ్యాఖ్యానించారు.

## పోలండ్ మంత్రికి జైశంకర్ చురకలు



పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీతో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.

సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్‌పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# ధర్మపురిలో ఉపాధి మేళాకు విశేష స్పందన

**ధర్మపురి, జనవరి 19 (వుదయం ప్రతినిధి):**



స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంత మైంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ధర్మపురి పరిసర ప్రాంతాల్లోని వివిధ గ్రామాల నుండి సుమారు 68 మంది విద్యార్థులు హాజరయ్యారు. అభ్యర్థుల నైపుణ్యాలను పరిశీలించిన అనంతరం, వివిధ సంస్థల్లో పనిచేసేందుకు 25 మందిని ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ నక్క సుదర్శన్ వెల్లడించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ లింగ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, కోరుట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోలెపల్లి సీతమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**



మండలం, ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోలేపల్లి సీతమ్మ, ఆనారోగ్యంతో మరణించగా, వారి పార్థివదేహానికి నివాళులర్పించి, అంతిమయాత్రలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,గ్రామ సర్పంచ్ లాలీమ్మ-హరిసింగ్, పాల్గొన్నారు. వారి వెంట మండల నాయకులు: రెంటలా గోవర్ధన్ రేడ్డి, మందాటి సుదర్శన్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి, పాల శ్రీను,లేక్కల సతీష్ రేడ్డి, డీజే శ్రీను, గుగులోత్ యాకుబ్, బండపెల్లి వెంకన్న, గుంట శ్రీను, రావుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: సి ఐ రేణుక రెడ్డి

**అందోల్ జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిఐ రేణుక రెడ్డి అన్నారు. సోమవారం అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అల్లాదుర్గంలో మెయిన్ రోడ్డు వద్ద రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు యువకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని, బైక్ పైన ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని కావునా అంతా జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాల న్నారు. ఈ కార్యక్రమ ంల ోఎస్ ఐ శంకర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత.. : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, జనవరి 19,(వుదయం ప్రతినిధి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆరఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరంవారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉన్నదని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నారాయణపేట నుంచే మొదలు

**నారాయణపేట జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన ( హైలెట్ ) సంక్షేమ పథకాల అమలును నారాయణపేట జిల్లా నుంచే శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొనారు. సోమవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మున్సిపాల్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోస్గి, మద్దూరు మున్సిపాలిటీల్లోనూ సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రారంభించడం జరిగింది చెప్పారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లోనూ ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా సంఘాల కు రూ.1.41 కోట్ల వడ్డీ లేని రుణాలు, పట్టణ మహిళలకు 7 వేల ఇందిరా మహిళా శక్తి చీరలు వచ్చాయని, వాటిని ప్రతి వార్డులో మహిళలకు పంపిణీ చేయాలని, రెండు రోజుల్లో అందరికి చీరలను పంపిణీ చేయించాలని కమిషనర్ నర్సయ్య ను కలెక్టర్ ఆదేశించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ను మొదటగా ఇక్కడే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని, ఇదే తరహాలో ప్రతీ జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు అని ఆమె తెలిపారు. నారాయణ పేటకు వెళ్ళి పెట్రోల్ బంక్ నిర్వహణ తీరు ను పరిశీలించాలని ఇతర జిల్లాల అధికారులకు సీఎం సూచించిన విషయాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. కోస్గి లో పెట్రోల్ బంక్ కావాలని అక్కడ మహిళలు కోరుతున్నారని చెప్పారు. ఒక్క పెట్రోల్ బంక్ మాత్రమే కాకుండా మహిళలు వ్యాపారం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రైస్ మిల్లులు, ఇతర చిన్న చిన్న బిజినెస్లు పెట్టుకునేందుకు అవసరమైన రుణాలు ఇవ్వడానికి, అనుమతులు మంజూరు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగిందని, పట్ట ణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అందరికి బిల్లులు క్లియర్ అయ్యాయని ఆమె తెలిపారు. ఇంకా ఇండ్లు లేని అర్హులైన వారికి కూడా మంజూరు చేస్తామని నిబంధనల మేరకు నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే భారీ మూల్యం

## సిద్దిపేటలో 12 మందికి లక్ష రూపాయల జరిమానా

## సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట, జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



సిద్దిపేట పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనల పట్ల పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రహదారి భద్రతను విస్మరించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన వారికి కోర్టు భారీ జరిమానాలను విధించింది. సోమవారం సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ సెంటర్, మరియు రాజీవ్ రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. అలాగే, ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులను సోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతా రావు ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితులకు కింది విధంగా జరిమానావిధించారు. మద్యం సేవించి వాహనం నడిపిన 08 మందికి రూ. 80,500/- జరిమానా, లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 04 గురికి (ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున) రూ. 20,000/- జరిమానా, మొత్తం జరిమానా సొమ్ము ₹ 1,00,500/ ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. "డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీనిని అరికట్టేందుకే మేము ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తున్నాం. మద్యం సేవించి పట్టుబడితే ₹ 10,000 వరకు జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, లైసెన్స్ కలిగి ఉండాలని" ఆయన హెచ్చరించారు.

# అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదు..జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 19(వుదయం జిల్లా ప్రతినిధి):**



జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్లు నిర్వహించరాదని తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్లకు వచ్చే రోగులకు వ్రాసే చీటీలో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , అదనపు ఎస్పీ నరేష్ కుమార్ డీఎంహెచ్ఓ డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను 3236700 రూపాయల చెక్కుల పంపిణీ, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలని ఉద్దేశంలో భాగంగా మహిళలకు ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి మహిళలు ఆర్థికంగా బలపరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు.మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సభ ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు,పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు అందరూ సమన్వయంతో చేయాల్సిందిగా సూచించారు. దీంతో పాటు గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందనం కార్యక్రమాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని తెలిపారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృ తిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యా శాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారికి కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం, ఆటంకం లేకుండా సంబంధిత విద్యుత్తు శాఖ అధికారులు ఇప్పటి నుంచే మరమ్మతులు, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్తు శాఖ జిల్లా అధికారికి సూచించారు. ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, అందించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, శానిటేషన్ తదితర ఏర్పాట్ల పై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిసూచించారు. ముఖ్య ప్రణాళికాధికారి నూతన పథకాలు, అమలవుతున్న కార్యక్రమాలపై సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ శాఖల శకటాలు ఏర్పాటు చేయాలని, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే విషయంలో ప్రభుత్వఅభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసిన వారిని, ఆర్థిక-సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల పట్ల చిత్తశుద్ధిచూపిన ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి ₹50 వేల జరిమానా

**గజ్వేల్, జనవరి 19 (వుదయం ప్రతినిధి)**

రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వారిపై గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సిద్ధిపేట జిల్లాగజ్వేల్ పట్టణంలో సోమవారం ప్రధాన రహదారులపై నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన వారికి కోర్టు భారీ జరిమానా విధించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనలు నడిపిన 05 గురికి తలా ₹10,000 చొప్పున మొత్తం ₹50,000 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన 09 మందికి ఒక్కొక్కరికి ₹5,000 వంతున ₹45,000 జరిమానా, మొత్తం వసూలు నిందితుల నుంచి కోర్టు సముదా యం సేకరించిన మొత్తం జరిమానా ₹95,000 వేల రూపాయలు.గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ఈ తీర్పు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ, ప్రాణ నష్టం నివారించడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని, ప్రతిరోజూ తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు. మద్యంసేవించి వాహనలు నడపడం మృత్యువును ఆహ్వానించడమే... నిబంధనలు పాటించండి సురక్షితంగా ఇంటికి చేరండి.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి 54 ఫిర్యాదుల స్వీకరణ

**గద్వాల జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు అందరు విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 54 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి జిల్లా అధికారులు తప్పనిసరిగ అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

## ముఖ్య అతిథిగా హాజరైన ధర్మపురి ఎస్సై జి.మహేష్

**ధర్మపురి, జనవరి 19(వుదయం ప్రతినిధి):**



యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం సిద్ధిస్తుందని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ జి. మహేష్ పేర్కొన్నారు. మండలం లోని తిమ్మాపూర్ - బూరుగుపల్లి గ్రామాల పరిధిలో కాంగ్రెస్ నాయకులు వావిలాల జగదీష్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ఘనంగా ముగిసిం ది. ఈ ముగింపు వేడుకలకు ఎస్సై మహేష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడతాయని ఉద్ఘాటించారు.క్రీడ లు క్రమశిక్షణను, జట్టు సభ్యుల మధ్య సమన్వయాన్ని నేర్పుతా యని తెలిపారు.గత ఏడు రోజు లుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ టోర్నీలో పలు జట్లు హోరాహో రీగా తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత నిలిచిన జట్టుకు, రన్నరప్ జట్లకు అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి హరీష్, జెపిఓ ఉదయ్ కుమార్, బూరుగు పల్లి సర్పంచ్ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి నవీన్, వెంగల్దాస్ శ్రీనివాస్, కదారి సంపత్ రెడ్డి, తిమ్మాపూర్ వార్డు సభ్యులు, గ్రామ యువకులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి.. సిఐటియు

**గజ్వేల్, జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను, విబిజీ రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోస్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా నాలుగు కొత్త కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. దీని వల్ల 12 గంటల పని భారం పడటమే కాకుండా, కార్మికుల భద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ 'విబిజీ రాంజీ' పథకం పేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారని, విద్యుత్ సవరణ చట్టం ప్రజలపై పెనుభారంగా మారుతుందని మండిపడ్డారు.ప్రజలు, కార్మికులు ఐక్యమై ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగా రెడ్డి, కుమార్, యాదగిరి, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం



**గద్వాల జనవరి 19 (వుదయం ప్రతినిధి)**

మహబూబ్నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఎస్ఎస్ సి, ఆర్ ఆర్ బి ఉద్యోగాలలో ప్రతిభ చాటేందుకు ఇచ్చే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణ కు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శిక్షణకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణకు జోగుళాంబ గద్వాల జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా tsstudycircle. co.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలో ప్రతిభ చాటి ఎంపికైన వారికి 5 నెలల పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, స్టడీ మెటీరియల్ తో పాటు ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 8977340006 నంబర్ లో సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సుషిత, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్

**సిద్దిపేట, జనవరి 19 (వుదయం ప్రతినిధి)**



సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ కే. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్తో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖాధికారులు తక్షణమే పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడంలో జాప్యం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 142 దరఖాస్తులు నమోదయ్యాయి అని తెలిపారు. అనంతరం గణతంత్ర వేడుకలకు ముందస్తు గా జిల్లా అధికారులతో కలెక్టర్ రిపబ్లిక్ డే వేడుకలపై ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. జనవరి 26 వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని ప్రతిబింబిచేలా శకటాల ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాటు ఉండాలి.పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు. వేడుకలకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరు ను నాశనం పట్టించింది ఈ తోడు దొంగలే..

## బిజెపిని విమర్శించే అర్హత ఎస్ఆర్ రెడ్డికి లేదు

**నారాయణపేట టౌన్ జనవరి 19 (వుదయం ప్రతినిధి)**

ఇద్దరు తోడు దొంగలతో ఉమ్మడి పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసింది బి ఆర్ ఎస్, కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ మండిపడ్డారు. సోమవారం నారాయణ పేట లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాసులు,జిల్లా ప్రధా న కార్యదర్శి లక్ష్మీశ్యామ్, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములుతో కలిసి మాట్లాడు తు కమిషన్ల కోసం తప్పిస్తే వారికి పాలమూరు జిల్లా ప్రజల కష్టాలు పట్టవని విమర్శిం చారు.అంతకు మించి జిల్లా కేంద్రాన్ని అన్ని రంగాల్లో విస్మ రించి ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కానీ జిల్లాకు అన్నివిదాల అన్యాయం చేసి ఎప్పుడూ ప్రజల సమస్యలు పట్టించుకొని మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్ రెడ్డి అప్పుడపుడు పత్రికతో మాట్లాడుతూ బిజెపి నీ నిందించడం పనిగా పెట్టు కున్నారని విమర్శించారు.బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను డి పి ఆర్ లేకుండా మొదలు పెట్టి 30 వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టి పంపిణీ కాల్వలు లేకుండా కమిషన్లు మెక్కి పాలమూ రు ను ఎడారి చేశారని అన్నారు.నారాయణ పేట పట్టణ విషయానికి వస్తే నాడు ఎస్ ఆర్ రెడ్డి పట్టణానికి వచ్చిన అభివృద్ధి పనులు తోడేస్తే నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే షాడో ఎమ్మెల్యేలు తూడ్చేస్తున్నారని అన్నా రు.ఇక్కడ ఏర్పాటు కావల సిన పనులను మొత్తం కొడం గల్ కు తరలించారని అన్నారు.బి ఆర్ ఎస్ కాంగ్రెస్ కలిసి 70 వేల జనాభా ఉన్న పట్ట ణంలో ప్రజలకు వైద్యం అంద కుండా ఆస్పత్రిని లేకుండా చేశారని అన్నారు.జిల్లా సాధనలో ఎస్ ఎస్ రెడ్డి ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు.బిజెపి కార్యకర్తలు రక్తం చిందిస్తే జిల్లా ఏర్పడిందని అన్నారు. ఇప్పుడేమో జిల్లా తొలగిస్తే అగ్గి రాజేస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్నాడని విమర్శిం చారు. నారాయణ పేట జోలికి ఎవరు వచ్చిన బిజెపి చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశా రు. ఇక్కడి నుంచి తరలించిన అన్ని అభివృద్ధి పనులను తిరిగి బిజెపి తీసుకువ స్తుందని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించే అర్హత ఎస్ ఆర్ రెడ్డి కి లేదని అన్నారు. బి జె పి ఎప్పుడూ ఎవ రితో కలవలేదని బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు ఏం ఐ ఎం తో జట్టు కట్టి రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నా యని అన్నారు.మీ కుటిల రాజకీయ నీతిని ప్రజలు గ్రహించారని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి నీ ప్రజలు గెలిపిస్తారని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

**వుదయం, గజ్వేల్:**



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు, ఆర్అండ్‌బీ కాలనీ పద్మావతి గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు మాఘ అమావాస్య సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామస్తులు, స్థానిక పెద్దలు, యువకుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రపాణి నేతృత్వంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ వీధులలో ఊరేగించి వేంకటేశ్వర సుదర్శన మూలమంత్ర ఆవాహనం, పూర్ణాహుతి క్రతువు ను నిర్వహించారు. అనంతరం అలంకరించిన వేదికపై శ్రీవేంకటేశ్వర స్వామి, పద్మావతి, అలివేలు మంగా దేవిల ఉత్సవ విగ్రహాలను ఆసీనులనుగావించి వేద మంత్రాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వనాల హోరు మధ్య వైదిక సాంప్రదాయంతో పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని మంగళగిరి అనంత కృష్ణ, మంగళగిరి కొండల్, తిరునగరి సత్యనారాయణ, లింగాలి వేద మంత్రాల మధ్య కళ్యాణ ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన దృశ్యాలు గ్రామం లోని ప్రజలు, భక్తులను కనివిందు చేశాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ తో పాటు గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యువతి, యువకులు, చిన్నపిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**వుదయం, ఖమ్మం :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కలెక్టర్ సందేశం తయారీ నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు కరాటే శిక్షణ పొందాలి



- సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ తరగతులు

**వుదయం, రాయపర్తి :**

మండలంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు తీర్మాలయపల్లి, కేజీ బీవీ, మైలారం, కొత్తూరు, రాయపర్తి, కాట్రపల్లి, పేర్కవేడు, కొలన్ పల్లి, సన్నూరు, కొండాపూర్, ఊకల్, సెల్ప్ డిపెన్స్ కరాటే శిక్షణ తరగతులు నిర్వహించారు. కరాటే సీనియర్ మాస్టర్ చిన్నాల కుమారస్వామి, రణధీర్, మేఘన ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సర్పంచ్, హెడ్ మాస్టర్లు బాలికలకు స్వయం రక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. బాలికలు కరాటే వంటి స్వయం రక్షణ విద్యను నేర్చుకోవాల్సిన అవసరం, దాని ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం, శారీరక దృఢత్వం ఎలా పెరుగుతాయో వివరించారు. ఈ సదవకాశాన్ని అందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాయపర్తి మండలం కరాటే ఇంచార్జి కుమారస్వామి మాస్టర్‌ని అభినందించారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద

**వుదయం, వర్ధన్నపేట :**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు స్పష్టం చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట పట్టణంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు రూ.122 సంఘాలకు 28 లక్షల 84వేల 141 విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళ సంఘాలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు.. మాట్లాడుతూమహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా వారు చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడతారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు తన వంతుగా అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి, రూ.200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైలు, మున్సిఫ్ కోర్టు, ఆర్డీవో కార్యాలయం, టౌన్ అభివృద్ధికి రూ.15 కోట్ల తోపాటు టీయూఐడీసీ నుంచి రూ.5 కోట్ల నిధులను వెచ్చిస్తున్నామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే వర్ధన్నపేట మున్సిపాలిటీ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్, వహీదా, టౌన్ స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు అర్రెల్లి లక్ష్మీ, సర్పంచ్లు చిటూరి రాజు, పఠాన్ రజాక్,బ్యాంక్ ప్రతినిధులు , టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి, పట్టణ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, అఫ్సర్, కొండేటి బాలకృష్ణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం





- ప్రభుత్వానికి మహిళల పట్ల అపారమైన గౌరవం ఉంది
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఉంది ప్రభుత్వం
- మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వుదయం జయశంకర్ భూపాలపల్లి :**

భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7 మరియు 26వ వార్డులలో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు, మహిళా సంఘాలకు కోటి రూపాయలు బ్యాంకు లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు అలాగే పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు గురిచేస్తున్నాయని ప్రజల రక్షణకు 3 కోట్ల రూపాయల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి మహిళల పట్ల అపారమైన గౌరవం ఉందని తమ అధికారం చేపట్టిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు. సంక్రాంతి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అర్హత ఆధారంగానే ఇస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసి బస్సులు, పెట్రోల్ బంకులు ఇస్తున్నామని తెలిపారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణలో గత 10 సంవత్సరాలు వెనుకబాటుకు గురైందని, ఉద్యోగాలు రాలేదని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టగానే గ్రూప్ 1,2, 3 వన్ ఉద్యోగాలతో శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్నివేళలో అండగా ఉంటుందన్నారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సమ్మక్క సారక్క దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, పేరు మార్పిడి సొంతింటి కలను సాకారం చేస్తామని తెలిపారు. అనంతరం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చుట్టూ అడవి ఉండటం అడవి జంతువులు కాలనీలోకి ప్రవేశించి ప్రజలను బయభ్రాంతులకు గురిచేసేవని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజల రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మురుగు మురుగు కాలువల నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి సహకరించాలని ఆయన సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసి బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు భూములు కేటాయిస్తే అట్టి భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి మహిళలకు ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల సంతోషమే ఈ రాష్ట్రానికి సుభిక్షమని తెలిపారు. ఆడబిడ్డలు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వెజిటేబుల్ మార్కెట్, బంజారా భవన్, అంబేద్కర్ భవన్, మున్సిపాలిటీలో సిసి రోడ్లు, మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, 664 కోట్ల రూపాయలతో భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్మాణ పనులు రెండు సంవత్సరాలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో 155 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఎం 14 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులు చేస్తున్నామని, 48 లక్షలుతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసామని, ఒక కోటి 10 లక్షలతో సింగరేణిలో సిటీస్కాన్ యంత్రం, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మూడు కోట్ల 44 లక్షలతో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 12 కోట్ల హెచ్డి ఎఫ్సి సి ఎస్ ఆర్ నిధులతో ఎం ఆర్ ఐ ఏర్పాటు చేసేసినట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గాంధీ నగర్ వద్ద 60 ఎకరాల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోటంచ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు 20 కోట్లతో పట్టణంలో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, విద్యుత్ లేని వార్డులు ఉండొద్దని స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో నీటి కొరత, కుక్కలు, కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన కూడళ్లు అభివృద్ధికి 12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీఓ కార్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. భూపాలపల్లి డిపోకు 20 నూతన బస్సులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన హయాంలో అభివృద్ధి చేయకపోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగనని ఆయన స్పష్టం చేశారు. 14 వేల కోట్ల భారం పడుతున్నా పేదవాళ్ల సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి వార్డుకు 20 చొప్పున 600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 53 కోట్ల రూపాయలతో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 కోట్లతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించి 200700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు స్పష్టం చేశారు. శిక్షణ కేంద్రం ద్వారా యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 కోట్లతో కమలాపూర్ నుండి నార్లపూర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, 6 కోట్లతో ఘనపురం రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలు బ్యాంక్ లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్ల లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ మహిళల సంఘాల ద్వారా కుట్టిస్తున్నామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎంపీడిఓ తరుణ్ ప్రసాద్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.

# పాలకవర్గం గ్రామస్తుల సహకారంతో సమస్యల పరిష్కారం

- మొదటి వార్డులోని సమస్యలను గుర్తిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు.

**వుదయం, ఖానాపురం:**



మండల హెడ్ క్వార్టర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలోని సమస్యలను ఒక్కొక్క వార్డువైజుగా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ఆయా వార్డు సభ్యుల ఆయా గ్రామస్తులు యువకులతో కలిసి సమస్యలను పరిష్కరించే విధంగా సర్పంచ్ పాలకవర్గం సంబంధిత అధికారులతో కలిసి పనిచేస్తామని గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని మొదటి వార్డు పెద్దమ్మగడ్డలోని గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ తోపాటు ఒకటో వార్డు సభ్యురాలు పల్నాటి నిర్మలశ్రీనివాస్, గ్రామ యువత, గ్రామస్తులతో కలిసి మొదటి వార్డులోని పలు సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాన్ని పాలకవర్గంతో, సంబంధిత అధికారులతో చర్చించి తొందరలోనే సమస్యలను పరిష్కరిస్తామని యువతకు గ్రామస్తులకు తెలుపుతూ, మొదటి వార్డులోని నిరుపయోగంగా ఉన్న మంచినీటి బావులలోని పేరుకపోయిన చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి నీటిని వాడుకునే విధంగా చేస్తామని అలాగే పోచమ్మ గుడికి వెళ్లే దారి అధ్వానంగా ఉండడం మధ్యలో కాలువ ఉండడం పోచమ్మ గుడికి వెళ్లడానికి గ్రామస్తులకు ఇబ్బందిగా ఉందని తెలుపుతూ, దారి నిర్మాణానికి మరియు కల్వటు వేయడానికి సంబంధిత అధికారులతో పాలకవర్గం చర్చించి తొందర్లోనే సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామని, అలాగే స్మశాన వాటిక వద్ద 11 కేవీ వైర్లను విద్యుత్ అధికారులతో మాట్లాడి తొలగించే ఏర్పాటు చేస్తామని, అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిరుపయోగంగా ఉండడంతో చెట్లు విపరీతంగా ఉండడంతో కోతుల బెడద ఎక్కువగా ఉందని కోతుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని గ్రామస్తులకు యువతకు తెలుపుతూ, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ యువత కమిటీ వేసుకోని గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర ముందుండాలని యువతకు నేను ఎప్పుడు వెన్నంటు ఉంటానని యువతకు సర్పంచి పిలుపునిచ్చారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామస్తులు యువత సర్పంచికి వార్డు సభ్యులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మొదటి వార్డులోని యువత గ్రామస్తులు సర్పంచ్ని వార్డు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుల్లపెల్లి విజయ్, వివిధ పార్టీల నాయకులు రైతులు గ్రామస్తులు నామాల రవి, ఓర్సు రవి, కామని రవీందర్, నామాల రాజన్న, గ్రామ యూత్ నామాల విజయ్, కుమార్, వనపర్తి సతీష్, బొంత సురేందర్, మేరుగు రాజేష్, కొత్తూరు సదానందం, మేరుగు శోభన్, జ్యోతుల నగేష్ పాల్గొన్నారు.

# వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి



- జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు యువతకు ప్రజలకు అవగాహన.
- ఎస్ఐ రఘుపతి.

**వుదయం, ఖానాపురం:**

జాతీయ రహదారులపై వెళ్లేటప్పుడు ప్రజలు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి ప్రజలకు యువతకు వాహనదారులకు తెలిపారు.జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా మండలంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైవర్లకు యువతకు ప్రజలకు పలు అంశాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెసరు రాణిగోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగ్ సుధాకర్, వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజక యువతకు సన్మానం



**వుదయం, సిద్దిపేట:**

సిద్దిపేట జిల్లా: జిల్లా పరిధిలోని రజక జాతి బిడ్డల మధ్య నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానిస్తూ ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సన్మానోత్సవం తుమ్మలపల్లి నారాయణ (రిటైర్డ్ ఏసిపి) ఆధ్వర్యంలో జరిగినది.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజ్ రాములు ఆధ్వర్యంలో. విజయ్, గణేష్, కల్లెపల్లి శ్రీనివాస్, ముత్యాల నరసయ్య, వెంకట నరసయ్య, రాములు గారి శ్రీధర్, బసవ రాజ్ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరి నేతృత్వంలో సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన స్థానిక ప్రతినిధులను సన్మానిస్తూ, వారి సేవా చైతన్యాన్ని ప్రోత్సహించడం, సమాజ సేవలో మరింత నిబద్ధత చూపించేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. సన్మాన కార్యక్రమాలు గ్రామ పంచాయతీ విభాగంలో సానుకూల ప్రతిస్పందనకు దారి తీసినట్లు పాల్గొనేవారు తెలిపారు.ఈ కార్యక్రమం స్థానికులు మరియు ప్రముఖులు ఉత్సాహంగా అభినందనలు తెలిపి, సమాజంలో యువతా నాయకత్వాన్ని స్ఫూర్తిదాయకంగా మాన్యము చేసినట్లు పేర్కొన్నారు.

# సర్పంచ్‌ల సన్మానం

**వుదయం, జయశంకర్ భూపాలపల్లి:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరిత నివాసంలో, అన్నారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్, చంద్రుపల్లి గ్రామ సర్పంచ్ గురుసింగ్ బాపు, పలుగుల గ్రామ సర్పంచ్ విజయలక్ష్మిలను సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా మద్దులపల్లి సర్పంచ్ సరిత తన నివాసంలో వారికి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.పరస్పర సహకారంతో గ్రామాల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పిట్ట గద్దె నిర్మించిన డాక్టర్ సాధు రోహిత్

**వుదయం, పరకాల :**



పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పుట్ట రాజేశ్వరి మృతి చెందగా, ఆమె జ్ఞాపకార్థం ఆమె మనవడు పరకాల పట్టణ ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సాధు రోహిత్ అమ్మమ్మ పై తనకున్న అపారమైన ప్రేమను చాటుకున్నారు. లక్ష్మీపురం గ్రామంలో పక్షులకు అందుబాటులో ఉండేలా పిట్టగద్దె నిర్మించి గ్రామానికి అంకితం చేశారు. స్మశాన వాటికలో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న డాక్టర్ రోహిత్, తన అమ్మమ్మ జ్ఞాపకార్థం ఈ పిట్టగద్దెను నిర్మించినట్లు తెలిపారు.అమ్మమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి ఉపయోగపడే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినందుకు గ్రామస్తులు డాక్టర్ సాధు రోహిత్‌ను అభినందించారు.

# శిక్షణలో పాల్గొన్న మహాదేవపూర్ సర్పంచ్‌లు




**వుదయం, జయశంకర్ భూపాలపల్లి :**

సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ నేతృత్వంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలో గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేయకుండా పంచాయతీరాజ్ చట్టంపై సర్పంచ్ పదవి బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్లో ఏర్పాటుచేసిన సర్పంచ్ ల శిక్షణ తరగతుల్లో మహాదేవపూర్ మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు హసీనా భానో అక్బర్ ఖాన్,సమ్మిరెడ్డి,ఆకుల రాజయ్య, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, మేకల శంకరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, నీర్ల ప్రభాకర్, గురుసింగబాబు, రాజయ్య,సరిత,విజయలక్ష్మి, పర్సబోయిన నిర్మలదేవి,మోతే నీలరాణి, సంజీవరెడ్డి, గట్టయ్య,తోపాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భార్యపై కత్తితో దాడి

- గొంతు కోసి హత్య చేసిన భర్త
- అడ్డుకోబోయిన కూతురుపైనా దాడి

**వుదయం, సిద్దిపేట :**



కట్టుకున్న భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన సిద్దిపేట జిల్లా ఆదర్శ నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లయ్య, శ్రీలత అనే దంపతులు సిద్దిపేటలోని ఆదర్శ నగర్‌లో నివాసం ఉంటున్నారు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఇరువురి మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో కోపంతో ఊగిపోయిన భర్త భార్య శ్రీలత (32) పై గొంతు కోశాడు. ఈ దాడిలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఇదే సమయంలో అడ్డుకోవడానికి యత్నించిన కూతురు అర్చన (16)ను రోకలి బండతో దాడి చేయడంతో ఆమెకు గాయాలయ్యాయి. ఈ దాడిలో ఎల్లయ్య కూడా గాయపడ్డాడు. దాడి తరువాత, భర్త ఎల్లయ్య, కూతరు అర్చనను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట రెండవ వార్షికోత్సవం



- సిద్దిపేటలో సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం

**వుదయం, సిద్దిపేట:**

అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరిగిన రెండవ వార్షికోత్సవం సందర్భంగా సిద్దిపేటలో సీతారామ చంద్ర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు లక్ష్మీనాథం తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో 39 వ వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు, శివ్వ కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు దుకాణాల సముదాయం ఆధ్వర్యంలో ఈ బృహత్కార్యం నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు కార్యక్రమ కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 గురువారం రోజున ఉదయం 10 గంటలకు సుభాష్ రోడ్ లోని శివ్వ కాంప్లెక్స్ ముందర స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నామన్నారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు శరవయ్య, రవీందర్, చంద్రశేఖర్, మహేష్, చావల్ సింగ్ పలువురు పాల్గొన్నారు

# చేతిపంపులకు మరమ్మతులు



- గ్రామ సర్పంచ్ గొంది సుజాత

**వుదయం, ఖానాపురం:**

మండలంలోని మంగళవారపేట గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను బోరింగ్ మెకానిక్ తో మరమతులు చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గొంది సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూషబోయిన రాజుయాదవ్, బోరింగ్ మెకానిక్ ముడుసు రమేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ మహాసభలను జయప్రదం చేయండి



- మహాసభల ఆహ్వాన సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీ
- రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**వుదయం, ఖమ్మం :**

పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు వి.మనోహర్, రాజు, రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీ పిలుపునిచ్చారు. ఈ నెల 23 నుంచి ఖమ్మంలో జరుగనున్న పీడీఎస్‌యూ మహాసభల సందర్భంగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 23 శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు కళాక్షేత్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అంతకుముందు జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు భారీ విద్యార్థి ప్రదర్శన ఉంటుందని వారు వెల్లడించారు. ఈ సభలకు వక్తలుగా పి.రంగారావు, గుమ్మడి నర్సయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. అలాగే 24, 25న ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, పరకాల ప్రభాకర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ఐవీ రమణ, ఎస్ఎల్ పద్మ తదితర విద్యావేత్తలు పాల్గొని విద్యారంగ అంశాలపై ప్రసంగిస్తారని వారు తెలియజేశారు. పీడీఎస్‌యూ మహాసభలను విజయవంతం కావాలని వారు కోరారు. మీడియా సమావేశంలో ఆహ్వాన సంఘం బాధ్యులు రాయల రవికుమార్, ఎస్ విజయ్, ఆవుల వెంకటేశ్వర్లు, కోశాధికారి అశోక్, సీవై పుల్లయ్య, జి.రామయ్య, కొల్లేటి నాగేశ్వరరావు, ఝాన్సీ, శోభ, కే.శ్రీను, ఇమ్మడి వెంకటేశ్వర్లు, భరత్, ధరణి, కృష్ణ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, యశ్వంత్, హరి చంద్రప్రసాద్, రఘు, సురేష్, సాదీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే రేవూరి రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- పాల శీతలీకరణ కేంద్ర శంకుస్థాపన
- హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వుదయం, పరకాల :**

మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండల కేంద్రంలో నిర్మిస్తున్న పాల శీతలీకరణ కేంద్ర (బీఎంసీ) భవనాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళల కోసం మహిళలతో ఏర్పడిన పరకాల ఇందిరా మహిళా డెయిరీ అని.. రాజకీయాలకు అతీతంగా డెయిరీని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# మార్పు కోసమే 'వీబీజీ రామ్ జీ'

- బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం

**వుదయం, సిద్దిపేట :**



ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంస్కరణకు కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసమే అడ్డుపడుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. సోమవారం సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అందుకే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశంలో పేద ప్రజలకు మేలు చేసే విధంగా అనేక సంక్షేమ పథకాలు, కొత్త చట్టాలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గతంలో ఉన్న 100 పని దినాలను ప్రధాని మోదీ 125 రోజులకు పెంచారని గుర్తుచేశారు. దీనివల్ల కాంగ్రెస్ నాయకులకు ఏం నష్టం వస్తుందో వారు ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఈ పథకానికి రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తే, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 9 ఏళ్లలోనే అంతకుమించిన ఖర్చు చేసిందన్నారు. 'వీబీజీ రామ్ జీ' అనే పేరు కాంగ్రెస్‌ను కలవరపెడుతోందని, మహాత్మా గాంధీ కలలు కన్న రామరాజ్యం భావన కూడా కాంగ్రెస్‌కు నచ్చడం లేదని విమర్శించారు. గాంధీజీ సమాధిపై ఉండే 'హే రామ్' అనే పదం కూడా వారికి ఇష్టం లేదని వ్యాఖ్యానిస్తూ, కాంగ్రెస్ మైండ్ సెట్ పూర్తిగా సంకుచితమైందన్నారు. సమాజ మార్పు కోసమే 'వీబీజీ రామ్ జీ' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలపై స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండేళ్లలో ఒక్కో మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిధులు ఇచ్చిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ కింద నిధులు ఇచ్చిందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన రూ.1250 కోట్ల నిధులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నాసిరకం పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా అధికారంలో లేదని, కావున ఓటర్లు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తల శ్రమ, త్యాగాల మీద ఎదిగిన పార్టీ అని పేర్కొన్నారు.

# చెస్‌తో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది



- జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

**వుదయం, భూపాలపల్లి :**

చెస్ ఆడటం వలన ఆలోచన సామర్థ్యం పెరగడంతో, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, అథ్లెటిక్, చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్యలు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటలో గెలుపు ఓటమలు సహజమని, అత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. కాగా ఈ టోర్నమెంట్‌లో 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు మొత్తం 6 రౌండ్ లలో పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి విశ్వజిత్ సాయి రూ.10000లు, రెండో బహుమతి అభిషేక్ రూ.5000 లు, మూడో బహుమతి రూ3000లు మధు శ్రీ గెలుచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌటాం రవి పటేల్, ఉపాధ్యక్షులు గంట దేవదాస్, ముద్దం బాపు, ప్రధాన కార్యదర్శి బిరెల్లి మహేష్, కోశాధికారి ఎస్ కే అసిఫ్, ముఖ్యసలహాదారుడు కుంభం రమేష్, కార్యదర్శులు కడారి విక్రమ్, ప్రకాష్, ఆత్మకూరి కుమార్, మరపాక రాజేంద్ర ప్రసాద్, ఈ సీ మెంబర్స్ ఓదెలు, పాషా, మురళి, రాంనారాయణ,శ్రీరాములు, కిరణ్, సీఎహ్ మల్లేష్, ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, మహేష్‌రెడ్డి, డాక్టర్ ప్రధాన్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు,రాష్ట్ర ప్రధాన కోచ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారిగా పురుషోత్తం రెడ్డి



**వుదయం, జయశంకర్ భూపాలపల్లి :**

మహాదేవపూర్ మండల విద్యాధికారిగా పురుషోత్తం రెడ్డి ని నియమించినట్లు సోమవారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు మహాదేవపూర్ మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న బాల్నే ప్రకాష్ బాబు మెడికల్ లీవ్ పై వెళ్లడంతో మండలంలోని సూరారం గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తం రెడ్డిని ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిగా నియమించినట్లు ఆర్. జె.డి. సత్యనారాయణ రెడ్డి తో పాటు భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. మహాదేవపూర్ ఎంఈఓ గా పురుషోత్తం రెడ్డి నియామకం కావడంతో పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# కొనకళ్ల అంకితకు ఘన సన్మానం



- శుభాకాంక్షలు తెలియజేసిన సోయం వీరభద్రం

**వుదయం, దమ్మపేట :**

ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తిరుమలకుంటకు కొనకళ్ల అంకితను బీఆర్ఎస్ అశ్వరావుపేట నియోజకవర్గ నాయకుడు సోయం వీరభద్రం శుభాకాంక్షలు తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన కొనకళ్ల అంకిత ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంపై బీఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంకితతోపాటు తల్లిదండ్రులు విజయలక్ష్మికొనకళ్ల శ్రీనివాసరావులను శాలువాతో సన్మానించారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ...

బీఆర్ఎస్ అశ్వరావుపేట మండలం అధ్యక్షుడు జుజ్జూరి వెంకన్నబాబును బీఆర్ఎస్ అశ్వరావుపేట నియోజకవర్గ నాయకుడు సోయం వీరభద్రం పరామర్శించారు. అలాగే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తిరుమలకుంట గ్రామ పంచాయతీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోయిన మాడి ముత్యాలరావుతో మాట్లాడారు. ఆయనకు మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బొల్లికొండ చెన్నారావు, జుజ్జూరి సత్యనారాయణ, పార్టీ యువజన నాయకులు పానుగంటి చెన్నారావు, దాసరి రాజా, సిరిబత్తుల శ్రీనివాసరావు, కోర్సా జోగారావు, పోతురాజు, మోడియం పుల్లయ్య, కుర్సం వెంకటేష్, డెరంగుల చిన్నబాబు, రామకృష్ణ, మడకం ముత్యాలరావు, మధులత, మాడి సీత, వాడే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి పేదల సంస్థ అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వుదయం జయశంకర్ భూపాలపల్లి:**



ఆర్టిసి పేదల సంస్థ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో 3 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్సు షెల్టర్ నిర్మాణపనులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకేర్త్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోలు 341 బస్టాండ్లు ఉన్నాయని రోజుకు 10 వేల బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రతి రోజు 35 లక్షల కిమి ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి గ్రామానికి బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 బస్సులు, 3 వేల మందికి పైగా సిబ్బంది ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లతో బస్టాండ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2012 తదుపరి ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయలేదని తాము అధికారం చేపట్టిన తర్వాత నూతన బస్సులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆర్థిక సంక్షేమం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీని ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో సంస్థను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీ మనందరి సంస్థఅని దీనికి ఓనర్లు ఎవరూ ఉండరని ప్రజలే ఓనర్లు అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ తదుపరి మేడారంలో మొట్టమొదటిసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. సారలమ్మ సమ్మక్క తల్లుల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రేగొండ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సెంటర్ ఏర్పాటు చేయటం ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణం వల్ల చిట్యాల, మొగల్లపల్లి, గోరికొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. 2009లో నియోజకవర్గం ఏర్పడిన నుంచి బస్టాండ్ కావాలని ఎన్నో ప్రయత్నాలు జరిగినప్పటికీ నెరవేర్లేదని తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినట్లు తెలిపారు. ఈ బస్టాండ్ లో బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 3.75 కోట్లతో నిర్మించిన ఈ బస్టాండ్ ప్రజలకు అందుబాటులోకి రానుండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ ఈడీ సలోమన్, ఆర్ఎం విజయభాను డిఎం హిందూ, ఆర్టిఓ సంధాని, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి





- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**వుదయం, సిద్దిపేట:**

గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు సర్పంచులకు దేవుడు ఒక సువర్ణ అవకాశాన్ని ఇచ్చాడని, దీనిని పవిత్రంగా భావించి అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (NAC) కేంద్రంలో, పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ (RGSA & TGIRD) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచుల 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఏ పనులు చేయాలి, ఎలా చేయాలి అనే అంశాలపై అవగాహన పెంచుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, సి.సి. రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లో 'డ్రై డే' కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పంచాయతీ నిధులను ఖర్చు చేసేటప్పుడు వార్డు సభ్యుల భాగస్వామ్యంతో, పంచాయతీ తీర్మానాల ఆధారంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మహిళా సర్పంచులకు సూచన: మహిళా సర్పంచులు తమ అధికారాలను భర్తలకు అప్పగించకుండా, స్వయంగా పరిపాలనా అంశాలపై శ్రద్ధ వహించి నేర్చుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గుర్తింపు పొందేలా పనిచేయాలి: ప్రజలు ఎప్పుడూ గమనిస్తుంటారని, పది కాలాల పాటు గుర్తుండిపోయేలా, పది మందికి ఉపయోగపడేలా పనులు చేసి జిల్లాలోనే ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం గ్రామంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డి.పి.ఓ వినోద్ కుమార్, ఇతర అధికారులు మరియు సర్పంచులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కలిసిన పెద్ద తండా సర్పంచ్, ఉప సర్పంచ్



**వుదయం, గీసుగొండ :**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను సోమవారం సంగెం మండలం పెద్దతండా సర్పంచ్ గుగులోతు వినోద, ఉప సర్పంచ్ రవీందర్ నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేశారు. గీసుగొండ మండలం గంగాదేవిపల్లిలో గ్రామపంచాయతీ ఓరియంటేషన్ శిక్షణ శిబిరంలో కలిశారు. గ్రామల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, రాబోయే రోజుల్లో అందరినీ కలుపుకొని గ్రామంలో డెవలప్‌మెంట్ చేసే బాధ్యత మీపై ఉందని కలెక్టర్ సత్య శారద సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు పాల్గొన్నారు. ఫొటో రైటప్.. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సర్పంచ్ గుగులోతు వినోద

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వుదయం, జయశంకర్ భూపాలపల్లి :**



సర్పంచులు ఐదేళ్లు విజయవంతంగా పనిచేసి ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో ప్రజల మన్నులు పొందాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల సర్పంచులకు 5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గౌరవాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మీ ఊరికి మీరే అభివృద్ధి ప్రదాతలని ఎలాంటి వత్తిడిలు, విభేదాలకు తావులేకుండా ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడాలని సూచించారు. సర్పంచులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజలు మెచ్చేలా సేవలందించి మన్నులు పొందాలని సూచించారు. గ్రామ సమస్యలు సర్పంచ్‌లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధే మీ ధ్యేయం కావాలని సూచించారు. పదవులు కోసం కాకుండా అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని, ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో పెత్తనం చేయొద్దని, అధికారాన్ని అభివృద్ధి సంక్షేమానికి వినియోగించాలని ఆయన తెలిపారు. అదేక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచులు యొక్క బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామాలు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామాలే పట్టణాలను పట్టుకొమ్మలని తెలిపారు. సర్పంచులు టీం వర్క్ గా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచులే కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మీ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల జాతరకు సర్వం సిద్ధం చేయండి

- మంత్రి అడ్లూరి
- భక్తుల సౌకర్యమే మా బాధ్యత..
- జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి!
- సమ్మక్క-సారలమ్మ జాతరపై
- మంత్రి సమీక్ష: అధికారులకు కీలక ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో జాతర పనుల పరిశీలన
- లోపాలకు తావులేకుండా పనులు వేగవంతం చేయాలి

**వుదయం, ధర్మపురి:**





ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోం దని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. భక్తుల సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యం రెండు ఏళ్లకోసారి వచ్చే వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, బోరు బావులు, తాత్కా లిక నీటి ట్యాంకుల ద్వారా నిరంతర సరఫరా, జాతర ప్రాంగణాల్లో విద్యుత్ అంత రాయం కలగకుండా చర్యలు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ, వైద్య శిబిరాల ఏర్పాటు. భక్తుల రాక పోకలకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యాల మెరుగుదల. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీకోయ.శ్రీహర్ష తో కలిసి మంత్రి జాతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మారం మండలంలోని సుమారు 8 గ్రామాల్లో అమ్మవార్ల జాతరలు జరుగుతున్నందున, అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఏ చిన్న లోటుపాట్లు తలెత్తకుండా జాతరను విజయ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయనేత్రం క్యాలెండర్ ఆవిష్కరణ



**వుదయం, ఖమ్మం :**

న్యాయనేత్రం సంస్థ తొలి క్యాలెండర్‌ను జిల్లా జడ్జి జి.రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయనేత్రం సంస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. న్యాయనేత్రం పబ్లికేషన్ నుంచి రానున్న పుస్తకాలు, యూట్యూబ్ ఛానల్, న్యాయనేత్రం వెబ్‌సైట్ ద్వారా న్యాయసంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇటు న్యాయవాద వృత్తిలో ఉన్న వారితో బాటు సామాన్య ప్రజలకు కూడా అందిస్తున్నట్టు న్యాయనేత్రం చైర్మన్ అయితగాని జనార్దన్ తెలిపారు. సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని కార్యక్రమానికి హాజరైన సీనియర్ న్యాయవాదులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ముఖ్య పాలనాధికారి సంజయ్ షెట్కర్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి గద్దల దిలీప్, స్పోర్ట్స్ సెక్రటరీ కె.వి.వి లక్ష్మి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు ఓరుగంటి శేషగిరి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర బాధ్యులు పొట్లపల్లి విప్లవ కుమార్‌తో బాటు సీనియర్ న్యాయవాదులు రావుల వెంకట్, అంబేడ్కర్, శ్రీనాథ్, న్యాయనేత్రం బాధ్యులు కోటేరు స్పందన రెడ్డి, బాసిపొంగు కవిత, ధర్మసోత్ ప్రమీల, అయితగాని అక్షర తదితరులున్నారు.



# రైల్వే భద్రతపై సమీక్ష

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**వుదయం,హైదరాబాద్:** రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గారు సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో సోమవారం నిర్వహించిన ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైళ్లు సజావుగా నడపడానికి ట్రాక్ నిర్వహణ పనులు జరిగే ప్రదేశాలు/ప్రాంతాలలో భద్రతను నిర్ధారించడం మరియు రైలు కార్యకలాపాలలో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండటం మరియు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా వారు పాటించడంపై సమీక్షించారు. జనరల్ మేనేజర్ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతపై జరిగిన చర్చ సందర్భంగా, సాధారణ ప్రజలు రైల్వే ట్రాక్‌లను దాటవద్దని విజ్ఞప్తి చేశారు. జనరల్ మేనేజర్ జోన్ వ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా చర్యలపై ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. భద్రతను మెరుగుపరచడానికి రైళ్లలోని విద్యుత్ పరికరాల భద్రతపై జోన్ వ్యాప్తంగా నిర్వహించిన భద్రతా తనిఖీలను కూడా ఆయన సమీక్షించారు. అధికారులు అగ్నిమాపక భద్రతకు సంబంధించి మరియు ఎఫ్.ఎస్.డి.ఎస్ (ఫైర్ అండ్ స్మోక్ డిటెక్షన్ సిస్టమ్) పనితీరుపై జోన్‌లో చేపట్టిన ప్రత్యేక భద్రతా డ్రైవ్‌ల గురించి జనరల్ మేనేజర్‌కు వివరించారు. ఈ డ్రైవ్‌లను ముందుముందు కొనసాగించాలని ఆయన డి.ఆర్.ఏంలను ఆదేశించారు మరియు రైళ్ల లోపల మరియు స్టేషన్ ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలకు సంబంధించిన ముందస్తు జాగ్రత్త బోర్డులను ప్రముఖంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రయాణీకులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రయాణీకులకు అప్రమత్తతపై అవగాహన కల్పించాలని సూచించారు. అగ్నిమాపక యంత్రాలు మరియు పొగ గుర్తింపు పరికరాలు వంటి అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను అవసరాల మేర కొనుగోలు చేయడంలో చురుకైన ప్రణాళికలు రూపొందించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలను గమనించినట్లయితే వాటిని క్షణమే పరిష్కరిస్తూ అసాధారణ సంఘటనలు జరుగకుండా నివారించడానికి సకాలంలో దోహదపడాలని జనరల్ మేనేజర్ అధికారులు/సిబ్బందిని ఆదేశించారు.

## బిల్లులు చెల్లించలేదని పాఠశాల భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్

- 'మన ఊరు-మన బడి' బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ నిరసన
- నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరులో ప్రభుత్వ పాఠశాలకు తాళం
- రెండేళ్లుగా బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్ ఆవేదన
- తాళం వేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు
- నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరులో ప్రభుత్వ పాఠశాలకు తాళం
- రెండేళ్లుగా బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్ ఆవేదన
- తాళం వేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు

'మన ఊరుమన బడి' పథకం కింద నిర్మించిన పాఠశాల భవనానికి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఓ కాంట్రాక్టర్ దానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... సురేశ్ అనే కాంట్రాక్టర్ 'మన ఊరుమన బడి' కార్యక్రమంలో భాగంగా రెండేళ్ల క్రితం ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించారు. అయితే, ఇప్పటివరకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు. లక్షల రూపాయల అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా పాఠశాల భవనానికి తాళం వేశారు. వెంటనే బిల్లులు చెల్లించి తమను ఆదుకోవాలని సురేశ్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ గేటుకు తాళం వేయడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం





- కాగజ్ నగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- మంత్రి జూపల్లి కృష్ణారావు.

**వుదయం, ఆసిఫాబాద్:** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్నగర్ పట్టణంలో వంద పడకల ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరుగుతుందని, అందులో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, వంట గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇందిరా కాంతి మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కాగజ్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఏడాదికి 20 కోట్లు కేటాయించాలన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని, 200 కోట్ల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ,ఐటి కళాశాలను స్థాపించాలని, కేంద్రీయ విద్యాలయానికి భూ బదలాయింపు చేయాలని కోరారు.అనంతరం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని, ఇక్కడ నివసిస్తున్న పేద గిరిజనులకు పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని కోరారు. కాగజ్నగర్ మున్సిపాలిటీకి కోట్ల అధిరూపాయల నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను చాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ,జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ,సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డిఎఫ్ఓ నీరజ్ కుమార్ టీ బ్రేవాల్, డి ఎమ్ హెచ్ ఓ సీతారాం, జిల్లా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన

**వుదయం, నిజాంసాగర్:** తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్ తన పోలీసు బందంతో కలిసి నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి నుండి పిట్లం వైపు వెళ్ళే రహదారి వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలానిబాబా దర్గా సమీపంలో గల మూల మలుపు వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందునా ప్రమాదాల నివారణ కొరకు అరైజ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా



రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను, ముళ్ళ పొదలను జేసీబీ సహాయంతో తొలగింపజేశారు. అదేవిధంగా ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భోగ శ్రావణి ని కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



**వుదయం జగిత్యాల :** జగిత్యాల పట్టణ పోచమ్మ వాడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం అధ్యక్షులు కోరుకంటి రాము ప్రధాన కార్యదర్శి తునికి సదాచారి కార్యవర్గ సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ని మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోరుకంటి రాము వేణు గోపాల్ సుదర్శన్ రమణాచారి నారాయణ సత్తయ్య కోరుకంటి శ్రీనివాస్ కోరుకంటి రవి నగసముద్రం రాజశేఖర్ బాలేపు బాలాజీ వేములవాడ సుదర్శన్ కొత్తపల్లి విశ్వంభర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాళ్లపల్లి రమేష్ గౌడ్

**వుదయం, జైపూర్:** అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ABJPF) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ కీలక నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో రమేష్ గౌడ్ అందిస్తున్న సేవలను, జర్నలిస్టుల సమస్యలపై ఆయనకున్న అవగాహనను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది. జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర



కమిటీ సభ్యులు, మీడియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ చైర్మన్, ఇసంపెల్లి వేణు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగిసుధాకర్, అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొడక్షన్స్ ఫోర్స్ రాష్ట్ర చైర్మన్ చుంచు కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్, మరియు తోటి జర్నలిస్ట్ మిత్రులకు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ గౌడ్ నియామకం పట్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఆర్కేపి లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో మహిళలకు పెద్దపీట
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**వుదయం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలో ని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళా శక్తి సంఘాల సంబరాలకు ముఖ్య అతిథులుగా కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్వయం సహాయక మహిళ సంఘాల మహిళలకు 1.71కోట్ల బ్యాంకు లింకేజీ ఋణాలను ఆయన అందజేశారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేలా మహిళ స్వయం సహాయ సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్ లకు కల్పిస్తామని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత క్యాతనపల్లి మున్సిపల్ లో 35 కోట్లతో సీసీరోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.గత బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలు పట్టణాల్లో ఏమి అభివృద్ధ జరగలేదని అన్నారు.కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు లు చేపట్టారని,క్యాతనపల్లి లో 16 వందల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, క్యాతనపల్లి మున్సిపాలిటీ లో అర్హులైన పేదలకు 150 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలకు చకచకా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్రా విజయేందిర బోయ

**వుదయం,మహబూబ్ నగర్ :** జనవరి 26 నగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిఅధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను చేయాలని అర్.డి.ఓ ను ఆదేశించారు. వేదిక వద్ద త్రాగు నీరు,పారిశుధ్యం నిర్వహణ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.సౌండ్, సిస్టం ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను ఆదేశించారు.వివిధ శాఖల అభివృద్ధి ప్రగతి నివేదికలు ముఖ్య అతిథి సందేశం కొరకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందచేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని డి.అర్.ఓ కలెక్టరేట్ ఏ.ఓ.ను ఆదేశించారు.పోలీస్ గౌరవ వందనం పోలీస్ శాఖ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి. ఈ . ఓ.ను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 ను వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.అగ్ని ప్రమాద నివారణకు అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద చేయుటకు వివిధ శాఖల అధికారులు ఈ నెల 21 లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితా అంద చేయాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు అప్పగించినబాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.

## శత శాతం ఉత్తీర్ణత సాధించాలి



- త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు జరగాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**(వుదయం, పాపన్నపేట:** కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల పాఠాల బోధన,ఎలా చదువుతున్నారు. హాజరు ఎలా ఉందని అడిగారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టు లలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి,నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్యం,హౌసింగ్ ఏఈ అరుణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఖోఖో లో కుర్తివాడకు ప్రథమ స్థానం



**వుదయం, పాపన్నపేట :** సంగారెడ్డిలోని డా. బీఆర్ అంబేడ్కర్ మైదానంలో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన "సంసద్ ఖేల్ మహోత్సవ్ 2026" క్రీడా పోటీల్లో కుర్తివాడ యువకులు సత్తా చాటారు. ఖోఖో విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, ట్రోఫీతో పాటు రూ.25,000 రివార్డును కైవసం చేసుకున్నారు. ట్రోఫీ మరియు రూ.25,000 చెక్కును మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పోటీల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 1517 ఏళ్ల లోపు వయస్సు గల క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన క్రీడాకారులు దినేష్ గౌడ్ (కెప్టెన్), అనిల్ పెంటయ్య, నవదీప్, రితీష్, మహేష్, జెట్సన్, ప్రవీణ్, ప్రదీప్, జస్వంత్, శివానంద, ఆంజనేయులు, ఆకాష్, వంశీ, రఘునాథ్, విజయ్ (కోచ్), హరీష్ (కోచ్) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలవడం పట్ల గ్రామస్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




- జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయా

**వుదయం, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ నందు 5 నెలల ఉచిత శిక్షణకు గ్రూప్ 1,2,3,4,బ్యాంకింగ్, ఎస్ ఎస్ సి, ఆర్ ఆర్ బి సంబంధించిన కరపత్రాలను సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో డిగ్రీ అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అభ్యర్థులు ఈనెల 30లోగా వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు శిక్షణకు ఎంపికైన వారికి 5నెలల వరకు ఉచిత హాస్టల్ వసతి ఉంటుందన్నారు.శిక్షణ కాలం 150 రోజులలో 600 సెషన్లు (900 గంటల) నాణ్యమైన బి తరగతుల భోదన,2500 విలువైన స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్, అందించబడును. మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్లో గత రెండు సంవత్సరాలలో 2023 24 లో 42 ఉద్యోగాలు, 202425 లో 52 ఉద్యోగాలు సాధించారు. కావున ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ ను వినియోగించుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి డి.సునీత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు.పూర్తి వివరాలకు 8977340006, 8309657774 సంప్రదించాలని వారు కోరారు.







# కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో అగ్ని గుండాల ప్రవేశాలు

- పసుపుధనంతో నిండిన ఆలయం

**వుదయం, సిద్దిపేట :** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లిలోని ప్రసిద్ధ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం భక్తిశ్రద్ధలతో వెల్లివిరిసింది.స్వామివారి జాతర నేపథ్యంలో నిర్వహించిన అగ్ని గుండాల ప్రవేశాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిప్పుల గుండాలను భక్తులు ధైర్యంగా తొక్కుతూ, “శ్రీ మల్లికార్జున స్వామి జై” అనే నినాదాలతో స్వామివారి శరణు కోరారు. అగ్ని గుండాల్లో ప్రవేశించిన భక్తుల ఆర్తనాదాలు, భక్తి భావాలు ఆలయ ప్రాంగణమంతా మార్మోగాయి. తమ కష్టాలను, కోరికలను స్వామివారి ముందు పెట్టి, ఆయన కృపతో సమస్యలు తొలగిపోవాలని భక్తులు ప్రార్థించారు. అగ్నిగుండాలు తొక్కడం ద్వారా స్వామివారి మీద ఉన్న అపార విశ్వాసాన్ని చాటుకున్నారు.మల్లికార్జున స్వామి సన్నిధిలోని రేణు చెట్టు కింద భక్తులు పట్నం వేసి దేవుని శరణార్థులుగా తమ మనోభీష్టాలను వెలిబుచ్చారు.స్వామివారికి అత్యంత ఇష్టమైన బండారి పసుపును భక్తులు ధనంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణం అంతా పసుపు ధనంతో నిండిపోయి, ఆ దృశ్యం చూసిన వారిని మంత్రముగ్ధులను చేసింది. పసుపు రంగుతో వెలిగిపోతున్న మల్లికార్జున స్వామి సన్నిధి రెండు కళ్లకు సరిపోని అద్భుత దృశ్యంగా మారింది. భక్తి భావనలతో నిండిన ఆ క్షణాలు, స్వామివారి మహిమను మరోసారి చాటిచెప్పాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మొత్తానికి కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన అగ్ని గుండాల ప్రవేశాలు, పసుపు ధనాల సమర్పణ కార్యక్రమాలు భక్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ వేడుకలు స్వామివారి మహిమకు, భక్తుల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచాయి.

# చక్కని ఆరోగ్యం

## బ్రోకలీ లేదా క్యాబేజీ బరువు తగ్గడానికి ఏది మంచిది?



ఈ మధ్యకాలంలో చాలా మంది వెయిట్ లాస్ అవ్వాలని, ఫిట్‌గా కనిపించాలని అనుకుంటున్నారు. ఇందుకోసం ప్రత్యేక డైట్స్ ఫాలో అవుతున్నారు. డైట్ చేసే సందర్భం లో ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. అలాంటప్పుడు బ్రోకలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతాయి. వీటిలో మన శరీరానికి కావలసిన ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. చాలా మంది బ్రోకలీ అనే సరపేట్‌గా కూరగాయాల్లో ఒకటి అనుకుంటారు. కానీ బ్రోకలీ కూడా క్యాబేజీ కుటుంబానికి చెందిన ఆకుపచ్చ క్రూసిఫెరస్ కూరగాయ. జూఅం (యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్) డేటా ప్రకారం, 100 గ్రాముల బ్రోకలీలో సుమారు 34 కేలరీలు, సుమారు 89 గ్రాముల నీరు, 2.8 గ్రాముల ప్రోటీన్, చాలా తక్కువ కొవ్వు, 2.6 గ్రాముల ఫైబర్ మరియు 1.7 గ్రాముల సహజ చక్కెర ఉంటాయి. ఇంకా, బ్రోకలీ విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచడంతో పాటు ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బ్రోకలీలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లూకోసినోలేట్స్, సల్ఫోరాఫేన్ వంటి నిర్దిష్ట సల్ఫర్ సమ్మేళనాలు కూడా ఉన్నాయి, ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బ్రోకలీలోని ఫైబర్, ముఖ్యంగా కరిగే ఫైబర్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇంకా, ఫైబర్ కార్బోహైడ్రేట్‌లను నెమ్మదిగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాబేజీలో పోషకాలు : క్యాబేజీ బ్రాసికా కుటుంబానికి చెందినది, ఇందులో బ్రోకలీ, కాలీఫ్లవర్, కాలే వంటి కూరగాయలు ఉంటాయి. జూఆం డేటా ప్రకారం, 100 గ్రాముల క్యాబేజీలో దాదాపు 25 కేలరీలు, దాదాపు 92 గ్రాముల నీరు, 1.2 గ్రాముల ప్రోటీన్, చాలా తక్కువ కొవ్వు, 2.5 గ్రాముల ఫైబర్ , 3.2 గ్రాముల సహజ చక్కెర ఉంటాయి. క్యాబేజీ విటమిన్ సి, విటమిన్ కె లకు కూడా మంచి మూలం, ఇవి రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా భావిస్తారు. బ్రోకలీ లేదా క్యాబేజీలో ఏది మంచిది?: పోషకాల పరంగా చూసుకుంటే క్యాబేజీ కంటే బ్రోకలీని ఎక్కువ పోషకాలు ఉంటాయి. అంటే ఇందులో ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, వ్యాధి–రక్షణ సమ్మేళనాలు ఉంటాయి. క్యాబేజీలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ బ్రోకలి కన్నా తక్కువగా ఉంటాయి.

అయితే దీన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం సులభం. బ్రోకలీ, క్యాబేజీ రెండూ ఆరోగ్యకరమైనవి. కు ఏది సరైనద నేది.. అవసరాలు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. కు ఎక్కువ పోషకాలు కావాలంటే బ్రోకలీ కు మంచిది. అయితే, క్యాబేజీని రోజువారీ భోజనాలకు ఆరోగ్యకరమైన ఎంపికగా భావిస్తారు.

## రోజూ నిమ్మ కాయ నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదేనా..?

నిమ్మకాయ.. మన వంటింట్లో సులభంగా దొరికే అద్భుత ఔషధం. విటమిన్–సి, పొటాషియం, ఫ్లేవనాయిడ్లకు నిలయమైన నిమ్మరసాన్ని రోజూ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అందరికీ తెలిసిందే. అయితే దీనిని ఎంతకాలం తాగాలి..? ఎప్పుడు తాగితే మంచిది..? ఆయుర్వేదం ఏం చెబుతోంది? జీర్ణక్రియకు – బరువు తగ్గడం: యలో ఉండే ఆమ్ల రసం వాత, కఫ దోషాలను తొలగిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. ఇది



జీర్ణశక్తిని పెంచడమే కాకుండా శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. ముఖ్యంగా ఊబకాయం తగ్గాలనుకునే వారు 15 నుండి 21 రోజుల పాటు నిరంతరం నిమ్మరసం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడి మంచి ఫలితాలు కనిపిస్తాయి.నెల రోజులు తాగితే: సాధారణ ఆరోగ్య ప్రయోజనాల కోసం 20–30 రోజుల పాటు నిరంతరం నిమ్మరసం తీసుకోవచ్చు. అయితే ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. ఒక నెల పాటు వరుసగా నిమ్మరసం తాగిన తర్వాత, కనీసం ఒక వారం పాటు విరామం ఇవ్వడం మంచిది. ఇలా చేయడం వల్ల శరీరం సహజ సమతుల్యతను కాపాడుకుంటుంది. రోజూ ఎంత తాగాలి? ఎలా తాగాలి?: శాస్త్రీయ కోణంలో చూస్తే నిమ్మరసం చాలా ఆరోగ్యకరమైన డ్రింక్. కానీ దీనిని పరిమితంగా తీసుకోవడమే క్షేమకరం. రోజుకు ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయను పిండుకుని తాగడం ఉత్తమం. గోరువెచ్చని నీటిని తీసుకుని, అందులో నిమ్మరసం కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె కూడా కలుపుకోవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి. ప్రయోజనాలు అనేకం: ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరంలో నీటి లోపాన్ని నివారిస్తుంది.

## అవిసె గింజల పొడి ప్రయోజనాలు

రాలు,

కొన్ని గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇప్పుడున్న రోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే అవిసె గింజల పొడితో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెబుతన్నారు నిపుణులు. అవిసె గింజలు ఒమేగా–3 కొవ్వులు, ఫైబర్, లిగ్నన్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విత్తనాలను రుబ్బుకోవడం వల్ల బయటి పొర విచ్ఛిన్నమవుతుంది. తద్వారా శరీరం పోషకాలను బాగా గ్రహించ గలుగుతుంది. ప్రతిరోజూ 1 నుండి 2 టీస్పూన్లు తీసుకోవడం జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ లోని ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రోజుకు 30 గ్రాములు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాగ్లిజరైడ్లు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. లిగ్నన్లు మంటను తగ్గిస్తాయి. రక్త నాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. అవిసె గింజల్లోని ఫైబర్ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెరలో ఆకస్మిక హెచ్చుతగ్గులను నివారిస్తుంది. ప్రతిరోజూ రెండు టేబుల్ స్పూన్లు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని పరిశోధనలో తేలింది. లిగ్నన్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.



అలాగే గట్ బాక్టీరియాను సమతుల్యం చేస్తుంది. ఇది ఉబ్బరం, ఎః*తో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. రోజువారీ వినియోగం ప్రేగు కదలికలను సులభతరం చేయడానికి, పెద్దప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ ఆకలి హార్మోన్లను తగ్గిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. రోజువారీ వినియోగం కేలరీల తీసుకోవడం తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ రక్తంలో చక్కెరను స్థిరీకరించడానికి సహాయపడతాయి. అవిసె గింజల్లోని లిగ్నన్లు హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మొటిమలు, పొడి చర్మాన్ని తగ్గిస్తాయి. ఒమేగా–3లు చర్మాన్ని లోపలి నుండి హైడ్రేట్ చేస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం వృద్ధాప్యం, ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. పరిశోధన ప్రకారం.. అవిసె గింజలలోని లిగ్నన్లు అదనపు ఈస్ట్రోజెన్‌తో బంధించి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఫైబర్ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది క్యాన్సర్‌కు నివారణ కానప్పటికీ, ఇది ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అవిసె గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు ఎముక సాంద్రతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవిసె గింజల్లోని ఖనిజాలు విటమిన్ డి ప్రభావాలను పెంచుతాయి. అవిసె గింజలను తీసుకోవడం వల్ల ఎముక ఖనిజ సాంద్రత పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

## పచ్చి బఠానీలు.. పసుపు బఠానీలు ఏవి ఆరోగ్యానికి మంచివి?

పచ్చి, పసుపు బఠానీలను అనేక రకాల వంటకాలలో ఉపయోగిస్తారు. ఇప్పుడు, చాలా సార్లు ప్రజలకు ఏ బఠానీలు ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం కాదు. రు వాటిని కొనుగోలు చేస్తుంటే, మంచి నాణ్యమైన బఠానీలను మాత్రమే కొనుగోలు చేసి ఇంటికి తీసుకురండి.పచ్చి లేదా పసుపు బఠానీలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనా ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం కాదు. రు వాటిని కొనుగోలు చేస్తుంటే, మంచి నాణ్యమైన బఠానీలను మాత్రమే కొనుగోలు చేయాలి. వంట కోసం రు పచ్చి బఠానీలు లేదా పసుపు బఠానీలను ఉపయోగించవచ్చు. అయితే, వాటి రుచిలో స్వల్ప తేడా ఉంటుంది. పచ్చి బఠానీలు తక్కువ స్టార్చ్ కలిగి ఉంటాయి, పసుపు బఠానీల కంటే తియ్యగా ఉంటాయి. పసుపు బఠానీలు మట్టి, వగరు రుచిని కలిగి ఉంటాయి. అవి పచ్చి బఠానీల కంటే తేలికపాటివి, తక్కువ ఘాటుగా ఉంటాయి. ఆహారంలో బలమైన బఠానీ రుచి ఉండకూడదనుకుంటే.. పసుపు బఠానీలు ఉత్తమం. రెండు రకాల ఎండిన బఠానీలు వండడానికి దాదాపు ఒకే సమయం పడుతుంది. ఆకుపచ్చ, పసుపు



లున్నాయి. అయితే, శీతాకాలంలోనే ఎక్కువగా పచ్చి బఠానీలను మార్కెట్లో అమ్ముతారు. ఆ తర్వాత, రు ఏడాది పొడవునా ఎండబెట్టిన బఠానీలను మాత్రమే తినవచ్చు. పచ్చి బఠానీలను ఎండబెట్టిన తర్వాత, వాటిని పసుపు బఠానీల పేరుతో మార్కెట్‌లో కూడా అమ్ముతారు. ఎండబెట్టిన తర్వాత, పచ్చి బఠానీలు పసుపు రంగులోకి మారుతాయి. కానీ, కొన్నిసార్లు ఎండిన పచ్చి బఠానీలు కూడా మార్కెట్లో లభిస్తాయి. ఇది వేరే రకమైన బఠానీలు. ఎండబెట్టిన తర్వాత కూడా ఈ బఠానీలు పచ్చగా ఉంటాయి. రెండు రకాల పోషక విలువలు కూడా దాదాపు ఒకే విధంగా ఉంటాయి. అయితే, రెండు బఠానీలను అనేక రకాల వంటకాలలో ఉపయోగిస్తారు. ఇప్పుడు, చాలా సార్లు ప్రజలకు ఏ బఠానీలు ఆరోగ్యానికి ఎక్కువ

బఠానీలు రెండింటిలోనూ ప్రోటీన్, ఫైబర్, విటమిన్ బి, మెగ్నీషియం, ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. ఈ బఠానీలు కాల్షియం, జింక్, నియాసిన్, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం కోసం రోజువారీ అవసరాలను తీర్చగలవు. బరువు తగ్గడానికి బఠానీలు ఒక అద్భుతమైన ఎంపిక. అవి జీర్ణక్రియకు సహాయపడతాయి. అవి ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి మంచివి. ఈ చిన్న బఠానీలు శక్తినిచ్చే పోషకాలను కలిగి ఉంటాయి. బఠానీలు వాపును తగ్గిస్తాయి, రక్తహీనతను నివారిస్తాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. బఠానీలు తినడం వల్ల ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పసుపు బఠానీలను ప్రోటీన్ పౌడర్‌లో ఉపయోగిస్తారు. రెండూ ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు, కానీ పసుపు బఠానీలు పచ్చి బఠానీల కంటే కొంచెం ఖరీదైనవి.

## ఖర్జూరం, బాదం ఆరోగ్యానికి ఏది మంచింది?

చలికాలంలో ఆహారంపై మనం ప్రత్యేక శ్రద్ధ చూపడం చాలా అవసరం. ఎందుకంటే ఈ సీజన్‌లో మన శరీరంలో రోగనిరోధక శక్తి చాలా వరకు తగ్గిపోతుంది. తద్వారా మనం త్వరగా జబ్బుల భారీన పడుతాం ఇలా జరగకూడదంటే.. ఈ సీజన్‌లో మనం శరీరానికి శక్తినిచ్చే, వెచ్చగా ఉంచే, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాలు తీసుకోవడం ముఖ్యం. ఈ విషయంలో, ఖర్జూరాలు, బాదం వంటి డ్రై ఫ్రూట్స్ చాలా ఆరోగ్యకరమైనవని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరం, బాధం రెండు మన ఆరోగ్యానికి మేలు చేసేవే.. వీటిలో ఉండే పోషకాలు మన మొత్తం శరీరానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. మొదట ఖర్జూర వల్ల కలిగే ప్రయోజనాల గురించి చూసుకుంటే. వీటిలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. శీతాకాలంలో వీటిని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. ఇది జలుబుతో పోరాడటానికి సహాయపడుతుంది.

డేలీ 2–3 ఖర్జూరాలు తినడం వల్ల అలసట తగ్గుటమే కాకుండా శరీరం చురుగ్గా ఉంటుంది. ఖర్జూరాలలో ఖర్జూరాలా తక్షణ శక్తిని ఇవ్వవు.. కానీ స్లోగా శరీరంలో ఎనర్జీ లెవెల్స్‌ను పెంచుతాయి. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్ ఉంటాయి, ఇవి శీతాకాలంలో శరీరాన్ని బలంగా, వెచ్చగా ఉంచడంలో సహాయపడతాయి. బాదంలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది, ఇది చల్లని వాతావరణంలో పొడి చర్మాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే



ఇనుము కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది శీతాకాలపు బలహీనత, హిమోగ్లోబిన్ లోపాన్ని నివారిస్తుంది. అలాగే ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే, ఖర్జూరాలను మితంగా తీసుకోవాలి. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది, కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు, బరువును నియంత్రించుకోవాలనుకునే వారు వాటిని అధికంగా తినకూడదు. బాదం తినడం వల్ల కూడా మన శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి బాదం జ్ఞాపకశక్తిని పెంచుతుంది. అంతేకాదు బాదం కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా సహాయపడుతుంది. ఖర్జూరం లబ బాదం: చలికాలంలో ఈ రెండూ ఆరోగ్యకరమైనవే. ఒక వేళ ఈ సీజన్‌లో తరచూ బలహీనంగా, చలిగా లేదా అలసిపోయినట్లు అనిపిస్తే, కు ఖర్జూరం ఉత్తమమైనది. ఎందుకంటే అవి తక్షణ శక్తిని, వెచ్చదనాన్ని అందిస్తాయి. అయితే, రు దీర్ఘకాలిక బలం, రోగనిరోధక శక్తి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే బాదం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఖాళీ కడుపుతో బొప్పాయి తింటున్నారా?

ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది, పేగులను శుభ్రపరుస్తుంది. బొప్పాయిలోని ఫైబర్ బరువును నియంత్రిస్తూ, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకర చేర్చుకోండి. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫైబర్ ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. జీవక్రియను కూడా పెంచుతుంది. విటమిన్ సి ఉండటం వల్ల బొప్పాయి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. బొప్పాయి చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ, బీటా కెరోటిన్ చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల చర్మం తేమను నిర్వహిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. బొప్పాయితో చేసిన ఫేస్ ప్యాక్‌ను చర్మంపై అప్లై చేయడం వల్ల అనేక సమస్యలను నివారించవచ్చు. చర్మం మృదువుగా మారుతుంది. టానింగ్, ముడతలు తొలగిపోతాయి. ఇది జుట్టుకు పోషణను అందిస్తుంది. కాబట్టి ఇది జుట్టుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. బొప్పాయి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ప్రసిద్ధి చెందింది. ఇందులో పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.



మైన జీవనాన్ని పొందవచ్చు. ఉదయం పేగులు సరిగ్గా శుభ్రం కాకపోతే, రు బొప్పాయిని క్రమం తప్పకుండా తినవచ్చు. ఇది పేగులలో పేరుకుపోయిన మురికిని శుభ్రపరుస్తుంది. తరచుగా జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఉదయం బొప్పాయి తినడం సహజ నివారణ. రు వేగంగా బరువు పెరుగుతున్నట్లయితే, ఈరోజు నుండి ఆహారంలో బొప్పాయిని ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అల్పాహారానికి ముందు ఖాళీ కడుపుతో ఒక గిన్నె తాజా బొప్పాయి తినడం అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని దినచర్యలో చేర్చుకోవడం ద్వారా, రు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చు.

## కురులకేం కావాలి?

జుట్టు గడ్డిలా మారినా, ఊడుతోందన్నా... బోలెడు సలహాలు వచ్చేస్తాయి కదూ! ఒకరు ప్రొటీన్ అందట్లేదు అంటారు. మరొకరు లేదు లేదు తేమ సరిపోవట్లేదు అందుకే ఇలా అని చెబుతారు. మన వెంట్రుకలు కెరటిన్ అనే ప్రొటీన్‌తోనే తయారవుతాయి. కాలుష్యం, వేసే రంగులు, స్టైలింగ్ అంతెందుకు, మనం దాన్ని గట్టిగా లాగడం వంటివి ఏం చేసినా ప్రభావం పడేది ఆ ప్రొటీన్ మీదే! కురులు ఊరికే తెగిపోతున్నా, మందం తగ్గినా ప్రొటీన్ తగ్గిందనే అర్థం. కురులు మృదువుగా, మెత్తగా ఆరోగ్యంగా కనిపించాలంటే వాటికి తేమ తప్పనిసరి. పొడి వాతావరణం, తరచూ తలంటడం, రసాయనాలున్న



షాంపూలు వాడటం... వంటివి సహజ నూనెల్ని తొలగించి జుట్టుని గడ్డిలా బరకగా మారుస్తాయి. అప్పుడు వాటి నిర్వహణా కష్టమే. మృదువుగా ఉంటే చిక్కులుండవు. దాంతో కుదుళ్లపై దుష్ప్రభావాలు ఉండవు. కొద్దిగా లాగినా ఊడి వస్తోంటే తేమ తగ్గిందనే! ఆరోగ్యకరమైన జుట్టుకు ప్రొటీన్, తేమ రెండూ కావాలి. కాబట్టి, రెండూ దొరికేలా చూసుకోవాలి. అలాగే, పై పూతలకే పరిమితం కావొద్దు. కురుల నిర్వహణ దీర్ఘకాలం సాగే ప్రక్రియ. కాబట్టి, జాగ్రత్తగా కొనసాగించాలి. ఆహారం ద్వారానూ తగినంత ప్రొటీన్ అందేలా చూసుకోండి. మీ కురుల తీరుకు తగ్గ షాంపూ, కండిషనర్లు వాడండి.

## గర్భధారణ సమయంలో.. ఆరోగ్యంగా..!

కడుపులో పెరుగుతున్న బిడ్డ ఎదుగుదల గురించే అనుక్షణం ఆలోచిస్తుంటుంది కాబోయే అమ్మ మనసు. ఈ క్రమంలో ఆహారం దగ్గర్నుంచి వ్యాయామాల వరకు.. ప్రతి అంశంలోనూ జాగ్రత్తగా ఉండాల్సిందే అంటున్నారు నిపుణులు. ఆహారం ఏ పూటకు ఆ పూటే వేడివేడిగా వండుకొని తీసుకోవాలి. ఉదయం వండినవి సాయంత్రం, రాత్రి వండినవి మరుసటి రోజు వేడి చేసుకొని తినకపోవడమే మంచిదంటున్నారు. గర్భధారణ సమయంలో మహిళలు పెరిగే బరువు ఆరోగ్యకరంగా ఉండాలి. ఇందుకోసం నిపుణుల సలహా మేరకు పోషకాహారం తీసుకోవడం మంచిది. అలాగే ఆహారపు కోరికల్ని అదుపులో ఉంచుకుంటూ ఈ సమయంలో జంక్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్.. వంటి వాటికి దూరంగా ఉండాలి. అలాగే స్వీట్స్ కూడా మితంగానే తీసుకోవాలి. బిడ్డ ఎదుగుదలకు వివిధ పోషకాలతో కూడిన మాంసాహారం మంచిదే! అయితే వీటిని బాగా ఉడికించుకొని మితంగా తీసుకోవాలి. అప్పుడే అవి త్వరగా, సులభంగా జీర్ణమవుతాయని సూచిస్తున్నారు నిపుణులు. రోజూ తాగే నీళ్లు కూడా కాచి చల్లార్చినవైతే మరీ మంచిదంటున్నారు నిపుణులు. అలాగే డీహైడ్రేషన్ బారిన పడకుండా కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా ఉమ్మనీరు తగ్గకుండానూ జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు.

గర్భిణిగా ఉన్న సమయంలో మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి నిపుణుల సలహాలు తీసుకొని.. యోగా, నడక.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేస్తే శరీరం యాక్టివ్‌గా ఉండచ్చు.



# బిజినెస్

## 5 త్రైమాసికాల గరిష్ఠానికి సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ

వరుసగా మూడో త్రైమాసికంలో (అక్టోబరు–డిసెంబరు)నూ సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ (బీసీఐ) పెరిగిందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలిపింది. గిరాకీ, లాభదాయకత, పెట్టుబడి పరిస్థితుల్లో ఉన్న ఆశావాదం కారణంగా బీసీఐ 66.5కు చేరిందని, ఇది 5 త్రైమాసికాల గరిష్ఠ స్థాయి అని పేర్కొంది. దేశీయంగా లభిస్తున్న గిరాకీ కీలకమైన చోదక శక్తిగా ఉందని.. మూడింట రెండొంతుల సంస్థలు 2025–26 జులై–సెప్టెంబరులో అధిక డిమాండ్‌ను నివేదించాయని సీఐఐ వెల్లడించింది. మూడో త్రైమాసికంలో మరింత వృద్ధి లభించిందని 72% సంస్థలు పేర్కొన్నాయి. జీఎస్ టీ రేట్లు తగ్గించడం, పండగ విని యోగం పెరగడం.. గిరాకీ వృద్ధికి దోహదపడతాయని తెలి పింది. దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య, పెద్ద సంస్థలతో పాటు అన్ని పరిశ్రమల రంగాల అభిప్రాయాలను సేకరించి, ఈ అభిప్రాయానికి సీఐఐ వచ్చింది. తయారీ, సేవల్లో నిమగ్నమైన ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని 175 సంస్థల నిర్వాహకుల వద్ద 2025 డిసెంబరు తొలి – మూడో వారం మధ్య అభిప్రాయాలు సేకరించారు. కొత్త పెట్టుబడులు, కొత్త ఉద్యోగ నియామకాలపైనా ఆశావాదం బలంగా ఉన్నట్లు తేలింది. ప్రస్తుత త్రైమాసికంలో రెపోరేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా (ఆర్‌బీఐ) మరింత తగ్గిస్తుందని 69% సంస్థలు ఆశిస్తున్నాయి. దేశ వృద్ధిరేటును ఉపకరించేలా రాబోయే బడ్జెట్‌లో సంస్కరణల వేగం కొనసాగుతుందని సీఐఐ విశ్వాసం వ్యక్తం చేసింది. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ కోతల వల్ల విక్రయాలకు ఊతం లభించింది. రాబోయే త్రైమాసికాల్లో తమ విక్రయాలు 5 – 20% పెరుగుతాయని 56.3% సంస్థలు ఆశాభావంతో ఉన్నాయి. సాహసోపేత సంస్కరణల చొరవతో, మన దేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా స్థిరపడిందని సర్వే తేల్చింది.

## వెండి సరికొత్త రికార్డు



వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది.గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీ బ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది.వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే? రూ.3 లక్షల మైలు రాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

## అదానీ సోలార్ అరుదైన ఘనత

దేశ అదానీ సోలార్ సంస్థ అరుదైనఘనతను సొంతం చేసుకుంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భారత్ స్థానాన్ని మెరుగుపరుస్తూ, ప్రముఖ వుడ్ మెకెంజీ ర్యాకింగ్స్?లో అదానీ సోలార్‌కు చోటు దక్కింది. వుడ్ మెకెంజీ గ్లోబల్ సోలార్ మాడ్యూల్ తయారీ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించిన ఏకైక భారతీయ కంపెనీ అదానీ సోలార్ నిలిచింది. అదానీ న్యూ ఇండస్ట్రీస్‌కు చెందిన అదానీ సోలార్‌కు అంతర్జాతీయంగా 8వ ర్యాంకు లభించడమే కాకుండా, గ్రేడ్ ఏ రేటింగ్ లభించింది. నాణ్యత, ఆర్థిక బలం, పనితీరు, విశ్వసనీయత వంటి అంశాల ఆధారంగా కంపెనీకి ఈ గౌరవడం దక్కింది. ఈ జాబితాలో చైనా కంపెనీలు ఇప్పటికీ అగ్రస్థానాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, అదానీ సోలార్ ఉనికి భారత్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత పోటీకి నిలబెట్టింది.గతేడాది మొదటి ఆరునెలలకు సంబంధించి వుడ్ మెకెంజీ తన తాజా నివేదికను విడుదల చేసింది. ఇది సోలార్ ప్యానెల్ కంపెనీలకు సంబంధించిన షిప్‌మెంట్‌లు, బ్యాంకింగ్, పనితీరును తనిఖీ చేస్తుంది. దాదాపు 38 కంపెనీలను సక్షించి వుడ్ మెకెంజీ తన నివేదికను రూపొందించింది. ఇందులో జేఏ సోలార్ 91.7 పాయింట్లు, ట్రినాసోలార్ 91.6పాయింట్లతో సంయుక్తం గా టాప్ ర్యాంకులో నిలిచాయి. అదానీ సోలార్ 81 పాయింట్లను సాధించింది. అలాగే, గ్రేడ్ ఏ రేటింగ్ ద్వారా కంపెనీ అత్యున్నత పనితీరు, పారదర్శకత ప్రమాణాలను సూచిస్తుంది. కాగా, 2025 నాటికి అదానీ సోలార్ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో 15,000 మెగావాట్ల కంటే ఎక్కువ సౌర మాడ్యూళ్లను రవాణా చేసింది. ఇందులో 10,000 మెగావాట్లు దేశీయంగా, మిగిలిన 5,000 మెగావాట్లు విదేశాలకు ఎగుమతి చేసింది. ఇదే సమయంలో కంపెనీ 8,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష ఉద్యోగాలు, భారీగా పరోక్ష ఉద్యోగాలను సృష్టించింది.

## టెక్ రంగంలో ఈ ఏడాది 1.25 లక్షల ఉద్యోగాలు

ఈ ఏడాది దేశీయ టెక్ రంగంలో భారీ నియామకాలు జరగనున్నాయి. 2026లో దాదాపు 1,25,000 కొత్త ఉద్యోగాలకు అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డేటా, సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాలను అత్యధిక గిరాకీ ఉంటుందని హెచ్ఆర్ సొల్యూషన్స్ సంస్థ అడెక్కొ ఇండియా నివేదిక తాజా ప్రకటనలో వెల్లడించింది. ఈ ఉద్యోగాలు ప్రయోగాత్మక దశ నుంచి ప్రధాన అవసరాల దశకు చేరాయని నివేదిక అభిప్రాయపడింది. ఫలితంగా ఈ ఉద్యోగాలకు గిరాకీ కూడా 51 శాతం పెరిగింది. దీనివల్ల ఈ ఏడాది ఉద్యోగాలు 12–15 శాతం పెరుగుతాయని అంచనా. దాదాపు 40 శాతం దిగ్గజ సంస్థలు ఇప్పటికే రోజువారీ పనిలో జనరేటివ్ ఏఐని ఉపయోగిస్తున్నాయి. 2023, 2024లలో నెమ్మదించిన తర్వాత 2025లో ఐటీ, ఐటీ సేవల రంగంలో నియామకాలు రికవరీ అవుతున్నాయని అడెక్కొ ఇండియా డైరెక్టర్ సంకేత్ చెంగప్ప అన్నారు. కంపెనీలు ఇప్పుడు మళ్ళీ నియామక ప్రక్రియను మొదలుపెట్టాయి. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా, ఆధునిక ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన నైపుణ్యాల కోసం ఉద్యోగులను తీసుకుంటున్నాయి. కొత్త గ్రాడ్యుయేట్ల నియామకం కూడా పెరిగింది. దీనర్థం ఐటీ రంగం నెమ్మదిగా కోలుకుంటోందని, 2026లో మరింత బలంగా పుంజుకోగలదని నివేదిక తెలిపింది. భారతీయ ఐటీ కంపెనీల్లో అగ్రశ్రేణి కంపెనీలు ఫ్రెషర్లు, స్కిల్స్ ఉన్న నిపుణులను తీసుకోవడం కొనసాగిస్తామని చెప్పాయి. ఇటీవల డిసెంబర్ త్రైమాసికంలో ఐటీ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ 5,043 మంది ఉద్యోగులను, విప్రో 6,529 మంది ఉద్యోగులను చేర్చుకుంది. కంపెనీలు ఉద్యోగులకు ఏఐ, భవిష్యత్తు సాంకేతికతలలో శిక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. 2,17,000 మంది ఉద్యోగులు ఇప్పుడు అధునాతన ఏఐ స్కిల్స్ కలిగి ఉన్నారని, ఇది గతేడాది కంటే మూడు రెట్లు ఎక్కువ అని టీసీఎస్ వెల్లడించింది. ఏఐ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తోందని, ఏఐపై ఎక్కువ దృష్టి పెట్టడానికి కంపెనీ తన జాబ్ స్ట్రక్చర్‌నే మారుస్తున్నట్టు పేర్కొంది.



## 20 ఏళ్ల తర్వాత పట్టణ సహకార బ్యాంకులకు లైసెన్స్ ఇవ్వనున్న ఆర్‌బీఐ

20 ఏళ్లకు పైగా విరామం తర్వాత, పట్టణ సహకార బ్యాంకుల (యూసీబీలు)కు లైసెన్సుల జారీని తిరిగి ప్రారంభించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రతిపాదించింది.కొత్త యూసీబీలు ఆర్థికంగా విఫలమవడంతో 2004లో లైసెన్సుల జారీని నిలిపివేశారు. ప్రస్తుతం వీటిని కనీసం రూ. 300 కోట్ల మూలధనంతో సహా కఠినమైన నిబంధనలతో కొత్త లైసెన్సులను మళ్లీ అనుమతించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి తాజాగా ఆర్‌బీఐ చర్చాపత్రాన్ని విడుదల



చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 13లోగా అభిప్రాయాలను తెలియజేయాలని ప్రజలను, వాటాదారులను కోరింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్‌బీఐ బలహీనంగా ఉన్న యూసీబీలను విలీనం చేయడం లేదా పనితీరు సరిగా లేని బ్యాంకులను మూసివేయడం ద్వారా వాటి సంఖ్యను తగ్గించింది. అయినప్పటికీ, అనేక యూసీబీలు ఇప్పటికీ బలహీన పనితీరుతో కొనసాగుతున్నాయి. కొన్ని ఆర్‌బీఐ ఆంక్షల పరిధిలో ఉన్నాయి. గతంలో జరిగిన చిన్న యూసీబీలే ఎక్కువగా నష్టాలను చూశాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పెద్ద, మెరుగైన నిర్వహణ కలిగిన సహకార బ్యాంకులకు మాత్రమే లైసెన్సులను అనుమతించే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి యూసీబీలు సాధారణంగా మెరుగైన నిర్వహణ, సుదీర్ఘ అనుభవం, తక్కువ రిస్క్ కలిగి ఉంటాయి. ఈ నేపథ్యంలో కొత్త లైసెన్సుల కోసం ఆర్‌బీఐ కఠినమైన షరతులను సూచించింది. ఒక యూసీబీ కనీసం 10 ఏళ్లుగా పనిచేస్తూ ఉండాలి. గత 5 ఏళ్ల మంచి ఆర్థిక రికార్డును కలిగి ఉండాలి. రూ. 300 కోట్ల మూలధనం, కనీసం 12 శాతం మూలధన సమృద్ధి నిష్పత్తి, 3 శాతం కంటే తక్కువ మొండి బకాయిలు ఉండాలి. కాగా, 2025, మార్చి నాటికి, దేశంలో 1,457 యూసీబీలు ఉన్నాయి. వాటి మొత్తం ఆస్తుల విలువ రూ. 7.38 లక్షల కోట్లు, రూ. 5.84 లక్షల కోట్ల విలువైన డిపాజిట్లు ఉన్నాయి.


## భారత కంపెనీలకు పోటీతత్వమే కీలకం



అయిదు రోజుల పాటు దావోస్ జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలకు భారత్ నుంచి వ్యాపార ప్రముఖులు హాజరు కానున్నారు. కంపెనీలకు ఖర్చు, స్థాయి, సామర్థ్యాల్లో పోటీతత్వాన్ని తీసుకురావడమే కీలకంగా మారిందని కన్సల్టెన్సీ సంస్థ బీసీజీ ఇండియా అధిపతి రాహుల్ జైన్ తెలిపారు. 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో భారత్‌కు సంబంధించి ఇది కీలకమైన చర్చనీయాంశం కానుంది. '2028 నాటికే ఈ మైలురాయిని చేరుకోవడానికి వృద్ధిని మరింత వేగవంతం చేయొచ్చా అనేది ముఖ్యమైన ప్రశ్న. ఇందుకోసం ప్రస్తుతం జీడీపీలో 15–17 శాతంగా ఉన్న తయారీ రంగాన్ని, 20% లేదా అంతకంటే ఎక్కువకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఈ లక్ష్యాన్ని సాధించడం ఎప్పుడూ అనే ప్రస్తావన ఉండదు' అని జైన్ పేర్కొన్నారు. శుద్ధ ఇంధనం, ఎలక్ట్రానిక్స్, సెకండక్టర్లు వంటి వర్ధమాన రంగాల్లో పెట్టుబడులతో భారత్‌లో కొత్త వృద్ధి అవకాశాలు సృష్టించొచ్చని జైన్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, వాహన విడిభాగాలు, పునరుత్పాదక ఇంధన, హార్డ్‌వేర్, డేటా కేంద్రాలు, సెకండక్టర్ వ్యవస్థలను విస్తరించడం ద్వారా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో భారత్ మరింత చొచ్చుకువెళ్లొచ్చని అంచనా వేశారు.

# క్రీడలు

## గిల్ చెత్త బ్యాటింగ్ వల్లే భారత్ ఓటమి



న్యూజిలాండ్ చేతిలో భారత్ మూడో వన్డే ఓడిపోవడానికి కారణం కెప్టెన్ గిల్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా.అందరూ అతనిపై ఆశలు పెట్టుకుంటే.. నట్టేట ముంచాడని ఫైర్ అయ్యారు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన వన్డే సిరీస్ లో బ్లాక్ క్యాప్స్ పై చేయి సాధించారు. రెండు వన్డేలు వరుసగా గెలిచి, మన గడ్డపై టిల్ గెల్చుకున్నారు. దీంతో భారత ప్రదర్శన పై దారుణంగా ట్రోలింగ్స్ వస్తున్నాయి. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ ను ఆడుకుంటున్నారు జనాలు. ఇలాంటి నేపథ్యంలోనే భారత్ ఓటమిపై ఆకాష్ చోప్రా స్పందించారు. భారత ఓటమికి కారణం గిల్ అంటూ మండిపడ్డారు. మొదటి రెండు వన్డేలో అర్ధ సెంచరీ చేసిన గిల్, కీలకమైన మూడో వన్డేలో అట్టర్ ఫ్లాఫ్ అయినట్లు మండిపడ్డారు. చెత్త షాట్ ఆడి, వికెట్ సమర్పించుకున్నాడని చురకలు అంటించారు. 337 పరుగుల లక్ష్యం ఉన్నప్పుడు కెప్టెన్ కాస్త జాగ్రత్తగా ఆడాలని హితువు పలికారు. కాగా చివరి వన్డేలో 23 పరుగులకు ఔట్ అయ్యాడు గిల్.

## రవీంద్ర జడేజాపై ట్రోల్స్.. రిర్మెంట్ ఇవ్వాలంటూ !



భారత స్టార్ ఆటగాడు రవీంద్ర జడేజాపై దారుణంగా ట్రోల్స్ వస్తున్నాయి. ఒకప్పుడు భారత జట్టుకు ఒంటి చేత్తో విజయాలు అందించాడు. అలాంటి రవీంద్ర జడేజా ఇప్పుడు అన్ని విభాగాల్లో విఫలమవుతున్నాడు. కచ్చితంగా మ్యాచ్ లో మూడు నుంచి నాలుగు వికెట్లు తీసేవాడు. కానీ ఇప్పుడు అలాంటి ఊపు జడేజాలో కనిపించడం లేదు. అటు బ్యాటింగ్ లో అందరూ వికెట్లు సమర్పించుకున్నా, జడేజా మాత్రం అర్ధ సెంచరీ చేసే వరకు నిద్రపోయే వాడు కాదు. అలాంటిది రవీంద్ర జడేజా, వన్డేలలో అర్ధ సెంచరీ చేసి ఏడాది కాలమైంది. న్యూజిలాండ్ వర్సెస్ ఇండియా మధ్య జరిగిన 3 వన్డేల సిరీస్ లో కూడా రవీంద్ర జడేజా అత్యంత పేలవమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ టోర్నమెంట్ లో మూడు మ్యాచ్ లలో కూడా రవీంద్ర జడేజా ఆడాడు. ఇందులో 23 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అటు మూడు మ్యాచ్ లలో 42 పరుగులు మాత్రమే సాధించాడు. నిన్న విరాట్ కోహ్లీతో సరిగ్గా ఆడి మ్యాచ్ గెలిపిస్తాడని అందరు అనుకున్నారు. అక్కడ కూడా భారత్ ను నట్టేట ముంచేశాడు జడేజా. దీంతో వన్డేలో కూడా జడేజా రిర్మెంట్ తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. కాగా ఇప్పటికే టీ20 లకు రవీంద్ర జడేజా రిర్మెంట్ ప్రకటించాడు. కాగా న్యూజిలాండ్ చేతిలో అప్పట్లో టెస్ట్ సిరీస్ కోల్పోయిన భారత్, నిన్న వన్డే సిరీస్ కూడా కోల్పోయింది.

## బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ అల్టిమేటం



బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితల కారణంగా ఆ దేశంలో మైనార్టీలైన హిందువులపై దాడులు నిత్యం కృత్యమైన విషయం తెలిసిందే. ఆ సంఘటనలతో ఇండియా–బంగ్లా దౌత్య సంబంధాలపై పెను ప్రభావం చూపింది. యూనిస్ ఖాన్ ప్రభుత్వం మైనార్టీల ప్రాణాలకు సరైన రక్షణ కల్పించడం లేదని భారత్ సర్కార్ వాపోయింది.ఈ ఏడాది జరిగే ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ క్రికెట్ ఆటగాళ్లలకు అనుమతి లేదని, కేకేఆర్ టీంలో ఆ దేశ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహ్మన్‌ను వైదొలగించారు. ఇండియా నిర్ణయంతో బంగ్లా లో ఐపీఎల్ ప్రసారాలను నిలిపి వేస్తూ యూనిస్ ఖాన్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడబోమని, తమ జట్టు ఆడే వేదికలను శ్రీలంకకు మార్చాలని, భద్రతా పరంగా భారత్‌లో బంగ్లా టీంకు ముప్పుపొంచి ఉందని ఆ దేశ క్రికె ట్ బోర్డు ఐసీసీకి లేఖలో రాసింది. దీంతో బీసీబీ(బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు)తో ఐసీసీ(ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) పలుమార్లు చర్చలు జరిపింది. టోర్నీ సందర్భంగా అన్ని విధాలుగా బంగ్లా జట్టుకు భద్రతా కల్పిస్తామని భరోసా ఇచ్చింది. అయినా కానీ బంగ్లాలో బోర్డు మొండికేసింది. తాజాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఎఐఅ) బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు అల్టిమేటం జారీ చేసింది. వచ్చే నెల ఫిబ్రవరిలో ప్రారంభంకానున్న టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఆ దేశ జట్టు పాల్గొనే విషయంపై క్లారిటీ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. ఒకే వేళ బంగ్లా టీం భారత్‌కు రాకుంటే..ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ జట్టును తీసుకుంటామని హెచ్చరించింది. అయితే ఈసారి భారత్–శ్రీలంక కలిసి టీ20 వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్యమిస్తున్నాయి. వచ్చే నెల ఫిబ్రవరి 7న మోగా టోర్నీ ప్రారం భం కానుంది.

## చరిత్ర సృష్టించిన విదర్భ..

దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నీ 'విజయ్ హజారే ట్రోఫీ'లో కొత్త విజేత ఆవిర్భవించింది. ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో సౌరాష్ట్రను మట్టికరిపించిన విదర్భ జట్టు మొట్టమొదటి సారి ఛాంపియన్‌గా నిలిచింది. ఓపెనర్ అథర్వ తైడే అద్భుత శత కంతో కదం తొక్కడంతో విదర్భ 38 పరు గుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలి చిన సౌరాష్ట్ర ముందుగా విదర్భను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. విదర్భ ఓపెనర్లు అథర్వ తైడే, అమన్ మొఖాడే ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. వీరిద్దరూ మొదటి వికెట్‌కు 80 పరుగులు జోడించి బలమైన పునాది వేశారు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు (814) చేసిన మూడో బ్యాటర్‌గా రికార్డు సృష్టించిన అమన్ మొఖాడే నిష్క్రమించినా, తైడే తన జోరును కొనసాగించాడు. అథర్వ తైడే కేవలం 97 బంతుల్లోనే 15 ఫోర్లు, 3 సిక్సర్లతో క్లాసీ సెంచరీ పూర్తి చేశాడు. మరో బ్యాటర్ యష్ రాథోడ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించి స్కోరును 213 పరుగులకు చేర్చాడు. అయితే, తైడే అవుట య్యాక విద ర్భ వరుస వికెట్లు కోల్పో యి నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 317 పరుగులు చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో అంకుర్ పన్వార్ 4 వికెట్లతో రాణించాడు. 318 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌరాష్ట్రకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. పవర్ ప్లేలోనే కీలక బ్యాటర్లు హార్విక్ దేశాయ్, విశ్వరాజ్‌సింగ్ జడేజా అవుట్ కావడంతో ఆ జట్టు కష్టాల్లో పడింది. ఆ వెంటనే సమ్మర్ గజ్జర్ కూడా పెవిలియన్ చేరడంతో రన్ రేట్ పెరిగి ఒత్తిడి ఎక్కువైంది.



## సబలెంకా శుభారంభం



ఆస్ట్రేలియన్ ఓపెన్లో టిల్ ఫేవరెట్ అర్యానా సబలెంకా (బెలారస్) శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఈ టాప్‌సీడ్ క్రీడాకారిణి 6–4, 6–1తో టియాంట్‌సోవా (ఫ్రాన్స్)ను ఓడించింది. తొలి సెట్లో మాత్రమే సబలెంకాకు ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైంది. ఒక దశలో 4–4తో స్కోరు సమమైంది. పదో గేమ్‌లో టియాంట్‌సోవా సర్వీస్ బ్రేక్ చేసిన సబలెంకా సెట్ గెలిచింది. రెండో సెట్లో సబలెంకా బలమైన సర్వీసులతో విజృంభించింది. రెండో గేమ్‌లోనే ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన ఆమె.. ఆపై 5–1తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. అదే జోరుతో సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలుచుకుంది. మ్యాచ్‌లో సబలెంకా 2 ఏస్‌లతో పాటు 23 విన్నర్లు కొట్టింది. ఏడో సీడ్ పాలిని (ఇటలీ), 12వ సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) కూడా ముందంజ వేశారు. పాలిని 6–1, 6–2తో సంసోవిచ్ (రష్యా)పై, స్వితోలినా 6–4, 6–1తో బుసా (స్పెయిన్)పై గెలిచారు. 11వ సీడ్ అలెగ్జాండ్రోవా (రష్యా)కు షాక్ తగిలింది. ఆమె 5–7, 6–4, 4–6తో సోన్‌మెజ్ (తుర్కియే) చేతిలో కంగుతింది. మరో రష్యా అమ్మాయి పవ్లిచెంకోవా 4–6, 6–2, 6–7 (10–12)తో క్వాలిఫయర్ జుగ్జువాన్ (చైనా)కు తలొంచింది.

## ఐపీఎల్‌లో ఎప్పుడూ ఫిక్సింగ్ జరగలేదు



మార్చిలో ప్రారంభం కానున్న ఐపీఎల్2026 సీజన్ కోసం క్రికెట్ అభిమానులంతా ఇప్పటినుంచే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అప్పుడప్పుడు అభిమానుల చర్చల్లో ఫిక్సింగ్ ఆరోపణలు వినిపిస్తుంటాయి. కానీ ఆ విమర్శలను టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ ఖండించాడు. ఫిక్సింగ్ చేయడం అసాధ్యమన్నాడు. 'ఐపీఎల్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఫిక్స్ కాలేదు. మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తుందో ముందే తెలియడం అనేది ఉండదు. అది సాధ్యమని నేను అనుకోవడం లేదు. ఫోన్లు, ఈ మెయిల్స్, హోటల్‌లోకి ఎవరు వస్తున్నారు? ఎవరు వెళ్తున్నారు? ఇలా అన్నీ రికార్డ్ అవుతాయి. చాలా గట్టి భద్రత ఉంటుంది' అని పార్థివ్ పటేల్ ఒక పాడ్‌కాస్ట్‌లో అన్నాడు. 'అందరికీ అక్రిడేషన్ అవసరం. కెప్టెన్‌కు అక్రిడేషన్ లేకపోయినా అతడిని మైదానం, డ్రెస్సింగ్ రూంలోకి అనుమతించరు. ఒక్క ఐపీఎల్ అని మాత్రమే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఫిక్సింగ్ జరిగిందని జనాలు చాలా తేలికగా నిందలు వేస్తారు. కానీ వాటిని నిరూపించడమే కష్టం' అని పార్థివ్ వివరించాడు. అయితే.. ఐపీఎల్‌లో 2013లో మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. దీని ఫలితంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌ను ఐపీఎల్ నుంచి రెండు సీజన్ల పాటు సస్పెండ్ చేశారు.

# ఉదయం సినిమా



## 'మన శంకర వర ప్రసాద్ గారు' 261 కోట్లకు పైగా వసూలు

మెగాస్టార్ చిరంజీవి సంక్రాంతి సంచలనం 'మన శంకర వర ప్రసాద్ గారు' ఆరు రోజుల క్రితం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం రోజులు గడిచే కొద్దీ మరింత జోరుగా దూసుకెల్తుతోంది. కుటుంబ ప్రేక్షకులలో చిరంజీవికి ఉన్న అద్భుతమైన ఆదరణ, అనిల్ రావిపూడి అదిరిపోయే కథనం, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర, కథానాయికగా నయనతార ఆకట్టుకునే నటన కలగలిసి థియేటర్లలో పండగ నెలకొంది.
బిగ్ ఫిలిమ్స్ సాధించడానికి వారాలు పట్టే విజయాన్ని 'మన శంకర వర ప్రసాద్ గారు' కేవలం ఆరు రోజుల్లోనే సాధించింది. ఈ చిత్రం దేశీయంగా, విదేశాలలో అన్ని ప్రాంతాలలో కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే అద్భుతమైన 261 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, 300 కోట్ల గ్రాస్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ' (2.78 మిలియన్లు) ఫైనల్ సేల్స్ ని అధిగమించి, ఆరు రోజుల్లో 2.81 మిలియన్లకు పైగా టిక్కెట్ల అమ్మకాలను నమోదు చేసింది.
ఏపీ, తెలంగాణలో అత్యధిక షేర్ వసూలు చేసిన చిత్రాలలో ఈ చిత్రం 13.85 కోట్లతో రెండవ స్థానంలో నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం 14.05 కోట్ల షేర్‌తో అగ్రస్థానంలో ఉంది. అంతకుముందు, ఈ చిత్రం ఐదవ రోజు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచి, ఆర్ ఆర్ ఆర్ ఇండస్ట్రీ రికార్డును బద్దలు కొట్టింది.
విదేశాలలో కూడా ఈ చిత్రం అదే స్థాయిలో దూసుకుపోతోంది. ఉత్తర అమెరికాలో 'మన శంకర వర ప్రసాద్ గారు' ఇప్పటికే 2.6 మిలియన్ డాలర్ల మార్కును దాటింది, ఆ ప్రాంతంలో చిరంజీవికి అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచి, అతని మునుపటి అత్యుత్తమ చిత్రం 'సైరా' రికార్డును అధిగమించింది. త్వరలోనే 3 మిలియన్ డాలర్లకు పైగా గ్రాస్ సాధించబోతోంది. ఇది అనిల్ రావిపూడికి కూడా ఓవర్సీస్ లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలుస్తుంది.
'మన శంకర వర ప్రసాద్ గారు' కేవలం సంక్రాంతి విజేత మాత్రమే కాదు, రీజనల్ చిత్రాలలో ఇండస్ట్రీ హిట్‌గా నిలుస్తోంది. చిరంజీవి తెలుగు సినిమాకు అల్టిమేట్ స్టార్ అని మరోసారి నిరూపించుకున్నారు

## వెంకీ మామ సినిమాలో హీరో నారా రోహిత్

### త్రివిక్రమ్ భారీ ప్లాన్ ?



ఫ్యామిలీ హీరో విక్టరీ వెంకటేష్ వరుస సినిమాలతో దూసుకు వెళ్తున్నారు. పోయిన సంక్రాంతికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బంపర్ హిట్ అందుకున్నారు విక్టరీ వెంకటేష్. ఇక ఈ సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో స్పెషల్ రోల్ చేసి సందడి చేశారు వెంకీ మామ. ఇక అటు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ కొత్త సినిమా చేయబోతున్నారు. అది విక్టరీ వెంకటేష్ కెరీర్ లో 77వది కావడం గమనార్హం. ఈ సినిమాకు ఇప్పటికే టైటిల్ కూడా అనౌన్స్ చేశారు. ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 అనే డిఫరెంట్ టైటిల్ తో వెంకటేష్ వస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా ఆ ప్రారంభమైందట. ఈ సినిమా మిడిల్ క్లాస్ ఫ్యామిలీ, కామెడీ, జోనర్ లో వస్తున్నట్లు సమాచారం.

**వెంకీ మామ సినిమాలో నారా రోహిత్ ?**

త్రివిక్రమ్, వెంకీ మామ కలిసి తీస్తున్న కొత్త సినిమాలో నారా హీరో నటించబోతున్నట్లు టాక్ నడుస్తోంది. ఈ సినిమాలో స్పెషల్ రోల్ కోసం నారా రోహిత్ ను సంప్రదించారట. ఈ పాత్రకు నారా రోహిత్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన కూడా రాబోతుందట. కాగా ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా ఫైనల్ కాగా, రెండో హీరోయిన్ గా రుక్మిణీ లేదా నిధి అగర్వాల్ పేర్లు వినిపిస్తున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్ రాధాకృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా ఈ సినిమా ఈ సమ్మర్ లో రాబోతోంది.




## బోల్డ్ షోతో రెచ్చిపోయిన యంగ్ బ్యూటీ

యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఇటీవల ఈ చిన్నది స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' మూవీలో నటించి మెప్పించింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ చిత్రం ఓకే ఓకే అనిపించుకున్నప్పటికీ ఈ భామ యాక్టింగ్‌కు మాత్రం ఫుల్ మార్కులే పడ్డాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో నటిస్తోంది. దీనికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్రమంలో ఈ చిన్నదాని పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా రాశీ ఖన్నా తన ఇన్‌స్టాలో కొన్ని బోల్డ్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ అవుట్ ఫిట్‌లో అదరహో అనిపించింది. చెస్ట్ పార్ట్ కనిపించేలా ఫొటోస్ దిగింది. ఇక వాటికి.. 'లైట్లు తిరిగి వెలిగాయి' అనే క్యాప్షన్ రాసుకొస్తూ బ్లాక్ హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు క్యూట్, స్టన్నింగ్, సెక్సీ, లెజెండ్స్ ఫోకస్ ఆన్ గోల్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ ముద్దుగుమ్మ మత్తెక్కించే ఫొటోలను మీరు కూడా ఓసారి చూసేయండి.

## 2,500 మంది ఆర్టిస్టులతో వందేమాతరం..

### నా జీవితంలో చారిత్రక క్షణం : ఎంఎం కీరవాణి



ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణిని మరో అద్భుత అవకాశం వరించింది. మన జాతీయగీతం వందేమాతరానికి ఈ ఏడాదితో 150 సంవత్సరాలు పూర్తవ్వగా.. ఆ గీతాన్ని జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 2500 మంది ఆర్టిస్టులతో ఆలపించేందుకు రెడీ అవుతున్నారు. ఈ విషయాన్ని కీరవాణి ఎక్స్ వేదికగా ప్రకటించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 150 సంవత్సరాల వందేమాతరంపై కీరవాణి పరేడ్ కి ప్రత్యేక మ్యూజిక్ ను అందించనున్నారు. మన ఐకానిక్ గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా..సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వందేమాతరానికి సంగీత స్వరూపకల్పన చేసే అదృష్టం తనకు లభించిందని తెలిపారు. ఈ మహత్తర ప్రదర్శనకు, చారిత్రక క్షణానికి సాక్షులయ్యేందుకు అందరూ తరలిరావాలని కోరారు. వందేమాతరం ఉత్సవాన్ని కలిసి జరుపుకుందామని పిలుపునిచ్చారు.

## పొలిటికల్ ఎంట్రీపై రేణు దేశాయ్ క్లారిటీ





పొలిటికల్ ఎంట్రీపై పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఆమె తాజాగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనకు రాజకీయాలపై ఇంట్రెస్ట్ లేదు. ఎప్పటికీ పాలిటిక్స్‌లోకి రాను. కానీ సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై, మూగ జీవులను హింసిస్తున్న ఘటనలపై నిత్యం స్పందిస్తూనే ఉంటాను.. మాట్లాడుతూనే ఉంటాను' అని రేణు దేశాయ్ స్పష్టత ఇచ్చారు. అనంతరం వీధి కుక్కలను నిర్మూలించడానికి తీసుకుంటోన్న చర్యలను ఖండించారు. వీటిని హత్యలుగా అభివర్ణించారు. వాటిని నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు అత్యంత అన్యాయమైనవని, మానవత్వం లేనివని అన్నారు. చిన్నపిల్లలను కరుస్తున్నాయనే కారణంతో వీధి కుక్కల పట్ల క్రూరంగా ప్రవర్తించడం సరికాదని అన్నారు. ప్రజా భద్రత పేరుతో జంతువులను లక్ష్యంగా చేసుకోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కుక్కలను నిందించడం పట్ల రేణు దేశాయ్ అభ్యంతరం తెలిపారు. దయచేసి ఇకనుంచైనా కుక్కలను చంపడం ఆపేయాలని కోరారు.

## చెప్పిందొకటి.. చేసిందొకటి

డైరెక్టర్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన రష్మిక
సల్మాన్ ఖాన్ హీరోగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'సికిందర్'. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించిన సినిమాలో వెంకీ కీలకపాత్రలో కనిపించాడు. కానీ ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. దీనిపై తాజాగా స్పందించిన రష్మిక.. చాలా ఓపెన్‌గా మాట్లాడింది. 'సినిమా కోసం మురగదాస్ సార్ చెప్పిన స్క్రిప్ట్ తో ఫైనల్‌గా షూట్ అయిన సినిమా చాలా తేడా వచ్చింది. మురగదాస్ సార్ నరేషన్‌కు... ఆ తర్వాత వచ్చిన అవుట్‌పుట్‌కు చాలా తేడా ఉంది. నేను విన్న స్క్రిప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంది' అని తెలిపింది. అయితే ఇలాంటి మార్పులు సినిమాల్లో సాధారణమే అని.. షూటింగ్ సమయంలో పెర్ఫార్మెన్స్‌లు.. ఎడిటింగ్.. రిలీజ్ టైమింగ్ వంటి కారణాల వల్ల స్టోరీ మారిపోతుందని వివరించింది. కాగా ఈ చిత్రంలో రష్మిక పాత్ర ఫస్ట్ హాఫ్‌లోనే ఎండ్ కావడం విశేషం. ఇక తాజాగా రష్మిక చేసిన ఈ కామెంట్స్ తర్వాత సోషల్ మీడియాలో చాలా డిస్కషన్ జరుగుతోంది. డైరెక్టర్‌ను, హీరోను భలే బుక్ చేసిందంటున్నారు జనాలు.

## బాక్సాఫీసును బద్దలు కొట్టిన రాజుగారు

నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన తాజా కామెడీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. మారి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ బ్లాక్‌బస్టర్ హిట్‌గా దూసుకుపోతోంది. నవీన్ తన కామెడీతో కడుపుబ్బా నవ్విస్తున్నారు. ఈ సినిమాలో నవీన్ పొలిశెట్టి సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించగా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో రావు రమేష్, చమ్మక్ చంద్ర, మహేష్ ఆ చం ట , గోపరాజు రమణ, సత్యశ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మిక్కి జే మేయర్ సంగీతం సినిమాకు మరింత బలం చేకూర్చింది. సంక్రాంతి బరిలో జనవరి 14న విడుదలైన 'అనగనగా ఒక రాజు' ఐదు రోజుల్లోనే బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. అన్ని ఏరియాల్లోనూ సక్సెస్‌ఫుల్ రన్ కొనసాగిస్తూ భారీ కలెక్షన్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో.. మూవీ మేకర్స్ ఐదు రోజుల కలెక్షన్లను అధికారికంగా ప్రకటించారు. "ఎంతో ఘనంగా.. ఇంత ధనంగా.. అనగనగా హే.. రాజు గారు సంక్రాంతిరో.. బాక్సాఫీసు బద్దలురో.. మీరే చూడండి రో.. రూ.100.2 కోట్లు" అంటూ స్పెషల్ పోస్ట్ ద్వారా కలెక్షన్లను వెల్లడించారు. ఈ పోస్టుతో పాటు నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి కలిసి ఉన్న పోస్టర్‌ను కూడా షేర్ చేయడం విశేషం. ఈ విజయంతో 'అనగనగా ఒక రాజు' సంక్రాంతి సీజన్‌లో టాప్ ఎంటర్‌టైనర్‌గా నిలిచిందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.





## 'ఆకాశంలో ఒక తార' నుంచి సాత్విక వీరవల్లి పరిచయం

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో బహు భాషా నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న స్టార్ దుల్కర్ సల్మాన్. కంటెంట్ బేస్డ్ మూవీస్ ప్రేక్షకులపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయని ఆయన గట్టిగా నమ్ముతుంటారు. ఆ నమ్మకంతో ఆయన చేస్తోన్న మరో డిఫరెంట్ మూవీ 'ఆకాశంలో ఒక తార'. ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో పాటు సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచాయి. యూనిక్ సినిమాటిక్ ఎప్రోచ్, ఇన్నోవేటివ్ స్టోరీ టెల్లింగ్‌తో సినిమాను రూపొందించే డైరెక్టర్ పవన్ సాధినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.
ఆకాశంలో ఒక తార చిత్రంతో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. సోమవారం రోజున మేకర్స్ ఆమె క్యారెక్టర్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే..సరైన రోడ్లు కూడా లేని ఓ మారుమూల పల్లె నుంచి వచ్చిన ఓ అమ్మాయి ఆకాశంలో తారలను చేరుకోవాలంటూ కనే కలలను కథగా చూపించారు. దీనికి జీవీ ప్రకాష్ హృదయాలను హత్తుకునేలా బ్యాగ్రౌండ్ స్కోర్‌ను సమకూర్చారు. సాత్వికను అందంగా చూపించారు. ఆమె తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, మెప్పించటానికి సిద్ధంగా ఉందని టీజర్ స్పష్టం చేస్తోంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.